

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

సంపుటి11 | సంచిక 82
సోమవారం | 15 జనవరి 2018 | విజయవాడ | పేజీలు 12+12 | వెల: రూ. 5.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత రుతువు, పుష్య మాసం, బహుళ పక్ష తిథి : చతుర్దశి తె.4.54, మూల సా.4.44, వర్జ్యం మ.3.20 నుంచి 5.00 వరకు, తిరిగి తె.3.24 నుంచి 5.10 వరకు, రాహుకాలం: ఉ.7.30 నుంచి 9.00 వరకు; దుర్ముహూర్తం: మ.12.24 నుంచి 1.12 వరకు, తిరిగి మ.2.46నుంచి 3.34 వరకు, సూర్యోదయం : ఉ.6.53 గం; సూర్యాస్తమయం: సా. 5.58 గం.

ప్రత్యేక మిత్రుడికి స్వాగతం

ఇజ్రాయెల్ పీఎం నెతన్యాహూకు నరేంద్ర మోడీ



- భారత్‌లో పర్యటన నిమిత్తం వచ్చిన ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యా హూ
- ఇరు దేశాల మధ్య సంబంధాలు బలోపేతం
- అత్యంత ఆప్త మిత్రుడన్న నరేంద్ర మోడీ
- ప్రొటోకాల్ పక్కనబెట్టి మరీ స్వాగతం చెప్పేందుకు ఎయిర్ పోర్టుకు
- నెతన్యా హూ భారత్‌లో పర్యటించడం చరిత్రాత్మకం
- ట్వీట్ చేసిన ప్రధాని నరేంద్ర మోడీ
- హైఫా చౌక్‌లోని తీన్ మూర్తి స్మారకం దగ్గర నేతల నివాళులు
- నెతన్యాహును మోడీ గాఢాలింగనం చేసుకోవడంపై కాంగ్రెస్ విమర్శలు
- దేశం పరువు తీస్తున్నారన్న కాంగ్రెస్ నేతలు
- నెతన్యాహు దంపతులకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేక విందు
- నేడు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో నెతన్యాహు భేటీ
- ఆ తరువాత ఆగ్రాకు వెళ్లి తాజ్ మహల్‌ను వీక్షించనున్న బెంజమిన్ నెతన్యాహూ దంపతులు
- 17 గుజరాత్‌లో మోడీతోపాటు నెతన్యాహు పర్యటన

న్యూఢిల్లీ: భారత్, ఇజ్రాయెల్ మధ్య సంబంధాలను కొత్త పుంతలు తొక్కిస్తామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ పేర్కొన్నారు. భారత్‌లో ఆరు రోజుల అధికార పర్యటనకు విచ్చేసిన బెంజమిన్ నెతన్యాహూ, ఆయన సతీమణి సారా నెతన్యాహుకు ప్రధాని మోడీ స్వయంగా ఢిల్లీ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం నెతన్యాహు ప్రధాని మోడీ ఇచ్చిన ఆత్మీయ స్వాగతంపై ఓ ట్వీట్‌లో సంతోషం వ్యక్తం చేశారు. మోడీ సైతం నెతన్యాహు భారత్‌లో పర్యటించడం చరిత్రాత్మకమని, ఇరు దేశాల మధ్య ఉన్న సంబంధాలు ఆయన రాకతో మరింత పరిపుష్టమవుతాయని ఆశిస్తున్నానని ట్వీట్ చేశారు. తర్వాత నెతన్యాహూ, మోడీలు హైఫా చౌక్ లోని తీన్ మూర్తి స్మారకం దగ్గర నివాళులర్పించారు. అక్కడ వారికి ఆర్మీ చీఫ్ బిపిన్ రావత్,

మిగతా 6లో

సంక్రాంతి శుభాకాంక్షలు



సూర్య పాఠకులకు, ఏజెంట్లకు, ప్రకటన కర్తలకు శ్రేయోభిలాషులకు మకర సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు.

సంక్రాంతి సందర్భంగా మా కార్యాలయానికి నేడు సెలవు. కావున మంగళవారం (16-1-2018) నాటి సంచిక వెలువడదు. పునర్దర్శనం బుధవారం (17-1-2018)

–సూర్య యాజమాన్యం



ఆదివారం సూర్యాస్తమయ వేళ, ప్రత్యేక ఆభరణాలతో అయ్యప్పను అలంకరించిన వేళ, మకరజ్యోతి దర్శనంతో పులకించిన భక్తజనం

సిజేకు బహిరంగ లేఖ

- ఆరోపణలు చేస్తున్న న్యాయమూర్తులతో ఏకీభవిస్తున్నాం
- వారు చెప్పిన అంశాల్లో చాలా వాస్తవాలున్నాయన్న నలుగురు మాజీ జడ్జీలు

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రాకు నలుగురు మాజీ న్యాయమూర్తులు బహిరంగ లేఖ రాశారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తులు లేవనెత్తిన అంశాలతో తాము ఏకీభవిస్తున్నామని ఈ లేఖలో వారు పేర్కొన్నారు.



11లో

మృత్యువు అంచులను చూశారు



6లో

- టర్కీలో పెగాసస్ ఎయిర్ లైన్స్‌కు తప్పిన పెను ప్రమాదం
- రన్ వేపై నుంచి జారి సముద్రంలో పడబోయిన విమానం
- తప్పించుకున్న 162 మంది

టర్కీకి చెందిన పెగాసస్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానానికి ఆదివారం పెను ప్రమాదం తప్పింది. వి మానం ల్యాండింగ్ సమయంలో అదుపు తప్పి రన్ వేపై నుంచి పక్కకు జారింది టర్కీ రాజధాని అం కారా నుంచి ట్రబ్‌జాన్ పట్టణానికి 162 మంది ప్రయాణికులతో విమానం బయలుదేరినట్లు తెలిపింది.

అణుబాంబులు వేస్తాం ఇండియాకు పాక్ హెచ్చరిక



6లో

అగ్రగామిగా ఏపీ

- నదుల అనుసంధానం, రాజధానితో వృద్ధి బాటలోకి రాష్ట్రం
- రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వెంకన్నను కోరుకున్నా
- తిరుమలలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి దర్శనం
- వెంట వచ్చిన బాలకృష్ణ, లోకేష్

నూతన రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, నదుల అనుసంధానం పూర్తి చేస్తామని, యువతకు ఉపాధి, ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు తనకు శక్తినివ్వాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి తన కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ సంక్రాంతి భోగి పండుగ నాడు కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇలవేల్పు అయిన శ్రీవారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.



తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులు శ్రీవారిని దర్శించు కోవడం ఆనవాయితి అని, అత్యంత శక్తివం తమైన దేవుడు శ్రీ వేంకటేశ్వరస్వామి అని పేర్కొన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజల కు ఆనందం, సుఖసంతోషాలు, మెరుగైన జీవన ప్రమాణాలు ప్రసాదించాలని కోరుకున్నట్టు చెప్పారు. భక్తులందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా వైకుంఠం క్యూకాంప్లెక్స్ ద్వారా కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి ఆలయంలోకి ప్రవేశించారు. మహద్వారం వద్దకు చేరుకోగానే శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, జెఇఒ కె.ఎస్.శ్రీనివాసరాజు, తిరుపతి జెఇఒ పోల భాస్కర్, ఇతర అర్చకులు కలిసి సంప్రదాయబద్ధంగా ఇస్తికపాల్ స్వాగతం పలికారు. ధ్వజస్తంభం వద్ద నమస్కరించిన అనంతరం ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రదక్షిణగా వచ్చి విమాన వెంకటేశ్వరస్వామి, సభేరా, భాష్యకార్ల సన్నిధి, యోగనరసింహస్వామి వారిని దర్శించుకొని హుండీలో కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, జెఇఒ శ్రీనివాసరాజు, తిరుపతి జెఇఒ పోల భాస్కర్ కలిసి ముఖ్యమంత్రికి, వారి కుటుంబ సభ్యులకు శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటం, టిటిడి డైరీ అందించారు. శ్రీవారి నుంచి తిరుమలలోని శ్రీపద్మావతి విశ్రాంతి గృహానికి

మిగతా 6లో

భోగి మంటల వెలుగులతో సంక్రాంతి సంబరాలు

- పల్లెలు, పట్టణాల్లో ఉత్సాహంగా భోగిమంటలు వేసిన ప్రజలు
- ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులు
- గాలిపటాలు ఎగురవేస్తూ చిన్నా, పెద్దల హుషారు
- తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు కృష్ణా జిల్లాలో జోరుగా కోడి పందాలు
- పోలీసులు అడ్డుకుంటున్నా ఆగని పందెం రాయుళ్లు
- చేతులు మారిన కోట్ల రూపాయలు
- హైదరాబాద్‌లో కైట్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్

హైదరాబాద్/అమరావతి, సూర్యప్రధానప్రతినిధిః తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి అంబరాన్నంటుతోంది. ఆదివారం భోగి పండుగ సందర్భంగా గ్రామాలు, పట్టణాలు, నగరాలు అన్న తేడా లేకుండా ఉదయమే భోగి మంటలు వేశారు. చిన్నా, పెద్దా అందరూ భోగి మంటల వద్ద చలి కాచుకుని ముచ్చట్లు చెప్పుకు న్నారు. నగరాల్లో ఉంటున్న వారు పండుగకు స్వగ్రా మాలకు చేరుకోవడంతో పల్లెల్లో నెలకొన్న సందడి అంతా ఇంతా కాదు. ఉదయం చిన్నారులు స్నానం చేసి కొత్త బట్టలు కట్టుకుని భోగి దండలు మంటల్లో వేసి మురిసి పోయారు. ఏపీ, తెలంగాణాలో ప్రజలు సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారంనాడు భోగి పండుగ సందర్భంగా ఇంటి ముందు అందంగా రంగు రంగుల ముగ్గులు వేసి, మట్టి కుండలో పాలు పొంగపోశారు. ఇంటి ముందు బొబ్బెమ్మలను పెట్టి నవధాన్యాలతో పాటు





రేగిపండ్లు, చెరుకు గడలను పెట్టి పండుగకు స్వాగతం పలికారు.

ఏపీ, తెలంగాణ భవన్‌లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. జానపద కళాకారుల నృత్యాలు, హరిదాసుల విన్యాలతో సందడిగా మారింది. యువతీ యువకులు వివిధ రకాల రంగులతో రంగవల్లులను తీర్చిదిద్దారు. అంబేద్కర్ ఆడిటోరియంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమాలను చూసేందుకు పెద్దసంఖ్యలో రాష్ట్రవాసులు, సందర్శకులు తరలివచ్చారు. సోమవారం కూడా అధికారులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తెలంగాణ వ్యాప్తంగా సంక్రాంతి వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. అన్ని జిల్లాలతోపాటు నగరంలో ప్రజలు వేకువ జామునే నిద్రలేచి భోగి మంటలు వేశారు. కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆయన

మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

అంతే ఇంతే!



బాబు మోసపు పాలన

- 62వ రోజు ప్రజాసంకల్పయాత్రలో జగన్ విమర్శలు
- చంద్రబాబుకు ప్రజలే బుద్ధి చెప్పాలి
- చంద్రగిరిలో జగన్ పాదయాత్ర
- భోగి మంటలు వేసిన జగన్
- ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు
- సీఎం సొంత జిల్లాలో ప్రతిపక్ష నేత యాత్రకు అపూర్వ స్పందన

చిత్తూరునుంచి సూర్యపొలిటికల్‌బ్యూరో: వైఎస్ఆర్ సీపీ అధినేత, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర అశేష జనసందోహం నడుమ చిత్తూరు జిల్లాలో దిగ్విజయంగా కొనసాగుతోంది. చంద్రబాబునాయుడు ప్రజలను మోసపుచ్చుతున్నారని, ప్రజలే ఆయనకు బుద్ధి చెప్పాలని ప్రజలను ఉద్దేశించి జగన్ ప్రసంగించారు. ప్రజాసంకల్పయాత్ర 62వ రోజుకు చేరుకోగా, ఆదివారం ఉదయం చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని నెన్నురు నుంచి వైఎస్ జగన్ పాదయాత్రను ప్రారంభించారు. నన్నేరు, శెట్టివారిపల్లి క్రాస్, కట్టకింద వెంకటాపురం చేరుకుని పార్టీ జెండా ఆవిష్కరిస్తారు. అనంతరం వెంకటాపురం క్రాస్, చల్లావారిపల్లి మీదుగా సొరకాయలపాలెం క్రాస్, మతురుపల్లి, పులిగుంట్ల, కమ్మలపల్లి క్రాస్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి దేసురివారి కండ్రిగ,



రావిళ్లవారిపల్లి మీదుగా పరకల్వ క్రాస్ వరకు పాదయాత్ర కొనసాగుతుంది. దారిపొడవునా వైఎస్ జగన్ ప్రజలతో మమేకం అయ్యారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ప్రతిపక్ష నేత యాత్రకు అపూర్వ స్పందన లభిస్తోంది.

బడుగులకు సంక్రాంతి ఎక్కడ?

- బీసీలకు రాజ్యాధికారం దక్కేదెప్పుడు?
- బీసీ సబ్‌ప్లాన్ మాట నీళ్ల మూటేనా?
- బిసి ఫెడరేషన్లకు నిధుల కేటాయింపు ఎప్పుడు?
- బీసీ కార్పొరేషన్‌కు ఏటా రూ.5వేల కోట్ల కేటాయింపు లేనట్లేనా?
- బిసిల రిజర్వేషన్లు 59 శాతానికి పెంచాలని డిమాండ్
- చట్ట సభలకు జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటాయించాలి
- స్థానిక సంస్థల కోటాలోనూ పెంచేలా చర్యలు చేపట్టాలి
- బిసిలకు అన్ని జిల్లా కేంద్రాలలో 100 ఎకరాల స్థలం, నిధులు కేటాయించాలి
- ప్రైవేటు రంగంలోనూ రిజర్వేషన్లు పెంచాలి
- బిసి విద్యార్థుల పూర్తి ఫీజును ప్రభుత్వమే భరించాలి
- విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్‌ను వెంటనే ఎత్తివేయాలి
- ప్రభుత్వాల తీరుపై భగ్గుమంటున్న బడుగులు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తెలంగాణాలో బడుగుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తామంటున్న ప్రభుత్వం అందుకు తగ్గ చర్యలు చేపట్టడంలో విఫలమవుతోందని బీసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. అందుకోసం పార్లమెంటులో బీసి బిల్లు ప్రవేశపెట్టేలా కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని బడుగు నేతలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. హామీలు ఇవ్వడంతోనే సరికాదని, వాటిని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేస్తున్నారు. అలాగే ఇటీవల బి.సి.ల సమస్యలపై చర్చించి వారి అభివృద్ధి చర్యలు తీసుకోవడానికి సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం అభినందనీయ మేనని, అయితే ఈ కులాల విద్యా, ఉద్యోగ, ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని ప్రకటించారని, అందుకు బి.సి జనాభా ప్రకారం పెంచాలని కోరుతున్నారు. అలాగే ఈ మేరకు రాజ్యాంగ సవరణకు ప్రయత్నం చేయాలని బీసీ నేతలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వచ్చే ఎన్నికలలో బి.సి లకు 59 శాతం అసెంబ్లీ-పార్లమెంటు టికెట్లు ఇవ్వాలని, చట్ట సభలలో 59

మిగతా 6లో

నూతన చట్టంతో బడుగులకు శాపమే ?

- సర్పంచ్ పరోక్ష ఎన్నికల విధానంపై పునరాలోచించాలి
- చట్ట సవరణకు ముందు ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవాలి
- బీసీ సంఘాల సమావేశంలో ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, మేజర్‌న్యూస్: పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి గ్రామ సర్పంచ్ ఎన్నికల విధానాన్ని మార్చి పరోక్ష పద్ధతిలో నిర్వహించాలనే ప్రతిపాదన సరి కాదని, గత ఎన్నికల మాదిరిగానే నిర్వహించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం విద్యానగర్‌లోని బిసి భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుజ్జ రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ గతంలో సర్పంచ్‌ను పరోక్ష పద్ధతిలో వార్డు సభ్యుల ద్వారా ఎన్నిక చేసేవారని, వార్డు మెంబర్లను డబ్బులు పెట్టి కొనడం, క్యాంపులు నిర్వహించడం, కిడ్నాపులు చేయడం లాంటి అరాచక, అక్రమ పద్ధతులకు పాల్పడేవారని, దీంతో బీసీ సంక్షేమం సంఘం అనేక పోరాటాలు చేసిన ఫలితంగా ప్రత్యక్ష ఎన్నికల విధానాన్ని ప్రవేశపెట్టించి విజయం సాధించడం జరిగిందన్నారు. పరోక్ష పద్ధతిలో ఎన్నికలు జరిపితే ధనవంతులు, భూస్వాములే ఎన్నికవుతారని, గ్రామాల్లో సర్పంచ్ పదవికి పరోక్ష ఎన్నిక నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించడం సరికాదన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో చిచ్చు రేపటానికి పగలు, విద్వేషాలు రగిలి కక్షలు, వివాదాలను ప్రోత్సహించడానికి తావిచ్చినట్లు అవుతుందని కృష్ణయ్య తెలిపారు. పంచాయతీల్లో ప్రత్యక్ష ఎన్నికలకు బదులు పరోక్ష ఎన్నికలు నిర్వహించాలని భావిస్తే మాత్రం అది ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో చిచ్చు పెట్టడానికే అవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ గుజ్జ రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, నీల వెంకటేశ్, కోట్ల శ్రీనివాస్, భూపేష్ సాగర్, లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజులు... అయిదు జిల్లాలు

- పది అసెంబ్లీ నియోజకవర్గాలు
- నాలుగు ప్రాజెక్టులు..10 బహిరంగ సభలు
- మంత్రి హరీశ్‌రావు ప్రాజెక్టుల బాట

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ముందస్తు ఎన్నికలు జరగవచ్చనే ఊహాగానాలు వస్తున్న దరిమిల రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఓ పక్క ప్రాజెక్టుల పరిశీలనబాట పట్టారు. తాను ఎంచుకున్న మార్గంలో ఒకే దెబ్బకు మూడు పిట్టలు అన్న చందంగా ఓ పక్క ప్రాజెక్టుపనులను పర్యవేక్షిస్తూ..మరో పక్క పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం నింపుతూ, మరో పక్క విపక్షాలపై విరుచుకపడుతూ ముందుకు సాగుతున్నారు. గత వారంలో ప్రాజెక్టుల పరిశీలనలో భాగంగా ఆయన పార్టీకోసం, ప్రజలకోసం అంటూ విపక్షాలను టార్గెట్‌చేసుకొని ప్రాజెక్టుల పరిశీలన సాగింది. మూడు రోజుల్లో ఐదు జిల్లాల్లోని 10 అసెంబ్లీ నియోజక వర్గాలలో పర్యటించారు. ప్రతి చోట అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలతో బిజీ బిజీగా గడిపారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొదలైన పర్యటన శనివారం వరంగల్ లో ముగిసింది.ఆయన సారధ్యం వహిస్తున్న మార్కెటింగ్, నీటిపారుదల శాఖల కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తూనే ఇటు రాజకీయ కార్యకలాపాలకు కూడా ఆయా సభలను సమర్థంగా వాడుకున్నారు.రైతులకు ఇస్తున్న 24 గంటల ఉచిత కరెంటు వ్యవహారంలో టీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్ళతో హైదరాబాద్ లో వాతావరణం వేడెక్కిన సందర్భంలో హరీశ్ రావు వ్యూహాత్మకంగా ఆ చర్చను మలుపు తిప్పారు. రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నాయకుల పేర్లు ప్రస్తావన



లేకుండానే ప్రధాన ప్రతిపక్షాన్ని మాటల తూటాలతో ఉక్కిరిబిక్కిరి చేశారు. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు ఫెజ్1, ఫెజ్ 2 ఆధునీకరణ పనులకు వివిధ చోట్ల శంకుస్థాపనలు చేశారు. దేవాదుల ప్రాజెక్టు 3వ ఫెజ్ కు చెందిన ప్యాకేజి ల పూర్తికి గాను క్యాలెండర్ ఖరారు చేశారు. ఈ ప్రాజెక్టు పనులను సూక్ష్మ స్థాయిలో సమీక్షించారు.ఆయా పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పనులను వేగవంతం చేయడానికి హరీశ్ రావు పలు సూచనలు చేశారు. ఇరిగేషన్ అధికార యంత్రాంగం, ఏజెన్సీ లను పరుగులు పెట్టించారు. కాంగ్రెస్ హయాంలో వివిధ సాగునీటి ప్రాజెక్టులకు నిర్లక్ష్యం ఎలా జరిగిందో,ఆ నిర్లక్ష్యం సరిదిద్దడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం తపిస్తు న్న విషయాన్ని హరీశ్ తన ప్రసంగాల్లో ప్రజలకు వివరించారు. పూర్వ వరంగల్ జిల్లాలో భూపాల పల్లి, పరకాల, డోర్నకల్, మహబూబాబాద్, వర్ధన్నపేట, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్,ఖమ్మం జిల్లాలోని పాలేరు అసెంబ్లీ నియోజక వర్గాల్లో ప్రతి చోటా ఘనస్వాగతం లభించింది.మూడు రోజుల పర్యటనలో జరిగిన సభలూ, సమావేశాలు సాక్ష్యం.అలాగే డోర్నకల్,వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాల లో తమ పార్టీ శ్రేణులను ఉత్తేజ పరిచారు. వర్ధన్నపేట ఎం.ఎల్.ఏ.ఆరూరి రమేశ్ గత ఎన్నికల్లో రాష్ట్రంలో భారీ మెజారిటీలో రెండవ స్థానం వచ్చిందని,ఈ సారి మొదటి స్థానం ఖాయమని అన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో స్థానిక ఎం.ఎల్.ఏ.రెడ్యానాయక్,మాజీ ఎం.ఎల్.ఏ సత్యవతి రాథోడ్, పార్టీ నేతలు నూకల నరేశ్ రెడ్డి, రాజవర్ధంరెడ్డి ల మధ్య కీచులాటలున్నాయి.గ్రూప్ రాజకీయాలు,ఆధిపత్య పోరు సాగుతోంది. అయితే శుక్రవారం కురవి బహిరంగసభా వేదికపై వీరంతా కనిపించడంతో మంత్రి హరీశ్ రావు హర్షం వెలిబుచ్చారు. పార్టీ నాయకులంతా ఐక్యంగా ఉంటే,ఇదే స్ఫూర్తితో పని చేస్తే లక్ష మెజార్టీతో డోర్నకల్ కైవసం చేసుకుంటామన్నారు.నర్సంపేటలోనూ రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుస్తారని హరీశ్ రావు జోస్యం చెప్పారు. నర్సంపేట లో 'పల్లె ప్రగతి'పేరిట పెద్ది నడుపుతున్న కార్యక్రమాన్ని మంత్రి ప్రశంసించారు. నిత్యం ప్రజల్లో ఉండి, ప్రజల కోసం పని చేసే నాయకులకు ఓటమి ఉండదని కూడా హరీశ్ రావు అభిప్రాయపడ్డారు. ఇక ఖమ్మం జిల్లాలో ని పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం ప్రజలు అదృష్టవంతులు కనుకనే తుమ్మల ను గెలిపించుకున్నట్టు వ్యాఖ్యానించారు.మంత్రి తుమ్మల ఎందరో నేటి తరం నాయకులకు ఆదర్శమని కితాబిచ్చారు.

ఈసారి అసెంబ్లీకి కవిత?

- టీఆర్ఎస్ అధినాయకత్వం యోచన
- పార్టీ కేడర్‌కు పరోక్ష సంకేతాలు
- జీవన్‌రెడ్డి ఓటమే ధ్యేయంగా కసరత్తు
- బీసీ ఓటర్లపై ప్రత్యేక దృష్టి
- కులాలవారీగా వివరాల సేకరణ

(సూర్య న్యూస్ నెట్‌వర్క్ ప్రధాన ప్రతినిధి): హైదరాబాద్; టీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు కుమార్తె, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యురాలు కవిత వచ్చే ఎన్నికల్లో జగిత్యాల జిల్లా జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దింపాలని పార్టీ అధిష్టానం యోచిస్తోన్నట్టు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. దీనికి సంబంధించి పార్టీ స్థానిక యంత్రాంగానికి టీఆర్ఎస్ అధినాయకత్వం పరోక్ష సంకేతాలు పంపడంతో పాటు నియోజకవర్గంలో మెజార్టీ ఓటర్లైన బీసీ కులస్థులను ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. కేసీఆర్ సారధ్యంలో ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావం కోసం ఉద్యమం మహోధృతంగా సాగుతున్న సమయంలో రాజకీయ ఆరంగ్రేటం చేసిన కవిత జాగృతి పేరిట సాంస్కృతిక సంస్థను ఏర్పాటు చేసి లక్ష్య సాధనలో తన తండ్రికి చేదోడు వాదోడుగా నిలిచారు. ప్రత్యేక రాష్ట్రం కావాలన్న తెలంగాణ ప్రజల బలమైన ఆకాంక్షను ఢిల్లీ పాలకుల తెలియచెప్పడంలో జాగృతి ఎంతో కీలకంగా వ్యవహరించిందో అందరికీ తెలిసిందే. కేసీఆర్‌కు మరో వారసత్వంగా రాజకీయాల్లోకి ప్రవేశించిన కవిత దాన్ని నిలబెట్టుకుంటూ 2014 సాధారణ ఎన్నికల్లో నిజామాబాద్ లోకసభ స్థానం నుంచి పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. జాగృతి వ్యవస్థాపకురాలిగా అప్పటికే ప్రజల మనసులు గెలుచుకున్న కవిత ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన ఆపార్టీ సీనియర్ నాయకుడు మధు యాష్కీని మట్టి కరిపించి తొలిసారి పార్లమెంటులో అడుగు పెట్టారు. ఆ ఎన్నికల్లో తెలంగాణలో టీఆర్ఎస్ విజయ ఢంకా మోగించిన టీఆర్ఎస్‌లో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో అధికార పార్టీలో ఆమె పాత్ర మరింత కీలకంగా మారింది. అయితే పార్లమెంటు సభ్యురాలు కావడంతో కవిత రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారాల్లో పరోక్ష పాత్రకే పరిమిత కావలసి వచ్చింది. ఇది ఒక విధంగా కవితతో పాటు కేసీఆర్‌కు కూడా ఇబ్బందికరంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి కరీంనగర్ జిల్లా సిరిసిల్ల నుంచి గెలుపొందిన కేసీఆర్ తనయుడు, కవిత సోదరుడు కె.తారక రామారావు టీఆర్ఎస్ ప్రభుత్వంలో నెంబర్ టూ గా ఎదిగారు. కేబినెట్‌లో ప్రధాన శాఖల బాధ్యతలు చేపట్టి మంత్రివర్గంలో కేసీఆర్ తదుపరి స్థానం తనదేనని నిరూపించుకున్నారు. అయితే కేటీఆర్‌తో పాటే రాజకీయాల్లో ప్రవేశించిన తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన కవిత మాత్రం పార్లమెంటు సభ్యురాలు కావడంతో రాష్ట్రానికి సంబంధించి ఎటువంటి పదవులు చేపట్టలేక పరోక్ష పాత్రకే పరిమిత కావలసి వచ్చింది. చట్టసభల్లో మొదటిసారి అడుగుపెట్టినా కూడా సోదరుడు కేటీఆర్ మాదిరి కవిత సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేతల వలే లోకసభలో తెలంగాణ వాణిని సమర్థవంతంగా వినిపించడంలో కృతకృత్యులయ్యారు.

అయితే పార్లమెంటు సభ్యురాలు కావడంలో ఆమె పదవులకు దూరంగా ఉండాల్సి వచ్చింది. కవితను కేంద్రమంత్రి పదవి కట్టబెట్టడానికి కేసీఆర్ చేసిన ప్రయత్నాలు సఫలం కాలేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంతో మొదట ఘర్షణపూరిత వైఖరి అవలంబించిన కేసీఆర్ ఆపై మనసు మార్చుకుని సఖ్యతకు ఎంతగానో ప్రయత్నించారు. నరేంద్రమోడీ సర్కారు విపత్కర పరిస్థితులు ఎదుర్కొన్న ప్రతిసారీ ఆయన కేంద్రప్రభుత్వానికి బాసటగా నిలబడి మోడీకి నమ్మకమైన నేస్తంగా మారారు. దేశ ఆర్థిక వ్యవస్థను ఒక్క కుదుపు కుదిపిన పెద్ద నోట్ల రద్దు, ఏక పన్ను విధానం(జీఎస్టీ) అమలు వంటి విషయాల్లో మోడీ సర్కారును గుడ్డిగా వెనకేసుకొచ్చిన కేసీఆర్ పరిశీలకులను ఆశ్చర్యచకితుల్ని చేశారు. దీంతో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలలో టీఆర్ఎస్ ఒకటిగా టీఆర్ఎస్ చేరడం ఖాయమని అప్పట్లో అందరూ భావించారు. అంతేకాకుండా కేంద్ర కేబినెట్‌లో ఆ పార్టీకి రెండు బెర్తులు ఖాయమని కూడా అనుకున్నారు. ఈ రెండింటిలో ఒక మంత్రి పదవి కవితను వరించనుందని కూడా పెద్దఎత్తున ప్రచారం జరిగింది. దీంతో టీఆర్ఎస్ శ్రేణుల్లో ఒకింత ఉత్సాహం నెలకొంది. అయితే దీనిపై బీజేపీ అధి నాయకత్వం నుంచి ఎటువంటి సానుకూల స్పందన కనిపించకపోవడంతో టీఆర్ఎస్ శ్రేణులు డీలాపడ్డాయి. అంతేకాక వచ్చే ఎన్నికలకు చివరిదిగా భావించిన కేంద్ర కేబినెట్ విస్తరణ కూడా జరిగిపోయింది. టీఆర్ఎస్ కేంద్ర మంత్రి పదవుల ఆశలు ఆవిరైపోయాయి. అయితే కేసీఆర్ వరకూ వస్తే కేంద్రమంత్రి పదవి కవితకు కట్టబెట్టే ప్రయత్నంతో పాటు ఆమెను వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ బరిలోకి దింపాలని ఏనాడో నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఇందుకు నిజామాబాద్ పార్లమెంటు స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగెంట్‌లలో ఒకటైన జగిత్యాలను ఆయన ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. కవిత పోటీకి కేసీఆర్ జగిత్యాలను ఎంపిక చేయడంలో వెనుక బలమైన కారణమే ఉన్నట్టు తెలుస్తోంది. కేసీఆర్ ఇటీవలి కాలంలో రాష్ట్రంలోని ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేల మీద సర్వేలు చేయిస్తున్నారు. సొంత పార్టీతో పాటు ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో కూడా ఈ సర్వేలు జరుగుతున్నాయి. అయితే ఈ సర్వేలన్నింటిలోనూ జగిత్యాల నుంచి ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత టి.జీనన్ రెడ్డికి అనుకూలంగా ఫలితాలు వచ్చినట్టు తెలుస్తోంది. ఇది ఒక విధంగా కేసీఆర్‌కు ఇబ్బంది కలిగించే పరిణామమే. ఎందుకంటే అసెంబ్లీలో కాంగ్రెస్‌కు ప్రస్తుతం పెద్ద సంఖ్యాబలం లేకపోయినా సుదీర్ఘ అనుభవం ఉన్న జీవన్‌రెడ్డి వంటి నేతలు అధికార టీఆర్ఎస్‌ను ఇరుకున పడేస్తూనే ఉన్నారు. దీంతో వచ్చే ఎన్నికల్లో జీవన్ రెడ్డి అసెంబ్లీ గడప తొక్కకుండా చేయాలన్న సంకల్పంతో ఉన్న కేసీఆర్ జగిత్యాల నుంచి కవితను బరిలోకి దింపాలని నిర్ణయించినట్టుగా చెబుతున్నారు. కవితను ఉన్న ఇమేజ్ ఎన్నికల్లో జీవన్‌రెడ్డి ఓటమికి ఉపకరిస్తుందని ఆయన భావిస్తున్నట్టు తెలుస్తోంది. దీంతో గత రెండేళ్లుగా చాపకింద గత కొద్ది నెలులుగా జగిత్యాల నియోజకవర్గంపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్, టీడీపీ కలిసి పోటీ చేసే అవకాశాలున్నట్టు సంకేతాలు వెలువడుతున్నాయి. అధికారంలోకి వచ్చిన



తొలినాళ్లలో ఉప్పూ నిప్పుగా వ్యవహరించిన తెలుగు రాష్ట్రాల సీఎంలు కేసీఆర్, చంద్రబాబుల్లో ప్రస్తుతం పాత శతృత్వం లేదు. వారిద్దరి మధ్యా ఎన్నడూ లేని సయోధ్య వాతావరణం కనిపిస్తోంది. బీసీ ఓటర్లు అధికంగా ఉన్న తెలంగాణలో మొదటి నుంచి బీసీలకు అండగా ఉంటూ వచ్చిన టీడీపీతో పొత్తు ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు లాభిస్తుందని కేసీఆర్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఒకవేళ అదే గనుక జరిగితే గతంలో జగిత్యాలలో జీవన్ రెడ్డిని ఓడించిన ప్రస్తుత తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎల్.రమణ మద్దతు కూడా టీఆర్ఎస్‌కు లభిస్తుంది. జగిత్యాలలో జీవన్‌రెడ్డికి తిరుగు లేదనుకున్న సమయంలో బీసీ కులాల అండతో జీవన్‌రెడ్డిని ఖంగుతినిపించిన చరిత్ర రమణకు ఉంది. వాస్తవానికి రమణను టీఆర్ఎస్‌లోకి రప్పించి జీవన్‌రెడ్డిపై పోటీకి దింపాలని కేసీఆర్ మొదట భావించారు. అయితే జీనన్‌రెడ్డిని రమణ ఓడించిన నాటి పరిస్థితులకు జగిత్యాలలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులకు తేడా ఉన్న విషయాన్ని కేసీఆర్ గుర్తించి ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నట్టు తెలుస్తోంది. రమణకు బదులు కవితకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిసింది. అనూహ్యంగా టీడీపీతో పొత్తుకు మార్గం సుగమం కావడం లక్ష్య సాధనలో తమకు కలిసి వచ్చే అంశమని ఆయన భావిస్తున్నట్టు తెలిసింది. ఆయన ఆదేశాల మేరకు టీఆర్ఎస్ శ్రేణులు బీసీ ఓటర్లు అధికంగా ఉన్న జగిత్యాలలో కులాల వారీగా ఓటర్ల వివరాల సేకరించడంతో పాటు వారిని ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ముఖ్యంగా నియోజకవర్గంలో ప్రభావితం చేసే ఓటర్లపై దృష్టి కేంద్రీకరించారు. జగిత్యాల నియోజకవర్గంలో 1,82,897 మంది ఓటర్లు ఉండగా, వారిలో అత్యధికులు బీసీలు. జగిత్యాల నుంచి గతంలో జీవన్‌రెడ్డి, ఎల్.రమణలు గెలుపొందగా, వారి గెలుపులో కీలకంగా మారిన ఓటర్లను ఇప్పుడు టీఆర్ఎస నాయకులు టార్గెట్ చేసుకుంటున్నారు. జిల్లాలో పద్మశాలి, గౌడ, మున్నూరుకాపు కులస్థులు ఎక్కువగా ఉన్నారు. పార్టీ నాయకులు ఆయా కులాల ఓటర్లను ఆకట్టుకునే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో జీవన్ రెడ్డి చేతిలో స్వల్ప మెజార్టీ తేడాతో ఓడిపోయిన డాక్టర్ సంజయ్‌కు ఈ బాధ్యతలు అప్పగించినట్టు తెలిసింది.

జిల్లా కేం ద్రమైన జగిత్యాలలో ఉన్న పద్మశాలి కులస్థులతో వారు ఇటీవల సమావేశమయ్యారు. దీనికి తోడు జగిత్యాలలో గౌడ కులస్థులు ఎక్కువగా ఉండగా, వారి సంక్షేమంపై దృష్టి పెట్టారు. ము న్నూరుకాపు కులస్థులు జీవన్‌కు అండగా ఉంటుండటంతో ఆ ఓట్లను రాబట్టుకునేందుకు టీఆర్ఎస్ నాయకులు ప్రయత్నిస్తున్నారు. ఇలా టీఆర్ఎస్ పార్టీ జగిత్యాలలో గెలుపే ధ్యేయంగా కొద్ది రోజులుగా పావులు కదుపుతోంది.

రైతుకు అండగా 'సర్కార్'

- రైతుకు పెట్టుబడి పథకం
- పంటలపై అవగాహన శిక్షణ
- విద్యుత్ వినియోగంపై అవగాహన
- అందుబాటులో ఎరువులు, విత్తనాలు
- గిట్టుబాటు ధర కోసం యత్నం
- పకడ్బందీగా పథకాల అమలుకు శ్రీకారం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణాలో రైతుకు అండగా ఉండేం దుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. అన్నదాతల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలకు శ్రీకారం చుడుతోంది. ప్రభుత్వ పథకాలు రైతులకు అవగాహన లేకపోవడంతో సంక్షేమ పథకాలు రైతులకు చేరడంలేదని ప్రతి గ్రామంలో రైతలకు అవగాహన కార్యక్రమాలు కల్పించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సన్నద్ధం చేస్తున్నారు. కొత్తగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో రైతుల కష్టాలు పడకుండా ఎరవులు, విత్తనాలు సకాలంలో అందిస్తూ పంట నష్ట పరిహారలను చెల్లిస్తూ రైతన్నలకు సీఎం కేసీఆర్ ఆత్మబంధువుగా మారారు. జిల్లా స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తమవుతూ రైతులకు ఇబ్బందులు కలుగకుండా సకాలంలో ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. మండల స్థాయి అధికారులు పంట సాగులో రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతూ పంట సాగులో మెలుకువలు పాటించేలా సూచనలు ఇస్తున్నారు. అన్నదాతలకు ఊతం అందించేందుకు రైతు నేస్తాలు, ప్రభుత్వ పథకాల సద్వినియోగంలో అవగాహన లోపం, కొరవడిన ప్రచారంతో పూర్తి స్థాయిలో రైతులకు అందలేకపోతున్నాయి. పథకాలు పూర్తి స్థాయిలో చేరేలా జిల్లా ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తూ మండల స్థాయి అధికారులను గ్రామీణ ప్రాంతాల రైతులకు పలు కార్యక్రమాలు చేపడుతున్నారు.

విత్తనోత్పత్తి పథకం: తమ పంట పొలాల్లో రైతులే ఉత్పత్తి చేసుకోవాలన్న లక్ష్యంతో ప్రభుత్వం విత్తనోత్పత్తి పథకాన్ని ప్రారంభించింది. గ్రామాల్లో ఎంపిక చేసిన రైతులకు 50శాతం రాయితీపై విత్తనాలు అందిస్తున్నారు. రైతులకు విత్తనాల ఉత్పత్తిపై శిక్షణ ఇచ్చి అవగాహన కల్పిస్తున్నారు. పండించిన పంటకు రైతు సంఘాల ద్వారా సేకరించి అదే వ్యవసాయ శాఖ నిర్ణయించిన ధరలకు గ్రామంలో తోటి రైతులకు అందిస్తున్నారు.


ఆధునిక సేద్యం: ప్రస్తుతం మార్కెట్లో ఆధునిక వ్యవసాయ పరికరాలు రావడంతో ప్రభుత్వ రాయితీతో రైతులకు నూతన యంత్రాలు, యంత్ర పరికరాలు, ఆధునిక సాగు పద్ధతులను అందిస్తున్నారు. పొలం బడి కార్యక్రమాలు డ్రమ్ సీడర్ యంత్రంతో వరి నాట్లు, నీటి పరిరక్షణకు చర్యలు ఇందులో ప్రధానమైనవి. జింక్, పీఎస్‌బీ, సుడమోనాస్, వేప నూనె వంటి వాటిని ఉచితంగా ఇస్తారు. రైతులకు ప్రోత్సహించేందుకు రూ.2వేల చొప్పున అందజేస్తారు.

భూ చేతన పథకం: రైతులు తమ భూముల్లో అనువైన పరికరాలతోపాటు అవసరమైన మేరకు ఎరువులు వాడి అతి తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు పొందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం భూ చేతన పథకాన్ని అమలు చేసింది. ప్రస్తుతం వ్యవసాయ శాఖ ఈ పథకాన్ని మిషన్ ప్రాజెక్ట్ బూస్ట్ ప్రొడక్టివిటీగా మార్పు చేశారు. భూముల్లో భూసార పరీక్షలు చేయించి ఫలితాలకు అనుగుణంగా సూక్ష్మ పోషకాలు వినియోగించేలా రైతుల్లో అవగాహన కల్పించడం, నిర్ణీత మోతాదులో జింక్, సల్ఫర్ వాడకం, ఉత్పత్తి, ఉత్పాదకత ప్రకారం దిగుబడులు పెంచడం. భూసారం పెంచేందుకు జిలుగు, జింక్, సల్ఫర్, జిప్సం వంటి వాటిని 50శాతం రాయితీపై ప్రభుత్వం అందిస్తుంది.

నీటి నిల్వల పథకాలు: జాతీయ గ్రామీణ వాటర్‌షెడ్ పథకం కింద మెట్ట ప్రాంతాలల్లో నీటి నిల్వకు అనుకూలమైన ట్యాంకులను నిర్మిస్తారు. ఎగువ నుంచి వచ్చే వర్షపు నీటిని నిల్వ చేయడానికి అనువుగా ఉంటాయి. వీటి ఏర్పాటుపై రైతులకు అవగాహన, శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తారు. మండలంలోని పలు గ్రామాల్లో ఈ పథకం సద్వినియోగం చేసుకుంటున్నారని అధికారులు వెల్లడిస్తున్నారు.

యంత్రలక్ష్మి పథకం: యంత్రలక్ష్మి పథకంలో భాగంగా పంపు స్ప్రేయర్లు, ట్రాక్టర్‌కు వినియోగించే పరికరాలు, పైపులు, మోటార్లు, రోటోవేటర్లు ఇతర చిన్నపాటి యంత్రాలను 40శాతం రాయితీలపై అందజేస్తారు.

కృషి వికాస్ పథకం: రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కేవీవై) పథకం కింద రైతులకు యంత్ర పరికరాలు అందిస్తారు. వ్యవసాయ యాంత్రీకరణ కోసం కేంద్రలను ఏర్పాటు చేసి రైతులకు యంత్ర పరికరాలను అద్దెకు ఇవ్వడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. రూ.5లక్షల లోపు యంత్రాలను రైతు సంఘాల గ్రూపులకు రుణాల ద్వారా అందిస్తున్నది.



రైతు రుణ పథకం: రైతు రుణ పథకం ద్వారా రైతులు తాము పండించిన పంటను వ్యవసాయ మార్కెట్ కమిటీ గిడ్డంగులలో నిల్వ చేసుకుని వాటిపైన రూ.10వేల నుంచి రూ.3లక్షల వరకు వడ్డీలేని రుణం పొందవచ్చు. రైతులు తాము నిల్వ చేసిన పంట దిగుబడులపై 75శాతం రుణ సౌకర్యం పొందే అవకాశం ప్రభుత్వం కల్పిస్తున్నది.

పంట బీమాతో ధీమా: గ్రామాలను యూనిట్లుగా తీసుకుని పంటలకు బీమా సౌకర్యం కల్పిస్తున్నారు. పంటలకు పూర్తిగా దెబ్బతిని దిగుబడి తక్కువగా వస్తే ఈ పథకం వర్తిస్తుంది. పంట బీమా ద్వారా రైతు తన నష్టాన్ని కొంత మేరకు పొందడానికి వీలు కల్పిస్తుంది. ఆసక్తి ఉన్న రైతులు తమ పంటల బీమా కోసం స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు, యూనైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ అధికారులను సంప్రదించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

పొలం బడి: గ్రామాల్లో ప్రతి నెల వ్యవసాయ శాఖ అధికారులు పొలం బడి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పొలం గట్టు మీదే చేపట్టాల్సిన అంశాలపై రైతులతో సమావేశాలు నిర్వహిస్తారు. సాగులో చేపట్టాల్సిన అంశాలపై అవగాహన కల్పిస్తారు.దీంతో పాటు పొలాలను పరిశీలించి వాడాల్సిన ఎరువులు, పురుగు మందుల గురించి వివరిస్తారు. పంట సాగులో మెలుకువలను తెలియజేస్తు వాడే సీడ్స్‌లపై రైతులకు వివరించి పంటనష్ట కాకుండా చర్యలు తీసుకుంటారు. ప్రసుతం రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసింది. రైతులకు పని కల్పించాలనే ఉద్దేశంతో నీటీ కాల్వలలో పూడికతీత, బోదెల తవ్వకాలు, కంపోస్ట్ గుంతలు తవ్విస్తున్నారు. సాగులో చేపట్టే పనులు ఉపాధి హామీ ద్వారా చేయడానికి సన్నాహాలు చేపడుతున్నది. ఈ పథకం ద్వారా గ్రామాల్లో చాలా మంది రైతులు ఉపాధి లభిస్తోన్నది.

బంగారు తెలంగాణ సాధనకు సీఎం కేసీఆర్ కృషి

★ తెలంగాణ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు
★ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రజలకు ఉప ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి కడియం శ్రీహరి భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి పండగ ప్రజల జీవితాలను భోగ భాగ్యాలతో నింపాలని, సుఖ సంతోషాలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వులు చూసేందుకు, రైతును రాజు చేసేందుకు, రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ గా మార్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. ఆ ఫలాలు అందుకోవడం లో అందరూ భాగస్వాములు కావాలని శ్రీహరి అన్నారు. సీఎం కేసీఆర్ కు అన్ని విధాలుగా తెలంగాణ ప్రజలు అండగా ఉండాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని, ఈ ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. భోగి, సంక్రాంతి, కనుమలను ప్రజలంతా కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కడియం శ్రీహరి ఆకాంక్షించారు.

తెలంగాణ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణ ప్రజలకు తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ సంక్రాంతి, కనుమ శుభా కాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి పండగ ప్రజల జీవితాలను భోగ భాగ్యాల తో నింపాలని, సుఖ సంతోషాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వులు చూడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సంక్రాంతితో తెలంగాణ సర్కార్‌కు ప్రజాసమస్యల పరిష్కారంపై దృష్టిసారిం చేందుకు భగవంతుడు కృషిచేయాలని ఆయన కోరారు. భోగి, సంక్రాంతి, కనుమలను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని రమణ ఆకాంక్షించారు.

ఏపీ భవన్‌లో సంక్రాంతి సంబరాలు

ఢిల్లీ,సూర్యబ్యూరో:ఏపీభవన్‌లో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. జానపద కళాకారుల నృత్యాలు, హరిదాసుల విన్యాసలతో సందడిగా మారింది. యువతీయువకులు వివిధ రకాల రంగులతో రంగవల్లులను తీర్చిదిద్దారు. అంబేద్కర్ ఆడిటోరియంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమాలను చూసేందుకు పెద్దసంఖ్యలో రాష్ట్రవాసులు, సందర్శకులు తరలివచ్చారు. సోమవారం కూడా అధికారులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు

కోర్టు ఆదేశాలు, పోలీసు ఆంక్షలు బేఖాతరు

పోలీసులతో పందెం రాయుళ్ల వాగ్వాదం

పశ్చిగోదావరి,సూర్యబ్యూరో: కోర్టు ఆదేశాలను, పోలీసుల ఆంక్షల్ని పట్టించుకోలేదు. దీంతో కోళ్లు కత్తులు దూస్తున్నాయి. సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెల్లినవాళ్లు కోడిపందేలను తిలకిస్తూ సందడి చేస్తున్నారు. వేలు, లక్షలు, కోట్ల రూపాయల్లో బెట్టింగ్ జరుగుతోంది. తూర్పు, పశ్చిమగోదారి జిల్లాలతోపాటు కృష్ణా జిల్లాలోనూ బరులు కత్తులు దూస్తున్నాయి. కోళ్లు రక్తమోడుతున్నాయి. తూర్పుగోదావరి జిల్లా ఐ పోలవరం, మురమల్ల, ముమ్మడివరం, పల్లంకుర్రుల్లోని కోడిపందేల బరిలో బెట్టింగ్‌లు జోరుగా జరుగుతున్నాయి. ఎమ్మెల్యే బుచ్చిబాబు మురముళ్లలో కోడి పందేలను ప్రారంభించారు. కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా తూర్పుగోదావరి జిల్లాల్లో పలు చోట్ల కోళ్లకు కత్తులు కట్టి పందేలు నిర్వహిస్తున్నారు. మురముళ్లలో భారీ ఏర్పాట్ల మధ్య పందేలు నిర్వహిస్తున్నారు. వీక్షకుల కోసం మినీ స్టేడియం ఏర్పాటు చేశారు. పాస్‌లు ఉన్నవారిని మాత్రమే లోపలకు అనుమతిస్తున్నారు. మీడియాను సయితం లోపలికి అనుమతించకుండా సెక్యూరిటీని ఏర్పాటు చేశారు. పోలీసులు సయితం చూసీ చూడనట్లుగా వ్యవహరించడం చర్చనీయాంశమైంది. జిల్లాలోని భీమవరం మండలం వెంపలో కోడిపందాలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో పందెం రాయుళ్ల వాగ్వాదానికి దిగారు. అదేవిధంగా మరోవైపు చిత్తూరు జిల్లాలోని ఎర్రావారిపాలెం మండలం పుట్టావాండ్లపల్లె సమీపంలో కోడిపందాలపై పోలీసుల దాడులు చేశారు. నలుగురు పందెం రాయుళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు.

25 ఏళ్ల క్రితం ఒక విజన్‌తో హెరిటేజ్‌ను బాబు ప్రారంభించారు

హెరిటేజ్ సంస్థ వైస్ చైర్‌పర్సన్, ఎండి నారా భువనేశ్వరి

తిరుపతి,సూర్యబ్యూరో: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక విజన్‌తో 25 ఏళ్ల క్రితం హెరిటేజ్ కంపెనీని ప్రారంభించారని ఆ సంస్థ వైస్ ఛైర్మన్, ఎండీ నారా భువనేశ్వరి అన్నారు. ప్రారంభంలో ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కోవలసి వచ్చిందని అన్నారు. కష్ట సమయాల్లో కంపెనీకి అండగా ఉన్న హెరిటేజ్ కుటుంబసభ్యులందరికీ ఆమె అభినందనలు తెలిపారు. చిత్తూరు జిల్లా చంద్రగిరిలోని గోకుల్ ఫ్లాంట్‌కి జాతీయ స్థాయిలో ఎనర్జీ కంజర్వేషన్ అవార్డులు రావడం ఆనందంగా ఉందని భువనేశ్వరి అన్నారు. 40 మంది ఉద్యోగులు, 50 మంది కార్మికులతో 1.5లక్షల లీటర్ల పాలతో హెరిటేజ్ సంస్థ ప్రారంభమైంద తెలిపారు. హెరిటేజ్‌లో మహిళలకు ఉపాధి అవకాశాలు ఎక్కువని ఆమె చెప్పారు. కష్టపడి సిన్సియర్‌గా పనిచేస్తే కంపెనీలకు అవార్డులు రావడం కష్టంకాదని భువనేశ్వరి అన్నారు.

అత్యల్ప కులాల సంక్షేమాన్ని విస్మరించడం సరికాదు : ఈశ్వర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అత్యల్ప కులాల సంక్షేమాన్ని విస్మరించడం బాధాకరమని, ఆరె కటికల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆరె కటిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కళ్యాణ్‌కార్ ఈశ్వర్ చౌదరి డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లను కలిసి వినతి పత్రాలను అందజేసినా ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రంగాలలో అట్టడుగున ఉన్న తమ సామాజిక వర్గానికి ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే రాజ్యాధికారంలో తమ సామాజిక వర్గానికి చోటు కల్పించాలని, వచ్చే సార్వత్రిక ఎన్నికలల్లో ఎమ్మెల్యే, ఎంపీలుగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని రాజకీయ పార్టీల నేతలకు విజ్ఞప్తి చేశారు. గత 70 ఏళ్లుగా ఓటు వేసే యంత్రాలుగానే తమ సామాజిక వర్గాన్ని చూస్తున్నాయని, ఇక నైనా తమకు రాజ్యాధికారంలో వాటా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో 18లక్షల జనాభా కల్గిన తమ సామాజిక వర్గాన్ని విస్మరిస్తే.. ఆయా రాజకీయ పార్టీలకు తాము బుద్ధి చెప్పేందుకు సిద్దంగా ఉన్నామని ఆయన హెచ్చరించారు. దేశంలోని గుజరాత్, హర్యానా, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలలో ఎస్సీ జాబితాలో కొనసాగుతుండగా, ప్రక్క రాష్ట్రమైన కర్ణాటకలో బిసి ఏ లో, తెలంగాణలో మాత్రం బిసి డి జాబితాలో కొనసాగడం బాధాకరమని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. మా వర్గానికి ఫెడరేషన్‌లు లేవు, సబ్సిడీ రుణాలూ అందని లేదన్నారు. ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి, ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

సూర్య
హైదరాబాద్
సోమవారం
15 జనవరి 2018
3

విల్లాలు, అపార్ట్‌మెంట్లలో స్థలాలు కేటాయించాలి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, ఇళ్ల కట్టించే గృహనిర్మాణ సంస్థల్లో నాయీ బ్రాహ్మణులు, రజకులకు ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కొత్తగా వెలిసే గేటెడ్ కమ్యూనిటీ వెంచర్లు, భారీ అపార్ట్‌మెంట్లలో మోడ్రన్ దోభీఘాట్‌లు, సెలూన్‌ల ఏర్పాటుకు స్థలం, గదులు కేటాయిస్తేనే అనుమతి ఇవ్వాలని జీహెచ్‌ఎంసీకి, ఎంబీసీ కార్పొరేషన్ సూచించింది. ఎంబీసీ కార్పొరేషన్ ప్రతిపాదనను జీహెచ్‌ఎంసీ సూత్రప్రాయంగా అంగీకరించింది. బహుళ అంతస్తుల భవనాల్లో 50కి పైగా ఫ్లాట్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చే ముందు మోడ్రన్ దోభీఘాట్లు, డ్రైక్లీనింగ్, సెలూన్ల కోసం గదులు కేటాయిస్తే వారికి ఉపాధి లభించడంతోపాటు, అపార్ట్‌మెంట్ వాసులకు సౌకర్యంగా ఉంటుందని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ అన్నారు. ఈమేరకు జీహెచ్‌ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్‌ను కలిసిన తాడూరి శ్రీనివాస్, విల్లాలు, అపార్ట్‌మెంట్లలో మోడ్రన్ దోబీలు, సెలూన్లకు ఖచ్చితంగా స్థలాలు కేటాయించేవిధంగా నిబంధనలు రూపొందించాలని కోరినట్లు తెలుస్తోంది. మేయర్‌ను తాడూరితోపాటు బీసీ కార్పొరేషన్ కమిషనర్ విజయ్‌కుమార్, ఎంబీసీ కార్పొరేషన్ కార్యదర్శి అలోక్ కుమార్ తదితరులు కలుసుకున్నారు. నాయీ బ్రాహ్మణులు, రజకులతోపాటు ఎంబీసీ కార్పొరేషన్ పరిధిలోకి వచ్చే ఇతరులకు సైతం జీహెచ్‌ఎంసీ పరిధిలో ఉపాధి కల్పించేందుకు పకడ్బందీ పథకాన్ని రూపొందించాలని ఈ సందర్భంగా మేయర్‌తోపాటు, బీసీ, ఎంబీసీ శాఖల అధికారులు నిర్ణయించారు. జీహెచ్‌ఎంసీ శానిటేషన్ పనుల్లో ఎక్కువగా ఉండే సంచార జాతుల వారికి ఆర్థికంగా చేయూతనిచ్చే విధంగా నిబంధనలు రూపొందించాలని భావిస్తున్నారు.

జీహెచ్‌ఎంసీ నిర్మించే కమర్షియల్ కాంప్లెక్సు ల్లోనూ షాపులు కేటాయిస్తే పూసల కమ్యూనిటీ వారు ఫ్యాన్సీ షాపులు పెట్టుకునేందుకు, ఆరె కటికెల కులస్థులకు ఇళ్ల నిర్మాణంతోపాటు మటన్ షాపులు ఏర్పాటు చేసుకునేందుకు ఎంబీసీ కార్పొరేషన్ నుంచి రుణం మంజూరు చేయాలని నిర్ణయించారు. మొత్తంగా జీహెచ్‌ఎంసీ నుంచి స్థలం, అపార్టుమెంట్లలో కొంత స్థలాన్ని కేటాయించేటట్లు చర్య లు తీసుకుంటే ఎంబీసీ కార్పొరేషన్ రుణంతో షాపులు పెట్టుకునే విధం గా నిబంధనలు రూపొందించాలని నిర్ణయించారు. మరోసారి సమావే శమై ఈ పథకానికి సంబంధించి ప్రణాళికను సిద్ధం చేసి ముఖ్యమంత్రి వద్దకెళ్లాలని నిర్ణయించారు.





ఆదివారం తిరుమలేశుని దర్శించుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు,బాలకృష్ణ దంపతులు, లోకేశ్ దంపతులు, చంద్రబాబు నాయుడుకు మెమెంటో అందజేస్తున్న టిటిడి ఇఒ సిఘాల్, లోకేశ్ దంపతులకు ప్రసాదం అందజేస్తున్న టిటిడి ఇఒ

రూ.25 కోట్లతో స్కైవేలు

- సిగ్నల్ ఫ్రీ రవాణాకు చర్యలు
- వ్యూహాత్మక రహదారుల వ్యవస్థకు శ్రీకారం
- హైదరాబాద్ రవాణా వ్యవస్థ రాష్ట్ర రాజధాని

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: హైదరాబాద్ మహానగరంలో ప్రజా రవాణా సాఫీగా సాగేందుకు సర్కార్ నిర్ణయించింది. ఇందులో భాగంగా హైదరాబాద్ నగరంలో సిగ్నల్ ఫ్రీ రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన 'వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి పథకం (ఎస్.ఆర్.డి.పి)లో భాగంగా పలు ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, కారిడార్ల నిర్మాణం శరవేగంగా పూర్తిచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 400ఏండ్ల పురాతన నగరమైన హైదరాబాద్ నగరంలోని అత్యంత రద్దీగా ఉన్న రహదారులపై ఫ్లైఓవర్లు, కారిడార్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం చేపట్టడం అంత్యత కఠినమైనప్పటికీ, వివిధ విభాగాల మధ్య సమన్వయంతో సవాళ్లను ఎదుర్కొంటూ ఎస్.ఆర్.డి.పి పనులను అత్యంత వేగవంతంగా నిర్వహిస్తోంది. జీహెచ్‌ఎంసీ రూ. 25వేల కోట్ల అంచనా వ్యయంతో స్కైవేలు, మేజర్ కారిడార్లు, మేజర్ రోడ్ల నిర్మాణం, గ్రేడ్ సపరేటర్లను ఎస్.ఆర్.డి.పి క్రింద చేపట్టాలని నిర్ణయించారు. వాటి నిర్మాణం ద్వారా 70శాతం ప్రజలకు సులభమయిన, సిగ్నల్ వ్యవస్థలేని రవాణా సదుపాయాలను పొందనున్నారు. రాబోయే 10సంవత్సరాలకు రిలీఫ్ ఏర్పడడంతో పాటు 28 నుండి 30శాతం రవాణా వ్యయం తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. ఎస్.ఆర్.డి.పిలో భాగంగా చేపట్టనున్న నిర్మాణాలు ...

గ్రేడ్ సపరేటర్లు, జంక్షన్లు -54
ఎలివేటర్ కారిడార్లు, స్కైవేలు - 111 కి.మీ.
మేజర్ కారిడార్ల అభివృద్ధి - 166 కి.మీ.
ప్రధాన రోడ్ల అభివృాఎద్ధి - 348 కి.మీ.

మొత్తం 25 వేల కోట్ల రూపాయలతో చేపట్టే ఎస్.ఆర్.డి.పి పనుల్లో రూ.



3,200 కోట్ల విలువైన పనులకు టెండర్ ప్రక్రియ పూర్తయి పనులు ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులలో ఇప్పటికే మొదటి ప్రాజెక్ట్ అయ్యప్ప సొసైటి అండర్పాస్ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. 2018లో మరో 6 నిర్మాణాలు పూర్తి చేయాలని నిర్ణయించారు. 2019లో 16ప్రాజెక్టు పూర్తి చేయాలని టార్గెట్‌ను నిర్ణయించుకున్నారు.

2018లో పూర్తయ్యే వాటి వివరాలు...

★ మైండ్ స్పేస్ అండర్ పాస్ - మార్చి 2018
★మైండ్ స్పేస్ ఫ్లైఓవర్ - జూన్ 2018
★రాజీవ్ గాంధీ ఫ్లైఓవర్ - డిసెంబర్ 2018
★చింతల్‌కుంట అండర్పాస్ - మార్చి 2018
★ కామినేని ఎడమవైపు గల ఫ్లైఓవర్ సెప్టెండర్ 2018
★ఎల్బీనగర్ ఎడమవైపు అండర్పాస్ - డిసెంబర్ 2018

2019లో పూర్తయ్యే ప్రాజెక్టు...

★బయోడైవర్సిటీ ఫ్లైఓవర్ - మార్చి 2019
★ బైరమాల్‌గూడ ఎడమవైపు ఫ్లైఓవర్ -మార్చి 2019
★ ఎల్బీనగర్ కుడి వైపు ఫ్లైఓవర్ మార్చి 2019
★ కామినేని కుడి వైపు ఫ్లైఓవర్ - మార్చి 2019
★రూ. 184కోట్లతో చేపట్టిన దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి - మార్చి 2019
★ రూ. 150కోట్లతో చేపట్టిన రోడ్ నెం. 45 ఎలివేటెడ్ కారిడార్ - మార్చి 2019
★రూ. 333కోట్లతో నిర్మిస్తున్న షేక్‌పేట ఎలివేటెడ్ కారిడార్ - జూన్ 2019
★ రూ. 265 కోట్లతో చేపట్టిన కొత్తగూడ గ్రేడ్ సపరేటర్ - జూన్ 2019
★ రూ. 387 కోట్లతో చేపట్టిన బాలానగర్ గ్రేడ్ సపరేటర్ - సెప్టెంబర్ 2019
★ రూ. 132 కోట్లతో ఓవైసీ ఆసుపత్రి-బహదూర్‌పురా కారిడార్ - జూన్ 2019
★రూ. 426 కోట్లతో చేపట్టనున్నా ఇందిరా పార్క్ నుండి వి.ఎస్.టి వరకు ఎలివేటెడ్ కారిడార్ - సెప్టెంబర్ 2019
★రూ. 225కోట్లతో సైబర్ టవర్ వద్ద ఎలివేటెడ్ రోటరీ - సెప్టెంబర్ 2019
★14. రూ. 330కోట్లతో చేపట్టే శిల్పా లేఅవుట్ నుండి గచ్చిబౌలి ఫ్లైఓవర్ - డిసెంబర్ 2019
★ రూ. 270 కోట్లతో చేపట్టే చే నెంబర్ అంబర్‌పేట్ ఫ్లైఓవర్ - సెప్టెంబర్ 2019
★రూ. 1500కోట్లతో నిర్మించనున్న ఖాజాగూడ టన్నెల్, ఎలివేటెడ్ కారిడార్ - డిసెంబర్ 2019కి పూర్తి చేయాలని జీహెచ్‌ఎంసీ టార్గెట్ నిర్ణయించింది.

అభిమానుల మధ్య జైసింహా సినిమా చూసిన బాలకృష్ణ



తిరుపతి,సూర్యబ్యూరో: సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదివారం తిరుపతిలో సందడి చేశారు. ఈ సందర్భంగా గ్రూపు థియేటర్ లో ప్రదర్శించబడుతున్న జైసింహా చిత్రాన్ని అభిమానులతో కలిసి వీక్షించారు. అనంతరం బాలకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ ప్రేక్షకులు ఎప్పుడూ మా వెంటే ఉంటారన్నారు. సంక్రాంతికి ప్రేక్షకులు ఇచ్చిన కానుక జైసింహా విజయం అని, త్వరలో ఎన్టీఆర్ బయోపిక్ సినిమా తీస్తామన్నారు.

సంక్రాంతి వేళ నెల్లూరులో విషాదం

రోడ్డుప్రమాదంలో ముగ్గురు మృతి

నెల్లూరు,సూర్యబ్యూరో: సంక్రాంతి పండుగ వేళ నెల్లూరులో విషాదం చోటుచేసుకుంది. నగరంలోని ఎన్టీఆర్ నగర్ సమీపంలో జాతీయరహదారిపై ఆదివారం ఉదయం జరిగిన రోడ్డుప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. ఆగివున్న లారీని ఇన్నోవా కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. తోటపల్లి గూడూరు మండలం వెంకన్నపాలెంకు చెందిన ఆరుగురు గ్రామస్థులు ఇన్నోవా కారులో నాగపట్నానికి బయలుదేరారు. ఎన్టీఆర్‌నగర్ దగ్గరికి వచ్చేసరికి వీరి కారు ఆగి వున్న లారీని ఢీకొట్టింది. ప్రమాదంలో గాయపడిన ముగ్గురు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నెల్లూరులోని ఆస్పత్రికి తరలించారు. మంచు దట్టంగా అలుముకోవడం వల్ల దారి కనిపించక ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

భక్తకోటికి సంక్రాంతి శుభాకాంక్షలు

టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సిఘాల్



తిరుమల,సూర్యబ్యూరో: భక్తకోటికి తిరు మల, తిరుపతి దేవస్థానం సంక్రాంతి శుభా కాంక్షలు తెలిపింది. ఈ మేరకు టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ పేరిట శుభాకాంక్షలు తెలుపుతూ ప్రకటన వెలువడింది. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామాల్లో రైతన్నలు కనుమ పండుగ పర్వదినాన గోపూజ చేసి గోసంరక్షణకు పాటుపడాలని ఈ సందర్భంగా ఈవో ఆకాంక్షిం చారు. దేవదేవుడైన శ్రీవేంకటేశ్వం స్వామివారి కృపాకాటాక్షాలతో పర్వదినాన్ని భక్తులందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలంటూ తిరుమల, తిరుపతి జేఈవోలు శ్రీనివాసరాజు, పోల భాస్కర్‌లు శుభాకాంక్షలు తెలిపారు.

సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు అచ్చెన్న, కళావెంకటరావు

శ్రీకాకుళం ,సూర్యబ్యూరో: జిల్లా ప్రజలకు రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కిమిడి కళావెంకటరావు, ప్రభుత్వ విప్ కూన రవికుమార్, ఎంపీ కె.రామ్మోహన్‌నాయుడు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో సంక్రాంతి జరుపుకోవాలని అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు. 20018 జిల్లావాసులకు చిరస్మరణీయమైన ఏడాదిగా నిలుస్తుందన్నారు. ప్రజలందరు అష్టైశ్వర్యాలతో ఉండాలని కళా వెంకటరావు ఆకాంక్షించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో జలవనరుల ప్రాజెక్టులు పూర్తై జిల్లా సస్యశ్యామలం కావాలని కోరారు. సంక్రాంతి భోగభాగ్యాలతో ప్రతి కుటుంబం విరజిల్లాలని రవికుమార్ ఆకాంక్షించారు. జిల్లాలో ప్రతి ఇంటా సంక్రాంతి కాంతులు వెదజల్లాలని, ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని ఎంపీ కె.రామ్మోహన్‌నాయుడు ఆకాంక్షించారు. ఈ ఏడాది రెండో పంటకు నీరు విడుదల చేశామని, వచ్చే ఏడాది జిల్లాలో జలవనరుల ప్రాజెక్టులు పూర్తవుతాయని తద్వారా మూడు పంటలు వేసుకునే అవకాశం వస్తుందని, అందుకు రైతులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ ఏడాది మంచి దిగుబడులు సాధించామని, అదే పరంపర కొనసాగించి వ్యవసాయ యాజమాన్య పద్ధతులు పాటించి రికార్డు స్థాయిలో దిగుబడులు సాధించేందుకు ఈ సంక్రాంతి పండగ స్ఫూర్తిప్రదం కావాలని ఆకాంక్షించారు.

22న కోర్టుకు హాజరుకానున్న ప్రదీప్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన యాంకర్ మాచిరాజు ప్రదీప్ ఈ నెల 22వ తేదీన కోర్టులో హాజరుకానున్నారు. ఈమేరకు ట్రాఫిక్ అధికారులకు ఆయన సమాచారం అందించారు. గత నెల 31న అర్ధరాత్రి ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ప్రదీప్‌కు శ్వాస పరీక్షలలు చేయగా 178 బీఏసీ పాయింట్లు నమోదయ్యాయి. దీంతో ఆయన నడుపుతున్న బీఎండబ్ల్యూ కారును సీజ్ చేశారు. ఈ నెల 8వ తేదీన తన తండ్రితో కలిసి గోషామహల్‌లోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు. 16న కోర్టుకు హాజరవుతానని ఇటీవలే పోలీసులకు సమాచారం ఇచ్చారు. అయితే ఆరోజున కోర్టుకు సెలవు కావడంతో 22వ తేదీకి ఆయన హాజరు వాయిదా పడింది. నాంపల్లిలోని నాల్గవ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ముందు ప్రదీప్‌ను పోలీసులు హాజరుపర్చనున్నారు. అదే రోజు ఆయనకు శిక్ష ఖరారు కానుంది.

సిటీ బస్సు చార్జీల హేతుబద్ధీకరణ

- కండక్టర్లకు, ప్రయాణీకులకు తప్పనున్న చిల్లర సమస్యలు
- నేటి నుంచి హైదరాబాద్ వరంగల్ నగరాల్లో అమలు
- ఆర్డినరీలో రూ.7ల టికెట్‌పై రూ.2ల తగ్గింపు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సిటీ బస్సుల్లో చిల్లర సమస్యను తీర్చేందుకు ఛార్జీల హేతుబద్దీకరణ అమలు చేయనున్నట్లు టీఎస్ ఆర్టీసీ ఎండీ రమణారావు తెలిపారు. నేటి నుంచి హైదరాబాద్, వరంగల్ నగరాలల్లో మొదటి సర్వీసు నుంచి ఈ విధానం అమల్లోకి వస్తుందని తెలిపారు. ఈమేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సిటీ బస్సుల్లో చిల్లర ఇవ్వడం సమస్యగా మారిందని, కండక్టరు, ప్రయాణీకుల దగ్గర తక్కువ విలువ కలిగిన చిల్లర లేకపోవడం వల్ల, సరైన ఛార్జీ వసూలులో చిల్లరను తిరిగి ఇచ్చే విషయంలో వాదోపవాదాలు నిత్యం చోటుచేసుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ సంఘటనలు పలు పత్రికలు, టీవీ చానళ్ల ద్వారా ప్రముఖంగా బహిర్గతమవుతున్నాయి. ఈ సమస్యను నివారించేందుకు ఛార్జీల హేతుబద్ధీకరణ అమలు చేస్తున్నామని తెలిపారు. కాగా..టిఎస్ ఆర్టీసీ సిటీబస్ ఛార్జీల హేతబద్ధీకరణకు సంబంధించి విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో చేసిన అధ్యయనంలో ఛార్జీలు రూ.5లు 5 గణాంకాలకు సవరించడం జరిగిందని తేలిందని, అలాగే హైదరాబాద్, వరంగల్ నగరాల్లో ఈ విధానం అమలు చేస్తామని తెలిపారు. దీని వల్ల చిల్లర కష్టాలు తీరిపోయి కండక్టర్లు, ప్రయాణీకుల మధ్య సత్సంబంధాలు నెలకొంటాయని ఆశించారు. ఆర్డినరీ బస్సుల్లో రూ.7ల టికెట్ ఛార్జీని రూ.2లు తగ్గిస్తూ.. రూ.5లుగానూ, రూ. 8, 9, 10, 11 ఉన్న చార్జీలను రూ.10ల ఛార్జీగా నిర్ధారించారు. మెట్రోలో రూ.8, 10, 12 ఉన్న ఛార్జీలను రూ.10లుగానూ.. రూ.13, 14, 16 ఉన్న ఛార్జీలను రూ.15లు ఛార్జీలుగా నిర్ణయించారు.

ఎన్నికల ముందే బీసీలపై కాంగ్రెస్‌కు ప్రేమ

ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ నేతలకు ఎన్నికలు దగ్గరకు రాగానే అన్నీ వర్గాల మీద ఎనలేని ప్రేమ ఒలక బోయడం అలవాటేనని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. విపక్షాలన్నీ బీసీలు, ప్రత్యేకించి గౌడ కులస్తులపై మొసలి కన్నీళ్లు కారుస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఆదివారం టీఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో శ్రీనివాస్‌గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ కు ఒక్క బీసీ ఎమ్మెల్యే అయినా ఉన్నారా ? అని ప్రశ్నించారు. కనీసం పీసీసీ అధ్యక్ష పదవి రేసులో ఒక్క బీసీ నేత పేరయినా వినిపిస్తుందా ? ఆయన నిలదీశారు. కులవృత్తులను నాశనం చేసిందే కాంగ్రెస్ పార్టీ అంటూ శ్రీనివాస్‌గౌడ్ నిప్పులు చెరిగారు. ఇపుడు గౌడ కులస్తులపై ప్రేమ నటిస్తున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా హైదరాబాద్ లో కల్లు దుకాణాలపై నిషేధం విధించిందని పేర్కొన్నారు. మిగతా జిల్లాల్లో కూడా కల్లు దుకాణాలపై నిషేధానికి కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉండగా ప్రయత్నించిందన్నారు. పీసీసీ చీఫ్ ఉత్తమ్ కు తన ఊరు తాటి పాముల అని ఇపుడు గుర్తొచ్చిందా ? అన్న ఆయన, తాటి చెట్ల ఉనికే ప్రశ్నార్థకమైనపుడు ఉత్తమ్ ఎక్కడికి వెళ్లారని? ప్రశ్నించారు. ఒక కుల వృత్తినే నిషేధించే ప్రయత్నం జరిగినపుడు, ఇపుడు మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు, ఆరోజు ఎందుకు మాట్లాడలేదన్నారు. ఈత ,తాటి చెట్లకు సంబంధించి హైబ్రిడ్ విత్తనాలను తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్న ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏనాడైనా ఇలాంటి ప్రయత్నం జరిగిందా ? ప్రశ్నించారు. నీరా పరిశోధనలపై కాంగ్రెస్ నేతలు అధికారంలో ఉండగా ఏనాడయినా ఆలోచించారా ? అన్న శ్రీనివాస్‌గౌడ్, నీరా పై అధ్యయనానికి త్వరలోనే కేరళ వెళ్తున్నామని చెప్పారు. బీసీలకు ఎంబీసీలకు టీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగినంత మేలు గత ప్రభుత్వాల హయాంలో ఏనాడు జరగలేదన్నారు. రాబోయే రోజుల్లో బీసీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని పథకాలను అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వాలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుల్లా వాడుకున్నాయని, బీసీల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నారని చెప్పారు. మండలానికో రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభించాలనే ఆలోచనతో టీఆర్‌ఎస్ ముందుకు సాగుతున్నాదని, కాంట్రాక్టుల్లో కూడా బీసీలకు రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందన్నారు. ఉత్తమ్ పీసీసీ రెన్యువల్ అయిన ఉత్సాహంలో ఏదేదో మాట్లాడుతున్నారని, ఉత్తమ్ మాటలను బీసీలుబీసీలు పట్టించుకునే పరిస్థితుల్లో లేరని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.



ఉత్తమ జర్నలిస్టుకు సన్మానం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: సీనియర్ పాత్రికేయుడు వర్కాల కృష్ణకు ఉత్తమ జర్నలిస్టు అవార్డు రావడం అభినందనీయమని పలువురు పద్మశాలీ ప్రముఖులు పేర్కొన్నారు. కాగా..తెలంగాణ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో అందజేసే అరుణ్‌సాగర్ రాష్ట్ర స్థాయి ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2017ను కృష్ణ పొందారు. దీంతో గ్రేటర్ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్, ఎనుగంటి నరేందర్ సంయుక్తాధ్వర్యంలో ఆదివారం గోల్నాక పెర్ల్ గార్డెన్‌లో ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీత వర్కాల కృష్ణకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓయూ రిటైర్డ్ ప్రొఫెసర్ తాటికొండ వెంకటరాజయ్య, నిమ్స్ లైజనింగ్ అధికారి డాక్టర్ మార్తా రమేష్, ఆల్ ఇండియా పద్మశాలి ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షుడు పుట్ట పాండు రంగారావు డాక్టర్ జివి.రాజా తదితరులు పాల్గొని కృష్ణను సన్మానించి, అభినందించారు.

కన్నింగ్ క్యాబ్ డ్రైవర్

- క్యాబ్‌ను దారి మళ్లించి అత్యాచారాలు
- పోలీసుల దర్యాప్తులో ఆసక్తికర విషయాలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: క్యాబ్‌ల్లో ప్రయాణించే మహిళా ప్రయాణికులపై అత్యాచార యత్నానికి పాల్పడుతోన్న ఓ క్యాబ్ డ్రైవర్‌ను కుషాయిగూడ పోలీసులు అరెస్టు చేశారు. సికింద్రాబాద్ లాలాగూడలోని శాంతినగర్‌కు చెందిన కందుకూరి నాగ మధుకిరణ్ అనే యువకుడు కొంత కాలంగా వోలా సంస్థలో క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. తన క్యాబ్‌లో ప్రయాణించే మహిళా ప్రయాణికులను మాటలతో మభ్యపెట్టి, ఆపై వాహనం దారి మళ్లించి వారిపై అత్యాచారాలకు పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఈ నెల 5న కుషాయిగూడలోని ఇదే తరహాలో ఓ యువతిపై అత్యాచార యత్నం చేశాడు. తప్పించుకున్న బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అతనిపై నిఘా ఉంచిన పోలీసులు ఈ రోజు అరెస్టు చేశారు. అయితే గతంలోనూ పదేళ్ల బాలికపైనా అత్యాచారం, మరికొందరిపై అత్యాచారయత్నానికి పాల్పడినట్టు పోలీసుల విచారణలో తేలింది. దీంతో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు వెల్లడించారు.

పెట్రోల్ ట్యాంకర్ పేలుడు కేసులో ఇద్దరి అరెస్ట్

- మేడిపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బందిపై విచారణ
- పరారీలో మరో ముగ్గురు
- రాచకొండ సంయుక్త కమీషనర్ జోషి

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: హైదరాబాద్ శివార్లలోని మేడిపల్లి - చెంగిచర్ల వద్ద ఇటీవల పెట్రోల్ ట్యాంకర్ల పేలుడు ఘటనకు కారణమైన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 10 ఆయిల్ ట్యాంకర్లు, రూ. 7.5 లక్షల నగదు, రెండు కార్లు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో పరారీలో ఉన్న మరో ముగ్గురి కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి రాచకొండ సంయుక్త కమిషనర్ తరుణ్ జోషీ తెలిపిన వివరాల ప్రకారం.. బొడుప్పల్‌లోని భీంరెడ్డినగర్‌కు చెందిన కులాల్ రాజు, అతని సోదరుడు జగదీప్ కలిసి గత ఏడెనిమిదేళ్లుగా చెంగిచర్ల రహదారి సమీపంలో ఓ అక్రమ కార్ఖానా నిర్వహిస్తున్నారు. ఈ కార్ఖానాలో చమురు సంస్థలకు చెందిన ఆయిల్ ట్యాంకర్ల నుంచి పెద్ద ఎత్తున



అక్రమంగా పెట్రోల్, డీజిల్, కిరోసిన్ చోరీ చేసి వాటిని బహిరంగ మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ఒక్కో ట్యాంకర్ నుంచి 300నుంచి 400లీటర్ల వరకు పెట్రోల్, డీజిల్, కిరోసిన్ తీస్తారని ఆయన వెల్లడించారు. వెల్డింగ్ ద్వారా తొలగించే క్రమంలోనే ట్యాంకర్లకు మంటలు అంటుకొని పేలుడు జరిగిందని తెలిపారు. అయితే ఈ వ్యవహారంలో నిందితులకు చమురు సంస్థల సిబ్బందితో ఏమైనా సంబంధాలు ఉన్నాయా లేక పెట్రోల్ బంక్ యాజమాన్యాలతో కుమ్మక్కయ్యారా అనే విషయాలపై లోతుగా ఆరా తీస్తున్నట్లు జోషీ వివరించారు.

మేడిపల్లి పోలీసులపై ఆరోపణలపైనా విచారణ

ఘట్‌కేసర్ ప్రాంతంలో నిందితులకు మరో అక్రమ కిరోసిన్ డంప్ ఉన్నట్లు గుర్తించినట్టు జోషీ తెలిపారు. స్థానికంగా ఇదే తరహాలో ఇంకో అక్రమ కార్ఖానా కొనసాగుతున్నట్లు తేలిందన్నారు. పరారీలో ఉన్న నిందితుల అనుచరులు ఖదీర్, షర్ఫొద్దీన్ ఆయిల్ ట్యాంకర్ యాజమాని నయీం కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని సంయుక్త కమిషనర్ చెప్పారు. మొత్తం వ్యవహారంలో మేడిపల్లి పోలీసులపై వస్తున్న ఆరోపణలపైనా రాచకొండ పోలీసు కమిషనర్ మహేశ్ భగవత్ విచారణకు ఆదేశించారని తెలిపారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
అక్షరం
4 సోమవారం 15 జనవరి 2018

ఆంధ్ర వాల్మీకి వాసుదాసు సుందరకాండ ఎందుకు చదవాలి?

రాక్షస స్త్రీలకు తన మనో నిశ్చయం తెల్పిన సీత



- వనం జ్వాలానరసింహారావు, హైదరాబాద్

రావణుడి ఆజ్ఞానుసారం, కోపంతో, ఎర్రటి కళ్లతో వున్న రాక్షస స్త్రీలు, సీత దగ్గరకు చేరి, అనేక రకాలైన కఠినమైన మాటలన్నారు. తెలివిలేనిదానివన్నారు. రావణుడిని భర్తగా ఎందుకొప్పుకోవని అడుగుతారు. రావణుడంటే ఎవరనుకుంటున్నావని నిలదీస్తారు. కులానికి తక్కువా అంటే, బ్రహ్మకుమారుడైన పులస్త్య మహాముని వంశంలో పుట్టినవాడని చెప్తారు. లోకంలో అందరికీ ఒకే తల వుంటే, వీడికి పది తలలున్నాయనీ, మూడులోకాల్లో వీడిని మించిన వాడు లేడనీ, గర్వించిన శత్రువులందరినీ జయించాడనీ, ఇట్టివాడు కాకపోతే మగడు ఎట్లాంటివాడై వుండాలని ప్రశ్నిస్తారు.

ఏకజట అనే రాక్షసి నచ్చచెప్తూ: సీతా! రావణుడిని నీవు అల్పుడనుకుంటున్నావు. వాడి పుట్టు-పూర్వోత్తరాలు నీకు తెలియదు. బ్రహ్మ మానసపుత్రుడు. నాల్గవ ప్రజాపతైన పులస్త్యుడి సంకల్పంతో కలిగిన విశ్రవసుడి కొడుకు రావణుడు. బలంలో శత్రువులను ఏడిపిస్తాడు. ఇంత గొప్పవాడు తనంతట తనే వచ్చి నిన్ను ప్రార్థిస్తుంటే ఎందుకు బిగుసుకుంటావు? వాడు మక్కువ చూపిస్తున్న కొద్దీ నీకు నిక్కువెక్కుతున్నదెందుకు?. పిల్లికళ్లు తెరిచి, గుడ్లు గిరగిరా తిప్పుతూ హరిజట అనే రాక్షసి:ముప్పైమూడు కోట్ల దేవతలను జయించాడు రావణుడు. ఇంద్రుడుని చెరపట్టాడు. అలాంటి జగజ్జెట్టే నీకుతగిన మొగుడు....వరించు అంటుంది. కోపంతో వళ్లుమరిచి కఠినంగా మాట్లాడుతూ ప్రఘస అనే మరో రాక్షసి: తన ప్రియురాలిని, సుందరిని, పుణ్యాత్మురాలిని విడిచి నిన్ను కోరుతున్న శూరుడికి, పరాక్రమవంతుడికి, బలవంతుడికి భార్యకావాలని నీ అంతట నీవే పోయి అడగాలికాని, నిన్నింత బలవంతం చేయాల్నా? అందరు ఆడవాళ్లు అక్కడుండగా, వారందరు చూస్తుండగా వాడితో ఎలా రమించాలనుకుంటావేమో! పరవాలేదులే! అంతఃపురాన్ని వదిలేసి రావణుడే ఇక్కడకు వస్తాడు ఒంటరిగా. పిలుచుకుని రమ్మంటావా? అని అడుగుతుంది.

వికట అనే రాక్షసి చనువుగా, దగ్గరకొచ్చి, కూర్చుని: సీతమ్మా! రావణుడు యుద్ధంలో అవలీలగా నాగులను, గంధర్వులను, యక్షులను, పన్నగులను, దానవులను ఎన్నోసార్లు గెలిచాడు. అంతటి మహాత్ముడికి నీమీద మనస్సు కలిగింది. ఎందుకు ఇల్లాలివై సంతోషించవు?అని ప్రశ్నించి, నిర్భాగ్యురాలివని



నిందిస్తుంది. దుర్ముఖి అనే మరో రాక్షసి, రావణుడి పేరు చెప్తే సూర్యుడు లంకపై ఎండ కాయడు, గాలి వీయడానికి భయపడ్తాడు, చెట్లు భయపడి వాడొచ్చినప్పుడు పూలవాన కురిపిస్తాయి, కోరినప్పుడు మేఘాలు వర్షిస్తాయి, అంటుంది. అలాంటి మహిమగలవాడిని, రారాజును, దేవతల విరోధిని, రావణుడిని భర్తగా చేసుకుని సుఖపడమని హితబోధ చేస్తుంది.

నయవాక్యాలతో సీతను ఒప్పించ లేకపోయిన రాక్షస స్త్రీలు, ఒక్క గుంపుగా చేరి, క్రూరంగా గర్జిస్తూ, బెదిరింపు మాటలనసాగారు. సీతా! మనస్సు హరించే అంతఃపురంలో పరువుల మీద పడుకోవడానికి ఎందుకు ఒప్పుకోవు? ఏల పడుకోనంటున్నావు? మనిషివైనందున, మనిషి భార్య కావడమే గొప్పనుకుంటున్నావు. ఇంకెక్కడి రాముడు? నీవేమో ఇక్కడ, ఆయనెక్కడో? ఆయన మీద మనసుంచి ఏడవడమెందుకు? రాముడిని చూడడం అసత్యం. రాక్షసరాజు రావణుడే నీకు తగిన భర్త. స్వీకరించు. నీవు మనిషివైనందున, పనికిమాలిన మనిషిని, రాజ్యం లేనివాడిని, ఏడుస్తున్న దరిద్రుడిని, బలహీనుడిని, భర్తగా తలుస్తున్నావు. ఈ రావణుడు మనుషులను తినేవాడు. జనుల దృష్టిలో గొప్పవనుకున్న పదార్థాలన్నింటినీ అనుభవిస్తున్న వాడు. రాక్షసరాజు. ఇటువంటివాడిని మగడిగా చేసుకుని యథేచ్ఛగా సుఖించకూడదా? అంటూ తననీవిధంగా పరుష వాక్యాలతో బాధిస్తున్న రాక్షసస్త్రీలతో, కారుతున్న కన్నీళ్లను, కొనగోటితో తుడుచుకుంటూ, మెల్లగా తన మనసులోని మాటలను చెప్పసాగింది సీత.

ఓరాక్షస స్త్రీలారా! నామాట మీ చెవికెక్కడం లేదా? మీరు చెప్తున్న మాటలు లోకం మెచ్చేవికావు. మీకు ఘోరపాపాన్ని కలిగిస్తాయి. మనుష్య స్త్రీ, రాక్షసుడి భార్యకావడం ఎక్కడైనా జరిగిందా? కావాలంటే నన్ను చంపి తినండి. చెడుమాటలు మానేయండి. దరిద్రుడు, రాజ్యహీనుడు, మరెట్టివాడైనా, సువర్చలకు సూర్యుడిలా, నామగడే నాకుగొప్ప అంటుంది సీత రాక్షస స్త్రీలను వుద్దేశించి. (కల్పాదిలో బ్రహ్మకు కొడుకు వుట్టి, తనపేరేంటో చెప్పమని ఏడుస్తాడు. రుద్రుడు అని నామకరణం చేస్తాడు బ్రహ్మ. మళ్లా ఏడుసార్లు ఏడుస్తాడు రుదడు. అప్పుడు: భవ-శర్వ-ఈశాన-పశుపతి-భీమ-ఉగ్ర-మహదేవ అని ఏడుపేర్లు పెట్టాడు. ఆ ఎనిమిదిమందికి సూర్య - జల - మహి - వాయు - వహ్ని - ఆకాశ దీక్షిత బ్రాహ్మణ - సోమ దేహాలను ఇచ్చి, సువర్చల-ఉష-సుకేశి-శివ-స్వాహా-దిశ-దీక్ష-రోహిణి అనే ఎనిమిదిమందిని భార్యలుగా ఇచ్చాడు. ఇక్కడ చెప్పబడిన సువర్చలే ఆమె. సూర్యుడు తన వేడితో ఎంతో తపించేట్లు చేస్తున్నా సువర్చల అతన్ని విడిచిపోలేదు).

సీతాదేవి అన్న మాటలకు ప్రత్యుత్తరంగా, రావణుడిచే ఆజ్ఞాపించబడిన రాక్షస స్త్రీలు, కఠినవాక్కులనే బాణాలతో ఆమెను నొప్పించసాగారు. ఎటూకదలకుండా, పెదవి విప్పకుండా, శింశుపావృక్షం మీదనుండి రాక్షస స్త్రీలు జానకిని బెదిరిస్తూ అన్న మాటలన్నీ విన్నాడు హనుమంతుడు. రావణుడు రాకముందే తాను చూసిన స్త్రీని సీతాదేవిగా నిర్ణయించుకున్న హనుమంతుడు, సీతా-రావణుల సంభాషణవల్ల, తన నిర్ణయాన్ని స్థిరపర్చుకున్నాడు. అన్ని దుర్భాషలాడిన వారిమీద, హనుమంతుడు లంఘించి బుద్ధి చెప్పొచ్చునుకాని, అలాచేయడం దూతలక్షణం కాదని వూరుకున్నాడు. దూతకృత్యం సీతాదేవిని చూడడం, మాట్లాడి రామ ముద్రికను ఇవ్వడమే. ఇదిముఖ్యం. దీన్ని పాడుచేయకూడదు. పైగా యుద్ధంచేసే సమయంకాదిది. ఆ స్థలంలో యుద్ధం జరిగితే సీతాదేవి బెదరవచ్చు. వచ్చిన పని అయిపోతే యుద్ధమెప్పుడైనా చేయవచ్చునని ఓర్పువహిస్తాడు హనుమంతుడు.

నెత్తురు అత్తరైతే....



ఒంట్లో నెత్తురు
చెమటై చిందితే
చేతిలో
చిల్లిగవ్వై చిగురిస్తది

గా గవ్వే
బువ్వై
గొంతులజారాలే
గరిబోల్ల గాసమవ్వాలే

గిక్కడెదుకో
గట్లయితలేదు
పేదోడి నెత్తురు
పెద్దోడి అత్తరు

పూల వాసనై
ఏ.సి.గదుల్లో
వసి వాడిపోతుంది.

నీ అత్తరుకు
గత్తర రాను
నువ్ గండ్లగలువ
నువ్ గుంజుకొకు గది
గా గవ్వనాదే
గీ బువ్వనాదే.

జినుకల వెంకటేష్
9652092120
కరీనగర్

నీడ



నా వెంట అనునిత్యం
కురచగా
పొడుగుగా
పొద్దును బట్టి
నాకుతోడుగా
ఎవరున్నా లేకపోయినా
నానీడ నాకు దన్నుగా
పగలైనా
చీకటైనా
ఆకారంలో తేడా అంతే
ప్రశ్నించే తత్వం
నీడతో ఉత్తేజం
కురచనైన నీడ
హెచ్చరికతో

జాగరూకతో
కాలాన్ని
కసిదీరా జ్వలింపజేస్తుంది
సూరీడు చంద్రుడు
నా నీడని నియంత్రిస్తుంటే
నీడ నన్ను
అప్రమత్తుణ్ణి చేస్తుంది
చీకటిలో దీపం
నానీడ
నా చుట్టూ ఉన్న చీకటిని
తరిమికొట్టమని దారిచూపుతుంది

గిరిప్రసాద్ చెలమల్లు
9493388201

ఒంగిపోయిన కొమ్మ

సూర్యుడినందుకోవాలని
ఎగబాకే కొమ్మపడిందొక తుఫాను
మారుతం
అంతే అమాంతం ఒంగిపోయింది
ఆశాభంగం జరిగినా చింతించక
బెదిరిన బెరదుని మళ్లీ అతికించుకున్నది
రాలిపోలిన ఆకుల్ని తిరిగి
చిగురించు కున్నది
విపత్తుకి మరింత కుంగక
నిశ్చలంగ నిలబడ్డ కొమ్మకి దండం

పెట్టాను
ఒంగిపోయిన కొమ్మమీద
పూలతో నవ్వుసంతకం చేయడం
చూసొచ్చి
మనసుకి కప్పిన దిగులుదుప్పటిని
తీసేసాను!
ఇప్పుడు ఒంగినకొమ్మ మరింత
ఒంగింది
నా కవిత్వపువుటలపై వాలడానికి!

మెట్టానాగేశ్వరరావు

ప్రేమగుర్తులు



తను
ఎందుకో...
జంట మయూరాలు కావాలంది!

అదెంత పనని
అరగంటలో గీసేశాను
తను ఆశ్చర్యపోయింది!

నచ్చిందేమో...
చిత్రాన్ని చూస్తూ...
నవ్వుల వర్షం కురిపించింది!

ప్రేమెక్కువైందని
నాకు తెలిసిపోయింది!
తను నాపై ముద్దుల వర్షాన్ని

కురిపించడానికి గాలిలో వదిలింది!
సున్నితంగా తిరస్కరించడానికి
నా చిత్రాన్ని అడ్డుపెట్టాను!

తను
ఓరచూపులతో
ఓ నవ్వు నవ్వేసి
ముద్దుల ప్రేమ గుర్తులు
ఇక్కడే వదిలి వెళ్లిపోయింది!!

రచన: కుంచె చింతాలక్ష్మీనారాయణ
ఆర్ట్: కుంచె చింతాలక్ష్మీ నారాయణ

ఎద్దులపల్లి
9908830477

వైపరీత్యపు జాడ



కనులు తెరిచిన మనిషి ఆకలి
వుడమిని భక్షిస్తూనే ఎదిగింది
అయినా ఆరని రుధిర దాహం
కుత్తుకల్ని వేటాడుతూ
మానవత్వాన్ని వెదుకుతోంది
ఆకాశమంత మేధస్సు
సముద్రగర్భంలో హైజాకై రాలింది
అరచేతిలో ప్రపంచాన్నుంచిన సెల్ ఫోన్
అరక్షణానికో సైబర్ నేరంతో
వికృతంగా నవ్వుతోంది
పరుగుల జీవితం కోల్పోయిన ఆరోగ్యం
ఆలస్యంగా మేలుకుని
ఎంతగా యోగధ్యానాలు నేర్చినా
కల్తీ చూపు పడని చోటులేక
వైద్యశాల నిలువుదోపిడీకి
మెడలువంచింది
సెల్ఫీల మత్తులో నిండామునిగాక
ప్రాణాలకన్నా ఫేసుబుక్కులో
లైకులకే ప్రాముఖ్యం పెరిగింది
పురోగమనపు మత్తులో
మనుగడకు తిలోదకాలిచ్చి
ప్రకృతి సమతౌల్యాన్నితెగనరుకుతూ
లిఖిస్తున్నాడు మరబొమ్మైన నేటి మానవుడు
భావితరాల మరణశాసనం

దేగల ఆనితాసూరి,9247500819.

హేమంత పువ్వు

పరిగెడుతున్న కాలం నుండి
హేమం త ఋతువు భూమిపై రాలిపడి
శీతల పవనాల విత్తులు చిగురించాయి
కోట్ల కాంతుల ఖిలలు విరజిమ్ముతూ...
అంబరమణి మకరంలోకి దూకి
గగన పసిడి ద్వారాలను తెరిచాడు!

చలి రాకాసి శరీరాన్ని కొరుకుతుంటే...
అగిని నోట్లో మా గతాన్ని పోసి వెలిగిస్తే...
ఆ వెలుగులు మా కష్టాల గొంతులు నులిమి
అంధకార బంధీకానా నుండి విముక్తులను చేసి
భోగి పూల వర్షాన్ని కుపించాయి!

ముంగిళ్ళు రంగవళ్ళులు అద్దుకుంటే...
డోలు సన్నాయిలు స్వరాలు అందిస్తే...
హరిదాసు గళం రాగాలాలపిస్తే...
డూడూలు నృత్యాలతో దండాలు చేస్తే...
పిండి వంటలు మా నాలుకలకు రుచులద్దితే...



మా పల్లె శోభను చూడటానికి
పట్టణమంతా వలసొచ్చింది!

ఆదర్శాల తీగలతో ఆశయాల పతంగులను
మేఘాల అంచుకు చేరుస్తాము!
సూర్య రేచ్ఛస్సుతో రేగు పండ్లు చేసి
చిన్నారుల దేహాలను అభిషేకిస్తాము!
సంప్రదాయాలను నిలువెల్లా నింపుకొని
మంచు పువ్వులను సాగనంపుతాము!!

విరాజిత (విజ్జు),9700747280,తిరుపతి

పాదమెటు పోతున్నా...



కొన్ని పాదాలక్కడ
గోడకు వేలాడేసుంటాయ్
నిటారుగా నిలబడే మనిషి
అతడి పాదాలను అక్కడ కొలతలేసుకుంటాడు
పాదం అద్దమవుతుంది

పాదం భూమి మీద మోపిన
మొదటి చినుకు స్పర్శ అవుతుంది
పాదం గడియారపు ముళ్ల మధ్య కొలతవుతుంది
అతడు మాటలను ఒక్కొక్కటే కలుపుతూ
అతికించుకుంటున్నాడు

వాటిపాదాలకు పాదరసం పూసి
ఆకాశంపై ముద్రలేయమని పైకెగరేస్తున్నాడు
ఎంత కోరిక మనిషికి

తనని తాను భూమిమీద చిహ్నంలా
వదిలేయాలని
తనే తోటమాలై ఓ కలలతోటని
పెంచుకుని
ఏదో ఓ రోజు తోటని వదిలిపోతాడు
తోటంతా అతని పాదాలు
పూలుపూస్తాయి

చిన్నిపాదాలని పెదాలపై ఆనించుకునే నేల
పచ్చని తన రక్తాన్ని లేపనంగా పూస్తుంది
అప్పుడే పాదాలు రంగుల్ని
గుర్తుపట్టడం నేర్చుకుంటాయ్

పాదాలు ముందుకు చూస్తాయ్
మనిషి వెనక్కి చూస్తాడు

కాలం ముందుకు తోస్తుంది
మనిషి జ్ఞాపకాలకోసం వెనక్కి చూస్తాడు
ఋతువులు మారుతుంటాయ్
మనిషి చలికి గడ్డకట్టుకుపోతాడు
పాదాలు మాత్రం రకరకాల తొడుగులుగా
మనిషికోసం ముస్తాబవుతాయి

మెర్సీ మార్గరెట్
9052809952

అంబారి మీద అక్షరం

చార్మినార్ గల్లీలల్ల కబూతర్ గళ
నిక్వణాల షాయరీ
గోలకొండ కోటల తానిషా దర్బారుల
కేళీవిలాసాల నృత్య గతులు
మూసీనది తరగలపై ఒలికిన
భాగమతి అనురాగ తళతళలు
చాహముల్లా ప్యాలేసుల
వీర ఏలికల వారసత్వ
చిత్ర మాలికాదర్పాలు
పత్తర్ గట్టిల అత్తర్ మొహబ్బత్‌ల
దట్టీలు
పురానా హవేలీ ల పురాతన రాజసాల
జ్ఞాపకాల సాక్షాల సందళ్ళు



ఒక యోగం ,యాగం , భోగం
,ప్రయోగం
ఒక కళత్ర చరిత్ర
ఒక ప్రాచీనం ,నవీనం ,సమ్మేళనం
,సమ్మోహనం
ఒక బహుజన హితాయ

ఒక ఉర్వీతల ఉత్తుంగ హిమాలయ
ఒక వేన వేల వత్సరాల వెలుగుల
ఉత్సవం
తెలుగు పలకరించింది
నేల మోకరిల్లింది

- దాసరాజు రామారావు

కల్తీ



నిన్నటి నుంచి
కలం కలవరపడుతోంది
తాగిన సిరాతో నురుగులు
కక్కుతోంది
కదిలించినా విదిలించినా
కారణం విప్పకుంది
చెదిరింది ఎక్కడో
బెదిరింది ఎందుకో
పగలంతా పలవరింతలు
రాత్రంతా కలవరింతలు

పువ్వుల్లా కురిసే అక్షరాలు
కంటకాలై కరుస్తున్నాయి
కలల్ని విత్తుల్లా నాటే పదాలు
కలతల్ని కత్తుల్లా
విసురుతున్నాయి
అభ్యుదయాన్ని పలికించే
భావాలు
అధికారాన్ని కలలు
కంటున్నాయి
రైతన్నకి బాసటగా
రాయమంటే
నేల నేర్రెల్లో
కాసులేరుతాననంటోంది

పదాల్లో పాలకంకుల్ని నింపమంటే
పురుగు మందుల్లో
మునకలేయిస్తోంది
వేదనలన్నీ వినిపించమంటే
వాదనలతో పొద్దుపుచ్చుతోంది
అస్పష్టపు ఆకారాలు
మనసు అలికిడిలో మరుగున
పడిపోతూ
ఎదురుతిరుగుతూ, రాలిపోతూ
నిశ్శబ్దలాపనలో
కరుకుదనపు
కలం కమురు కంపు కొడుతోంది

- లాస్య ప్రియ

అసహనం

ఈ ప్రక్రుతి లో లేదు , పిట్టలకు జాతితో పడని రోగం
జంతువులకు ఆకలికే కానీ , తీరి కూ ర్చుని లేదు హింసా జాడ్యం
పులిని చూసి పులీ , ఆవుని చూసి ఆవు చేసుకోవు కార్పణ్యం
వారి జాతుల్లో కలిసి మెలిసి అన్యోన్యంలో పొందుతాయి ఆనందం

మరి మనిషి కెందుకీ మాయ రోగం ....?
కుల మత ప్రసక్తులతో ఎందుకీ అసహనం
సాటి మనిషిని నిర్దయగా బాధించటం, వేధించటం ,
నీచ ప్రవృత్తి తో హింసించటం , మారణహోమాలు చేయటం
కులం, మతం, వర్గం పేరుతొ ఎన్నాళ్ళు ఈ అసహన దౌర్జన్యం
జ్ఞానం ఇచ్చినందుకు .... అజ్ఞానంగా, అవివేకంగా ఇలా మెలగటం ....

.ఇదంతా ఏమిటి ? . నీలోఈ అసహన కుసంస్కారం ఎందుకు ?
ఓ మనిషీ ! నువేలా మారుతావు ? నీలో పాప భీతి వస్తుందా
నిర్మల మానసంతో భేదాలన్నీ మరిచి ఏకమయే దున్నదా....

ఒక్కసారి అన్నీ మరిచి ..... అందరితో స్నేహంగా కలిసి చూసుకో




ఆప్యాయతల్లోని., ఐక్యమత్యంలోని ప్రేమని అనుభవించి తెలుసుకో

హింస కాదు సమాధానం , రావాలి భిన్నత్వంలో ఏకత్వం
అసమానతల చీకటి తొలిగితేనే ...... వెలుగుతుంది ఆనంద దీపం

పద్మజ మంచిరాజు
పూణే ....మహారాష్ట్ర .

అనుకోని అతిథులు



పల్లెతల్లి పచ్చని చీరను చించుతూ
అత్యాశ కోరికల్లో
నిత్యంమును గుతూ
కరుణారసాన్ని స్రవించే దిగుడుబావి
కళ్ళను పూడ్చి
ఆకలితో మాడ్చి
రసాయన ఎరువులతో
ఆమెలోని నిత్యయవ్వనాన్ని కరిగించి
కదలేని వృద్ధాప్య స్థితికి తెచ్చి
దాన్యపు రాశులను తీయని సోమరి
పోతులై

జన్మనిచ్చిన తల్లిని ఒంటరిగా వదిలేసి
ఆగమేఘాల ఆశలతోటి స్వర్గమను
కుని
నరకపు నగరంలోకి అడుగునెట్టి
నడిరోడ్డుపై వైతరణినదిని
ప్రవహింపచేయడానికి
పోటాపోటీ పడి వస్తున్న
అనుకోని అతిథులను చూసి
ఆశ్చర్యపోతూ నిలబడింది నగరం

అభిరామ్ ఆదోని
9704153642



నెలలోపు బ్యాంకు ఖాతాలు తెరవండి: ఎన్జీవోలకు కేంద్రం ఆదేశాలు

న్యూఢిల్లీ: ఇతర దేశాల నుంచి నిధులు సేకరించే స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంస్థలు, వ్యక్తులు ఇక మీదట దేశంలోని ఏదో ఒక బ్యాంకులో తప్పనిసరిగా ఖాతాను తెరవాలని కేంద్ర హోంశాఖ మార్గదర్శకాలు జారీ చేసింది. ఆయా సంస్థల నిధుల వినియోగంలో పారదర్శకతను తీసుకువచ్చేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఒక నెల లోపు దేశంలో 32 బ్యాంకుల్లో ఏదో ఒక బ్యాంకులో ఖాతా తెరవాలని కేంద్రం ఆదేశించింది. కేంద్రం సూచించిన బ్యాంకుల్లో ఓ విదేశీ బ్యాంకు కూడా ఉంది.

అలాగే దేశ ప్రయోజనాలకు విఘాతం కలిగించే చర్యలకు స్వచ్ఛంద సంస్థలు ఆ నిధులను వినియోగించరాదని కేంద్రం పేర్కొంది. విదేశాల నుంచి నిధులు పొందే ఎన్జీవోలు, కంపెనీలు, వ్యక్తులు బ్యాంకుల్లో ఫారిన్ కంట్రిబ్యూషన్ అకౌంట్లను తెరవాలి. వీటిని కేంద్ర ప్రభుత్వానికి చెందిన పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్(పీఎఫ్ఎంఎస్)తో అనుసంధానం చేయాలి. నిధుల వినియోగంలో పారదర్శకతను తీసుకువచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం. అని కేంద్ర హోంశాఖ తెలిపింది. బ్యాంకు ఖాతాలు తెరిచేందుకు వచ్చే ఏడాది జనవరి 21 చివరి తేదీ అని కేంద్రం పేర్కొంది. ఇప్పటికే బ్యాంకు ఖాతాలు తెరిచి ఉంటే వాటిని పీఎఫ్ఎంఎస్‌తో అనుసంధానం చేయాలని కోరింది.

బడ్జెట్‌లో గ్రాట్యుటీ చెల్లింపు సవరణ బిల్లు?

● పన్ను రహిత గ్రాట్యుటీ ● ఉద్యోగికి రూ. 20 లక్షల వరకూ లబ్ధి చేకూరే అవకాశం ● అరుణ్ జైట్లీ ముందు ప్రతిపాదనలు ● సానుకూలంగా స్పందించే అవకాశం ● ఉపాధిని పెంచేలా నిర్ణయాలు కావాలి ● బడ్జెట్‌లో నిధులు పెంచండి ● కేంద్రాన్ని కోరిన కార్మిక సంఘాలు ● అరుణ్ జైట్లీని కలిసిన ఎస్ఎంఈ ప్రతినిధులు ● ఎస్ఎంఈలను గట్టెక్కించాలని వినతి



న్యూఢిల్లీ: రాబోయే బడ్జెట్ సమావేశాల్లో గ్రాట్యుటీ చెల్లింపు సవరణ బిల్లు-2017ను ప్రవేశ పెట్టనున్నారు. దీనివలన రూ. 20 లక్షల వరకూ పన్ను రహిత గ్రాట్యుటీని ఉద్యోగి అందుకునే అవ కాశం ఉంటుంది. ప్రస్తుతం ఈ పథకం కింద ఇప్ప టివరకూ రూ. 10 లక్షల వరకూ మాత్రమే ప్రయో జనం పొందుతున్నారు. ఈ పథకంలోఉద్యోగం విడిచిపెట్టిన తరువాత టాక్స్ ఫ్రీ గ్యాట్యుటీ ప్రయో జనాలు చేకూరుతున్నాయి. అధికారికంగా తెలిసిన సమాచారం ప్రకారం గ్రాట్యుటీ సవరణ చెల్లింపు బిల్లు-2017 ఈ నెలాఖరులోపు జరిగే బడ్జెట్ సమా వేశాల్లో ప్రవేశపెట్టనున్నారు. అలాగే దీనివలన కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు భారీగా ప్రయోజనం చేకూరనున్నట్లు తెలిసింది. కాగా ఈ బిల్లును గత శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో లోక్ సభలో ప్రవేశపెట్టారు. పార్లమెంటు ఉభయసభల్లో ఈ బిల్లుకు ఆమోదం లభించిన దరిమిలా ప్రభుత్వం దీనిపై ఒక నిర్ణయం తీసుకోనుంది. కాగా 10 మంది లేదా అంతకన్నా ఎక్కువ మందిని నియమించుకొన్న సంస్థలకు గ్రాట్యుటీ చెల్లింపు చట్టం- 1972 వర్తిస్తుంది. శ్రామికులకు పదవీ విరమణ అనంతరం- వార్ధక్యం సంబంధిత నియమాల ఫలితంగా గాని లేదా శారీరకంగా అశక్తత పాలవడం గాని లేదా శరీరంలోని ముఖ్యమైన అవయవం ఏదైనా బలహీనపడటం గాని జరిగిన ఫలితంగా ఉద్యోగ విరమణ చేయవలసి వచ్చినవుడు- సామాజిక భద్రతను అందించడం ఈ చట్టాన్ని చేయడంలోని పరమార్ధంగా ఉంది. ఈ కారణంగా గ్రాట్యుటీ చెల్లింపు చట్టం, 1972 అనేది పరిశ్రమలు, కార్ఖానాలు మరియు సంస్థలలో పని చేస్తూ వేతనం ఆర్జిస్తున్న వారికి సంబంధించి ఒక ముఖ్యమైన సామాజిక భద్రతా చట్టంగా పరిణమించింది. కాగా కేంద్ర బడ్జెట్-2018 రావడానికి ఇంకా కొద్ది రోజులే సమయం ఉంది. ఈ సమయంలోవు అధికారంలోకి వచ్చే ముందు జరిగిన 2014 ఎన్నికలకు సంబంధించి మేనిఫెస్టోలను తీసి ఓ సారి చూడాలని కేంద్ర ప్రభుత్వం, డిపార్టుమెంట్లను ఆదేశించింది. హామీ ఇచ్చిన వాటిలో నెరవేర్చని వాటి జాబితాను సిద్ధం చేయాలని పేర్కొంది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వాధికారులు ఈ జాబితా రూపకల్పనలో బిజీ బిజీ అయిపోయారు. అయితే ఈ జాబితాలో దివ్యాంగుల సంరక్షణ కుటుంబాలకు భారీ పన్ను ఊరట కల్పించాలని సామాజిక బాధ్యత, సాధికారిత మంత్రిత్వశాఖ కేంద్రప్రభుత్వాన్ని కోరింది. సామాజిక సంరక్షణ సెక్షన్ కింద బీజేపీ తన మేనిఫెస్టోలో, దివ్యాంగ సంరక్షణ కుటుంబాలకు అత్యధిక పన్ను ఊరట కల్పిస్తామని హామీ ఇచ్చింది. దీంతో ఈ బడ్జెట్‌లో దివ్యాంగ సంరక్షణ కుటుంబాలకు ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ భారీ ఊరట కల్పించాలని ఆ మంత్రిత్వ శాఖ కోరుతోంది. కచ్చితంగా దీనిపై ఈసారి ఓ ప్రకటన వచ్చే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. పన్ను ప్రయోజనాలు పొందడంతో మెడికల్ ట్రీట్‌మెంట్, ట్రైనింగ్, రిహాబిలేషన్ ఖర్చులుంటాయి. అంగవైకల్యం 80 శాతం కంటే తక్కువ, 40 శాతం కంటే ఎక్కువగా ఉంటే ఇప్పటివరకు 75వేల రూపాయలను ఊరటగా అందిస్తున్నారు. ఒకవేళ అంగవైకల్యం 80 శాతం కంటే ఎక్కువగా ఉంటే లక్ష 25వేల వరకు ఊరట లభిస్తున్నది.

ఉపాధిని పెంచేలా నిర్ణయాలు కావాలి: ఉపాధి కల్పన బడ్జెట్‌లో నిధుల కేటాయింపును పెంచాలని కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరాయి. రిటైల్ మార్కెట్‌లో విదేశీ సంస్థలు కీలక పాత్ర పోషిస్తుండటం ఉపాధి కోల్పోవడానికి ప్రధాన కారణమవుతోందని ఆరోపించాయి. ముందస్తు బడ్జెట్ ప్రతిపాదనల్లో భాగంగా కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్‌జైట్లీ గత నెలలో కార్మిక సంఘాలతో సమావేశమైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా వారు చేసిన పలు ప్రతిపాదనలను స్వీకరించినట్లు జైట్లీ తెలిపారు. ఆర్థిక వ్యవస్థకు ప్రభుత్వాలు తీసుకునే ప్రతీ చర్య కార్పొరేట్ సంస్థలకు లబ్ధి చేకూరేలా ఉంటోందని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయం కారణంగా వేలమంది ఉపాధి కోల్పోయారని వారు ఆరోపించారు. అంతేకాకుండా చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై తీవ్ర ప్రభావం చూపిందని, సంస్థలను కొనసాగించలేక బలవంతంగా మూసివేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. పూర్తి స్థాయిలో ఉద్యోగ కల్పనపై ప్రభుత్వం వ్యయం చేయాలి. పెద్దనోట్ల రద్దు తర్వాత ఉపాధి కోల్పోయిన వారి సంఖ్య ఎక్కువగా ఉంది. కొత్త ఉద్యోగాలను సృష్టించడం ద్వారా ఆ ఖాళీని భర్తీ చేయాలి అని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌర్ పేర్కొన్నారు.

డ్రీమర్లకు సపోర్టుగా టెక్ దిగ్గజాలు



వాషింగ్టన్: చిన్నప్పుడే తల్లిదండ్రులతో పాటు అమెరికాకు వెళ్లి స్థిరపడిన వారిని అక్రమ వలసదారులుగా గుర్తిస్తూ ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. డ్రీమర్ల కోసం ఆ దేశ మాజీ అధ్యక్షుడు ఒబామా తీసుకొచ్చిన డీఏసీఏ కార్యక్రమాన్ని ట్రంప్ రద్దు చేయడంతో, ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా వాషింగ్టన్‌లో ఓ దావా దాఖలైంది. దీనికి పెద్ద ఎత్తున్న మద్దతు లభిస్తోంది. వాషింగ్టన్ రాష్ట్రానికి చెందిన అన్ని కంపెనీలు ఈ దావాకు మద్దతిస్తున్నాయి. 15 సంప్రదాయ ప్రజాస్వామ్య రాష్ట్రాలు, కొలంబియా జిల్లాకు చెందిన అటార్నీస్ జనరల్ ఈ దావాను దాఖలు చేశారు. చాలామంది డ్రీమర్లు.. 16 ఏళ్ల కంటే చిన్నవయసులోనే దేశానికి వచ్చారని, తమ కంపెనీల కోసం పనిచేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. డ్రీమర్లపైనే ఆధారపడి వాషింగ్టన్‌లోని చాలా కంపెనీలు పనిచేస్తున్నాయని, వారి వ్యాపారాలను వృద్ధి చేసుకుంటున్నాయని ఫిర్యాదులో చెప్పారు. తమ రాష్ట్రాల్లోని అతిపెద్ద కంపెనీలు అమెజాన్, మైక్రోసాఫ్ట్, స్టార్‌బక్స్ వంటి కంపెనీల్లో, డ్రీమర్లు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా, ఫైనాన్స్ ప్రొఫెషనల్స్‌గా, రిటైల్, సేల్స్ అసోసియేట్స్‌గా పనిచేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. డీఏసీఏ రద్దుతో ఒకవేళ ఉద్యోగులు తమ స్టేటస్‌ను కోల్పోతే, చాలా బాధను భరించాల్సి ఉంటుందని అమెజాన్ ఆందోళన వ్యక్తంచేసింది. మైక్రోసాఫ్ట్‌లో 39 మంది డ్రీమర్లు ఉన్నారని, డీఏసీఏను రద్దు చేయడం దేశమొత్తానికి అతిపెద్ద ఎదురుదెబ్బ అని మైక్రోసాఫ్ట్ అధ్యక్షుడు, చీఫ్ లీగల్ ఆఫీసర్ బ్రాడ్ స్మిత్ చెప్పారు. డీఏసీఏ రద్దుపై వ్యాపారవేత్తలు మండిపడుతున్నారు. 8 లక్షల మంది డ్రీమర్లు, తమ కంపెనీలకు, తమ ఆర్థికవ్యవస్థకు ఎంతో ముఖ్యమని చెప్పారు. 100కు పైగా టెక్ కంపెనీలు ట్రంప్ నిర్ణయానికి వ్యతిరేకంగా దాఖలైన దావాకు మద్దతు పలుకుతున్నాయి.



6500 ఉద్యోగాలు ఇవ్వనున్న అమెజాన్



న్యూఢిల్లీ: ఈ -కామర్స్ దిగ్గజం అమెజాన్ భారత్‌లో 6500కు పైగా తాత్కాలిక ఉద్యోగాలను ఆఫర్ చేసింది. ఈ నెల 20-24 వరకూ అమెజాన్ గ్రేట్ ఇండియన్ సేల్‌ను నిర్వహిస్తుండటంతో ఈ ఉద్యోగాలు అందుబాటులోకి వచ్చాయి. సీజనల్ నియామకాల్లో భాగంగా సీజనల్ పొజిషన్స్ కోసం 6500 మందిని విధుల్లోకి తీసుకుంటున్నామని అమెజాన్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ అఖిల్ సక్సేనా చెప్పారు. ఫుల్‌ఫిల్మెంట్ సెంటర్లు, డెలివరీ స్టేషన్లు, సార్టేషన్ సెంటర్లలో ఈ నియామకాలు ఉంటాయని అన్నారు. సేల్ పీరియడ్‌లో కస్టమర్ల నుంచి అధిక డిమాండ్‌ను అధిగమించేందుకు 1000 మంది అసోసియేట్స్‌ను నియమిస్తామని చెప్పారు. గ్రేట్ ఇండియన్ సేల్‌ను విజయవంతంగా నిర్వహించి, వినియోగదారులకు మెరుగైన డెలివరీ సేవలు అందించేందుకు అసోసియేట్ల నియామకం ఉపకరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్, బెంగళూర్ వంటి పలు మెట్రో నగరాల్లో ఈ నియామకాలు చోటు చేసుకుంటాయని సక్సేనా తెలిపారు.

డిఫాల్టర్లకు చైనా ప్రభుత్వం చుక్కలు

బీజింగ్: ఇచ్చిన రుణాలను వసూలు చేసుకోవడానికే భారత్‌లో నానా కష్టాలు పడుతుంటే చైనా ప్రభుత్వం అక్కడి డిఫాల్టర్లకు చుక్కలు చూపిస్తోంది. 2017 చివరినాటికి రుణాల ఎగవేతకు పాల్పడిన 95.9 లక్షల మంది ప్రజల్ని కోర్టులు నిషేధిత జాబితాలో చేర్చినట్లు సుప్రీం పీపుల్స్ కోర్టు(ఎస్పీసీ) తెలిపింది. డిఫాల్టర్ల రూ.1.76 లక్షల కోట్ల(27.7 బిలియన్ డాలర్లు) డిపాజిట్లను జప్తు చేశారు. పాస్‌పోర్టులు, గుర్తింపు కార్డుల ఆధారంగా విమానాలు, హైస్పీడ్ రైళ్లలో టికెట్లు కొనకుండా అడ్డుకున్నారు. డిఫాల్టర్లు దాఖలు చేసే రుణ, క్రెడిట్ కార్డ్ దరఖాస్తుల్ని తిరస్కరించేందుకు బ్యాంకులతో కలిసి పనిచేశారు. నిషేధిత జాబితాలోని వ్యక్తులు కార్పొరేట్ సంస్థల ప్రతినిధులుగా ఇకపై ఉండలేరు.

ఒలింపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

హైదరాబాద్: డాక్టర్ ఎస్ రావు అవార్డు కౌన్సిల్ నిర్వహించిన 30వ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఫైనల్ ఎగ్జామినేషన్‌లో శ్రీచైతన్య విద్యార్థులు ఆలిండియా నంబర్ వన్ ర్యాంకుతోపాటు టాప్ 10లో 15 ర్యాంకులు, టాప్ 20లో 28 ర్యాంకులు దక్కించుకున్నారు. 9, 10 తరగతి విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వ హించగా మొత్తం 76 మంది ర్యాంకులు సాధించగా, వారిలో 51 మంది శ్రీచై తన్య విద్యార్థులున్నారు. కాగా గత ఆరు సంవత్సరాలుగా శ్రీచైతన్య విద్యార్థులు ఎఎస్‌రావు ఒలింపియాడ్‌లో ర్యాంకులు సాధిస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య స్కూల్స్ అకడమిక్ డైరెక్టర్ సీమ మాట్లాడుతూ ఇప్పటివరకూ ప్రక టించిన అన్ని ఒలింపియాడ్‌లలో శ్రీ చైతన్య విద్యార్థులు నంబర్ వన్ స్థానంలో నిలిచారని తెలిపారు.

ముంబై రైల్వే స్టేషన్‌కు 'మహారాజ్' హొదా

ముంబై: ముంబైలోని అంతర్జాతీయ విమానాశ్రయం, చారిత్రాత్మక సీఎస్టీ రైల్వేస్టేషన్ లకు 'మహారాజ' హోదా లభించనుంది. ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయం పేరు ఇకపై 'ఛత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం'గా మారుతోంది. అలాగే... చారిత్రాత్మక రైల్వే స్టేషన్ ఛత్రపతి శివాజీ టెర్మినల్ ను ఇకపై 'ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినల్'గా పిలుస్తారు. ఈ రెండు పేర్లను మార్చాలని మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మరాఠా వీరుడు శివాజీకి మరింత గౌరవం ఇవ్వాలనే భావనతోనే... ఛత్రపతి శివాజీ అని వదిలేకుండా మహారాజ్‌ను కూడా తగిలిస్తున్నామని ప్రభుత్వం తెలిపింది. మరో నెలలో బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ సమయంలో, ఇలాంటి నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

వెబ్ క్యామ్ తయారీ వెనుక కథ

న్యూఢిల్లీ: వెబ్ క్యామ్ లు విరివిగా అందుబాటులోకి వచ్చాయి. ల్యాప్ ట్యాప్ లో వెబ్ క్యామ్ ఇన్ బిల్ట్ తో వస్తుండగా, డెస్క్ టాప్ కు వెబ్ క్యామ్ సెపరేట్ గా పెట్టుకుని ఇంట్లో జరిగిన ప్రతి సంఘటనను ఆప్తులతో సుదూరతీరాల నుంచే పంచుకుంటున్నాం. అయితే ఈ వెబ్‌క్యామ్‌ల రూపకల్పన చిత్రంగా జరిగింది. దాని వివరాల్లోకి వెళ్తే... లండన్ లోని ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీలో ఆచార్యులు (ప్రొఫెసర్స్), పరిశోధకులు, సందర్శకుల కోసం కాఫీ మిషన్ పెట్టారు. ఈ కాఫీ మిషన్లలో కాఫీ చాలా తొందరగా అయిపోయేది. కాఫీ కోసం వెళ్లిన ప్రొఫెసర్లకు ఖాళీ మిషన్ స్వాగతం పలికేది. దీని వల్ల వారి విలువైన సమయం వృథా అయ్యేది. దీంతో ఎంతగానో ఆలోచించిన మీదట మిషన్ లో కాఫీ ఉందో లేదో చూసుకునేందుకు 1991లో కెమెరా ఏర్పాటు చేశారు. దీనిని అందరు ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్ల కంప్యూటర్లకు అనుసంధానించారు. దీని ద్వారా కాఫీ మిషన్‌లో కాఫీ లెవెల్ చూసిన తరువాతే ప్రొఫెసర్లు మిషన్ వద్దకు వెళ్లేవారు. 1993లో దీనికి ఫోటో తీయగల సామర్థ్యం కల్పించారు. తరువాత వీడియో చూపించే సాంకేతిక సామర్థ్యం జోడించారు. దీంతో అదిప్పుడు మనుషుల మధ్య దూరం తగ్గించి, ప్రతి ఇంట్లోనూ ఆత్మీయ బంధువైపోయింది.

ఇంటెల్, ఏఎమ్‌డీ, ఏఆర్ఎమ్ చిప్‌లలో లోపాలు

లోపాలు కనిపెట్టిన గూగుల్ 'ప్రాజెక్టు జీరో'

● రిస్క్‌లో పడనున్న ఫోన్లు, కంప్యూటర్లు ● మెల్ట్ డౌన్, స్పెక్టర్ లోపాలుగా గుర్తింపు ● వినియోగదారుడి సమాచారం దుర్వినియోగం ● హెచ్చరించిన శాస్త్రవేత్తలు



న్యూఢిల్లీ: ఇంటెల్, అడ్వాన్స్డ్ మైక్రో డివైసెస్, ఏఆర్ఎం హోల్డింగ్స్ వంటి సంస్థలు తయారు చేసిన సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్లలో ఉన్న లోపాల కారణంగా ప్రపంచవ్యాప్తంగా వీరి పరికరాలను వాడుతున్న స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్టాప్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు రిస్కులో పడనున్నట్లు తెలుస్తోంది. ఆల్ఫాబెట్ సంస్థకు చెందిన గూగుల్ 'ప్రాజెక్టు జీరో' శాస్త్రవేత్తలు, ఇతర విశ్వవిద్యాలయాల నిపుణులతో కలిసి చేసిన పరిశోధనలో ఈ విషయాలు తెలిశాయి. ఈ లోపాలకు మెల్టౌన్, స్పెక్టర్ అని పేర్లు పెట్టారు. ఈ మెల్టౌన్ లోపం సహాయంతో హ్యాకర్లు సులభంగా కంప్యూటర్లు, ఫోన్లలోని సమాచారాన్ని, పాస్వర్డులను తస్కరించే అవకాశం కలుగుతుందని వారు పేర్కొన్నారు. ఇక స్పెక్టర్ లోపం ద్వారా రహస్యంగా ఎలక్ట్రానిక్ పరికరాల్లో చొరబడి అడ్మినిస్ట్రేటర్ పేరు మీద తప్పుడు పనులు చేసే అవకాశం కలుగుతుందని వారు వెల్లడించారు. అయితే ఈ గూగుల్ 'ప్రాజెక్టు జీరో' శాస్త్రవేత్తల అధ్యయనాన్ని ఇంటెల్, ఏఎండీ సంస్థలు ఖండించాయి. ఇవి తయారీ లోపాలు కావని, మధ్యలో వచ్చినవని, ఓ చిన్న సెక్యూరిటీ ప్యాచ్ని డౌన్లోడ్ చేసుకుని, ఇన్స్టాల్ చేసుకోవడం ద్వారా ఈ లోపాలను సవరించుకునే అవకాశం ఉందని ఆ సంస్థలు తెలిపాయి.

ఎక్కువ ముల్లు ఉన్న వాచీలంటే భారతీయులకు ఇష్టం: టైమెక్స్

న్యూఢిల్లీ: భారతీయులు ఎటువంటి వాచీలు ఇష్టపడతారో ప్రముఖ వాచ్ మేకర్ టైమెక్స్ ప్రెసిడెంట్, సీఈవో తొబియాస్ రీస్-షిమిడిట్ చెప్పుకొచ్చారు. ఎక్కువ ముళ్లు ఉన్నవి, దయల్ పెద్దగా ఉన్నవి, ఎక్కువ ఫీచర్లు ఉన్నవి, ముఖ్యంగా కొంచం కష్టంగా ఉన్నవి, రంగులు ఎక్కువగా ఉన్న వాచీలంటే భారతీయులకు చాలా ఇష్టమని ఆయన వివరించారు. అమెరికా, పశ్చిమ యూరప్‌లతో పోలిస్తే డిజైన్ల విషయంలో భారతీయులు చాలా జాగ్రత్తలు తీసుకుంటారని అన్నారు. టైమెక్స్ ఈ నెలలో భారత్‌లో ఈ-కామర్స్ ప్లాట్‌ఫాంను ప్రారంభించనున్నట్టు ఆయన వెల్లడించారు. 1864లో ప్రారంభమైన టైమెక్స్ కంపెనీ భారత్‌లో 25 ఏళ్ల క్రితం తన ప్రస్థానాన్ని ప్రారంభించింది. తమకు భారత్ మూడో అతిపెద్ద మార్కెట్ అని రీస్ తెలిపారు. భారత్‌లో తమ మార్కెట్‌ను మరింత విస్తరిస్తామని పేర్కొన్నారు. ఈ నెలలోనే దేశంలో ఈ-కామర్స్ ప్లాట్‌ఫాంను కూడా ప్రారంభిస్తామన్నారు. తమకు ఇటలీలో 1500 సేల్ పాయింట్లు ఉండగా, భారత్‌లో మాత్రం 4 వేల పాయింట్లు ఉన్నాయన్నారు. అమెరికా, యూరప్ తర్వాత తమకు భారత్ మూడో అతిపెద్ద మార్కెట్ అని వివరించారు.

భారీగా ఉద్యోగాల కోతపెడుతున్న కంపెనీలివే?

● 2008-2010 నాటి పరిస్థితులు పునరావృతం ● టాప్ 10 కంపెనీల్లో ఉద్యోగాల కోత ● 6 వేల మందికి ఉద్వాసన చెప్పనున్న కాగ్నిజంట్ ● 9 వేల మందిని తీసేయనున్న క్యాప్ జెమిని ● ఇన్ఫోసిస్, ఎయిర్‌సెల్, విప్రో, టాటా టెలీ సర్వీసెస్, లీ ఎకో, యాప్ మీ తదితర సంస్థలు కూడా



న్యూఢిల్లీ: ఐటీ, టెలికాం ఇండస్ట్రీ అత్యంత క్లిష్టతరమైన పరిస్థితులతో అతలాకుతలమవుతోంది. ఐటీ ఇండస్ట్రీకి ట్రంప్ ఎఫెక్ట్ భారీగా తగులుతుండగా... టెలికాం కంపెనీలు సైతం జియో దెబ్బకు కోలుకోలేని షాకుకు గురవుతున్నాయి. ఈ నేపథ్యంలో దిగ్గజ ఐటీ, టెలికాం కంపెనీలన్నీ ఉద్యోగాలకోత బాట పట్టాయి. భారీగా ఉద్యోగులపై వేటు వేస్తూ ఇంటికి పంపిస్తున్నాయి. 2008-10లో నెలకొన్న పరిస్థితుల్లో ఇప్పుడు మళ్లీ కంపెనీల్లో చవిచూస్తున్నాయి. ఈ ఏడాది భారీగా ఉద్యోగాల కోత ప్రకటించిన లేదా ప్రకటించబోతున్న దిగ్గజ 10 కంపెనీల జాబితాను రిపోర్టులు వెల్లడిస్తున్నాయి.

కాగ్నిజెంట్ : ఓ వైపు ట్రంప్ ఎఫెక్ట్, మరోవైపు ఆటోమేషన్ ప్రభావం ఈ మల్టినేషనల్ ఐటీ దిగ్గజం దాదాపు 6000 మందికి గుడ్ బై చెప్పబోతున్నట్టు తెలుస్తోంది. అంటే మొత్తం వర్క్ ఫోర్స్ లో 2.3శాతం మందిని కంపెనీ తీసేస్తోంది. కొత్త డిజిటల్ సర్వీసులోకి మరలే క్రమంలో ఐటీ ఇండస్ట్రి ఎదుర్కొంటున్న సంక్షోభంతో కాగ్నిజెంట్ తన ఉద్యోగులను తగ్గించుకుంటుంది. అంతేకాక ఇటీవల సీనియర్ ఉద్యోగులను సాదరంగా ఇంటికి సాగనంపే క్రమంలో 9నెలల జీతాలిస్తుందని కూడా రిపోర్టులు వస్తున్నాయి. డి ప్లస్ కేటగిరి ఉద్యోగులు సుహృాఎద్భావం వాతావరణంలో సంస్థను విడిచిపెట్టాలని కోరుతూ ఈ-మెయిల్స్ ను కూడా పంపిందట.

కాప్జెమిని : ఫ్రెంచ్ కు చెందిన ఐటీ సర్వీసుల దిగ్గజం కాప్జెమిని కూడా సుమారు 9000 మందిని ఇంటికి పంపించనున్నట్టు తెలిపింది. ఫిబ్రవరిలోనే 35 మంది వీపీ, ఎస్వీపీ, డైరెక్టర్లు, సీనియర్ డైరెక్టర్లను కంపెనీ వీడాలని కాప్జెమిని ఆదేశించింది. అంతేకాక తన ఆఫీసుల్లో ఒకటైన ముంబైలో 200 మందికి ఉద్వాసన పలకాలని కూడా నిర్ణయించింది. లేఆఫ్స్ గురించి స్పందించిన కంపెనీ, ఉద్యోగులను తీసే క్రమంలోనే కొత్త ఉద్యోగులను కంపెనీలోకి తీసుకుంటున్నామని తెలిపింది.

ఇన్ఫోసిస్ : వచ్చే కొన్ని రోజుల్లో దేశీయ టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ కూడా ఉద్యోగుల కోత ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. సంబంధిత వర్గాల ప్రకారం ఈ కంపెనీ 1000 మందిని తీసేస్తుందని తెలుస్తోంది. దీనిలో గ్రూప్ ప్రాజెక్టు మేనేజర్లు, ప్రాజెక్టు మేనేజర్లు, సీనియర్ ఆర్కిటెక్ట్స్, హైయర్ లెవల్స్ వారు ఉండొచ్చని సంబంధిత వర్గాల సమాచారం. ఈ కంపెనీ ఇటీవలే భారతీయ టెక్కీలకు షాకిస్తూ అమెరికన్లకు 10000 ఉద్యోగాలను ప్రకటించింది.

విప్రో: దేశంలో మూడో అతిపెద్ద టెక్ దిగ్గజం విప్రో కంపెనీ. పనితీరు బాగోలేదనే పేరుతో ఇప్పటికే ఈ కంపెనీ 600 నుంచి రెండు వేల మంది ఉద్యోగులను ఇంటికి పంపించేసినట్టు తెలిసింది. అంతేకాక కంపెనీలో అదనపు లేయర్లను తీసేయనుందట.

టాటా టెలిసర్వీసెస్ : టాటా గ్రూప్ కు చెందిన ఈ కంపెనీ 500 నుంచి 600 మంది ఉద్యోగులను తీసేసింది. ఈ ఉద్యోగులందరూ సేల్స్, ఇతర సంబంధిత ఫంక్షన్స్ కు చెందిన వారని కంపెనీ తెలిపింది. వీరికి సెవరెన్స్ ప్యాకేజీని కూడా కంపెనీ ఆఫర్ చేసింది. ప్రతేడాది సర్వీసుకు ఒక జీతం చొప్పున కంపెనీ ఈ ఉద్యోగులకు ఇచ్చింది.

ఎయిర్ సెల్ :ఈ ఏడాది ఫిబ్రవరిలో సెల్యులార్ సర్వీసెస్ మేజర్ ఎయిర్ సెల్ తన ఉద్యోగుల్లో 700 మందికి పింక్ స్లిప్ లు ఇచ్చింది. అంటే తమ ఉద్యోగుల్లో 10 శాతం మందిని తొలగించింది. దేశీయ టెలికమ్యునికేషన్ రంగంలో ఇదే తొలి ఉద్యోగాల కోత. దేశవ్యాప్తంగా ఎయిర్ సెల్ లో దాదాపు 8000 మంది ఉద్యోగులున్నారు.

స్నాప్ డీల్: దేశీయ ఈ-కామర్స్ దిగ్గజంగా పేరున్న స్నాప్ డీల్ కూడా మార్కెట్లో అతలాకుతలమవుతోంది. ఈ ప్రభావం ఉద్యోగులపై భారీగా పడుతోంది. ఓ వైపు విక్రయ చర్చలు జరుపుతున్న ఈ కంపెనీ, ఉద్యోగాల కోతను ఫిబ్రవరిలోనే ప్రకటించింది. అయితే కరెక్ట్ గా ఎంతమందిపై ఈ ప్రభావం పడుతుందో తెలుపలేదు. కానీ మొత్తం వర్క్ ఫోర్స్ లో 30 శాతం మందిని మాత్రం కంపెనీ బయటికి పంపేయనుందని తెలుస్తోంది. అంటే కంపెనీలో ప్రత్యక్షంగా పనిచేస్తున్న 1000 మంది ఉద్యోగులపై ఈ ప్రభావం పడనుందని సమాచారం. అంతేకాక 1000 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులపై కూడా ప్రభావం పడనుందట.

లీ ఎకో : చైనీస్ బిలీనియర్ అయిన జియా యుఎటింగ్ కంపెనీ లీఎకో కూడా 85 శాతం ఇండియా స్టాఫ్ ను తొలగించేసింది. అంతేకాక ఇద్దరు అధికారులు కంపెనీ నుంచి వైదొలిగారు.

క్రాఫ్టు విల్లా, యప్‌మీ : సంప్రదాయ వస్త్రాలను మార్కెటింగ్ చేస్తున్న క్రాఫ్టు విల్లా, ఫ్యాషన్ పోర్టల్ యప్ మీ ఈ రెండు స్టార్టప్ లు గత కొన్ని వారాలుగా ఉద్యోగులకు పింక్ స్లిప్ లు ఇచ్చాయి. క్రాఫ్టు విల్లా 100 మందికి పైగా ఉద్యోగులను తీసేయగా.. యప్‌మీ కూడా ఇటీవల క్వాలిటీ కంట్రోల్ టీమ్స్, వేర్ హౌజింగ్ లో ఉద్యోగులను తొలగిస్తున్నట్టు తెలిపింది.

భోపాల్ రైల్వే స్టేషన్లో నాప్కిన్ వెండింగ్ మెషీన్



భోపాల్: దేశంలో మొదటిసారిగా మహిళా ప్రయాణికుల సౌకర్యార్థం శానిటరీ నాప్కిన్ వెండింగ్ మెషీన్‌ను అందుబాటులో ఉంచిన స్టేషన్‌గా భోపాల్ రైల్వే స్టేషన్ నిలిచింది. ఈ వెండింగ్ మెషీన్ ద్వారా రూ. 5కే శానిటరీ ఎనాప్‌కిన్‌ను అందజేయనున్నారు. రైల్వే స్టేషన్లోని మొదటి ప్లాట్ఫాంలో 'హ్యాపీ నారి' పేరుతో జనవరి 1న రైల్వే విమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ భోపాల్ ఈ వెండింగ్ మెషీన్ను ఏర్పాటు చేసింది. ఏర్పాటు చేసిన తొమ్మిది గంటల్లోనే 600 నాప్‌కిన్‌లు అమ్ముడైనట్లు తెలుస్తోంది. ఒక్క మెషీన్లో నాప్కిన్లు ఉంటాయి. శిక్షణ పొందిన మహిళా ఉద్యోగి వీటిలో నాప్కిన్‌లను నింపుతారని రైల్వే అధికారి ఒకరు తెలిపారు. ఈ ప్రయత్నం గురించి ప్రచారం కల్పించడానికి రైళ్లలో, ప్లాట్‌ఫాం మీద ప్రచార బోర్డులు కూడా పెట్టినట్లు ఆయన చెప్పారు.

శక్తిమంతమైన పాస్‌పోర్టు కేవలం 500 మందికే



న్యూఢిల్లీ: సావరిన్ మిలిటరీ ఆర్డర్ ఆఫ్ మాల్టా ఆమోదముద్ర ఉన్న పాస్పోర్టును అతిశక్తిమంతమైన పాస్‌పోర్టు అనడంలో అతిశయోక్తి లేదేమో! ఎందుకంటే దీన్ని చూడగానే 177 దేశాలు మారుమాట్లాడకుండా తమ దేశంలో తిరగడానికి వీసా జారీ చేస్తాయి. అందుకే ఈ పాస్పోర్టును కేవలం 500 మందికే జారీ చేస్తారు. సావరిన్ మిలటరీ అనేది ఓ రోమన్ క్యాథలిక్ సంస్థ. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 120 దేశాల్లో సేవలు అందిస్తోంది. వైద్య, సామాజిక, మానవతా కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు ఈ సంస్థ అండగా ఉంటుంది. వారి కౌన్సిల్లో పనిచేసే అతికొద్దిమంది సభ్యులకు, దౌత్య కార్యకలాపాలు సాగించేవారికి (కొన్ని సార్లు అత్యవసర పరిస్థితుల్లో వారి పిల్లలకు) మాత్రమే ఈ పాస్పోర్టులు మంజూరు చేస్తారు. అయితే ఈ పాస్పోర్టు కాలపరిమితి నాలుగు సంవత్సరాలు మాత్రమే. సావరిన్ మిలటరీ సంస్థ 106 దేశాలతో అధికారికంగా దౌత్య సంబంధాలు కలిగి ఉంది. ప్రస్తుతం దీని పరిధిలో 13,500 మంది సిబ్బంది, 80,000 మంది శాశ్వత వాలంటీర్లు, 25,000మంది ఉద్యోగులు పని చేస్తున్నట్లు తెలుస్తోంది.

సూర్య
విజయవాడ
సోమవారం
15 జనవరి 2018

మీరు యుద్ధానికి కాలు దువ్వితే అణు బాంబులు వేస్తాం

- ఇండియాకు పాక్ హెచ్చరిక
- ప్రభుత్వం అనుమతిస్తే అణు దాడి చేస్తామన్న బిపిన్ రావత్

ఇస్లామాబాద్ : ఇండియాపై అణు దాడి తప్పదని కఠిన వ్యాఖ్యలు చేశారు పాక్ విదేశాంగ శాఖ మంత్రి ఖ్వాజా ముహమ్మద్ ఆసిఫ్. భారత ఆర్మీ చీఫ్ బిపిన్ రావత్ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన ఆయన, ఈ మేరకు తన ట్విట్టర్లో ఓ ట్వీట్ చేశారు. భారత ఆర్మీ చీఫ్ చాలా బాధ్యతారహితంగా మాట్లాడుతూ తమను కవ్విస్తున్నాడని ఆరోపించిన ఆయన, అణు దాడికి ఇండియా తమకు ఆహ్వానం పంపుతోందని అన్నారు. యుద్ధానికి కాలు దువ్వితే, తాము కూడా సిద్ధమేనని, భారత్‌పై తీవ్ర స్థాయిలో అణు బాంబులు వేయగల సత్తా తమకు ఉందని, ఈ విషయంలో రావత్‌కు ఏమైనా అనుమానాలు ఉంటే, అవి త్వరలోనే తీరిపోతాయని అన్నారు. కాగా, నిబంధనలకు విరుద్ధంగా పాకిస్థాన్ అణు ఆయుధాలను పెంచుకుంటూ, ఒప్పందాలను ఉల్లంఘిస్తోందని, ప్రభుత్వం అనుమతిస్తే, తాము పాక్‌పై అణు యుద్ధం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. రావత్ వ్యాఖ్యలపై పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఫైసల్ కూడా మండిపడ్డాడు. ఆయన మాటలను తేలికగా తీసుకోబోమని అన్నారు.



'పశ్చిమ'లో జోరుగా కోడి పందాలు

- వెంపలో స్వల్ప ఉద్రిక్తత
- పందాలను అడ్డుకున్న పోలీసులు
- ప్రజాప్రతినిధుల చొరవతో యథేచ్ఛగా 'సాంప్రదాయ' క్రీడలు





ఏలూరు, సూర్యబ్యూరో : పశ్చిమ గోదావరి జిల్లాలో ఆదివారం బోగి పండుగ రోజున జిల్లా వ్యాప్తంగా కోడి పందాలు జోరుగా సాగాయి. స్వల్ప ఉద్రిక్తతలు, పోలీసు, రెవెన్యూ బృందాల అటకాయింపులు మధ్య డింకీ పందాలతో ప్రారంభమై చివరకు కోడి పందాలు ముమ్మరంగా సాగాయి. జిల్లా కేంద్రమైన ఏలూరునుండి చివర ప్రాంతమైన కుక్కునూరు వరకు కోడిపందాలు జరిగాయి. ఏలూరు మండలంలోని కొమడవోలు, హనుమాన్ నగర్, పెదపాడు మండలంలోని అప్పనవీడు గ్రామంలో కోడి పందాలు యదేచ్ఛగా జరిగాయి. 144 సెక్షన్ అమలులో ఉన్నప్పటికీ కూడా ఏమ్రాత్రం నిర్వాహకులు లెక్కచేయకుండా బరుల ప్రాంతంలో గుండాట, పేకాట వంటి జూద క్రీడలు జరిగాయి. లింగపాలెం మండలంలో కూడా కోడి పందాలు జరిగాయి. కుక్కునూరు మండలంలో కూడా యధేచ్ఛగా జరిగాయి. జంగారెడ్డిగూడెం మండలంలో కూడా కోడిపందాలు జరిగాయి. ఈ విధంగా పశ్చిమ గోదావరి జిల్లాలో దాదావుగా అన్ని ప్రాంతాలలో మొదటి రోజు కోడి పందాలు జరిగి లక్షలాది రూపాయలు చేతులు మారాయి. జిల్లాలో కోడిపందాలకు ప్రసిద్ధి చెందిన భీమవరం మండలం వెంప గ్రామంలో కోడి పందాలకు భారీ ఏర్పాట్లు యధావిధిగా జరిగాయి. అయితే ఉదయం నుండి భీమవరం, మొగల్తూరు, నరసాపురం పోలీసులు, రెవెన్యూ బృందాలు వెంపలో తిష్టవేసి కోడిపందాలు జరగకుండా సాయత్రం వరకు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులతో, రెవెన్యూ అధికారులతో, గ్రామస్థులు, కోడిపందాల నిర్వాహకులు మధ్య పలుసార్లు వాగ్వాదాలు జరిగాయి. నరసాపురం డిఎస్‌పి నేతృత్వంలో పోలీసు బలగాలు మొహరించాయి. డింకీ పందాలకు మ్రాతమే అనుమతి ఉందని, కోళ్ళకు కత్తులు కట్టి పోటీలు నిర్వహించడం, పై పందాలు కాయడం చట్ట విరుద్ధమని పోలీసులు వాదించగా జిల్లా అంతటా కోడిపందాలకు అనుమతి ఇచ్చి ఇక్కడ అడ్డుకోవడం ఏమిటని నిర్వాహకులు ప్రశ్నించారు. ముహూర్తం దాటిపోతుందని నిర్వాహకులు, పందెం రాయుళ్ళు ఆందోళన చెందారు. ఈ విషయాన్ని ప్రజాప్రతినిధులకు సమాచారం ఇచ్చారు. వారు రాష్ట్ర స్థాయిలో సంప్రదింపులు జరిపినా ఫలితం లేకుండా పోయింది. తొలుత కోర్టు అనుమతి ఇచ్చిందంటూ వెంపలో నిర్వాహకులు చేసిన ప్రచారాన్ని పోలీసులు గట్టిగా తిప్పి కొట్టారు. అయితే అది ఆరంభశూరత్వమే అయింది.

సాంప్రదాయ బద్ధంగా వస్తున్న కోడి పందాలు : రఘు రామ కృష్ణంరాజు

కాగా ప్రముఖ పారిశ్రామిక వేత్త, బిజెపి నేత రఘురామ కృష్ణంరాజు వెంపలో విలేకర్లతో మాట్లాడుతూ కోడిపందాలు నిర్వహణ ఈ నాటిది కాదని, తరతరాలుగా వస్తున్న ఆచారమని అన్నారు. అయితే కోర్టు తీర్పుకు లోబడి, చట్టంపరిధిలో వ్యవహరిస్తామని కోళ్ళకు కత్తులు కట్టకుండా పందాలు నిర్వహిస్తామని అన్నారు. డింకీ పందాలు సంక్రాంతి సంస్కృతి, సాంప్రదాయాలను స్ఫురింపజేస్తాయని, సాంప్రదాయం ముసుగులో గుండాట, పేకాట, మద్యం విక్రయాలు జరగరాదని, ఇదే సిఎం చంద్రబాబు కూడా చెప్పారని అన్నారు. కబ్బాడి, వాలీబాల్ వంటి క్రీడలను అందరూ ప్రోత్సహించాలని న్యాయస్థానాల మార్గదర్శకాలను గౌరవించాలని ఆయన పేర్కొన్నారు. ఇదిలా వుండగా జిల్లాలోని కాళ్ళ, ఉండి, పాలకోడేరు, ఆకివీడులలో తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో భారీగా బరులు సిద్ధం చేశారు. చింతలపూడి, పోలవరం, గోపాలవురం, పాలకొల్లు, నిడదవోలు, నరసాపురం, ఏలూరు, దెందులూరు నియోజకవర్గాల్లో కోడిపందాలు ముమ్మరంగా జరిగాయి. సోమవారం నుండి ఈ పందాలు ఇంకా భారీగా జరిగే అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి.

సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు : ఎండుగలలో మకరసంక్రాంతి తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక వంటివని రాష్ట్ర మంత్రులు పితాని సత్యనారాయణ, కెఎస్. జవహర్, పైడికొండల మాణిక్యాలరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ కాటంనేని భాస్కర్, జడ్పి చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, ఎపంపి మాగంటి బాబు, ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్, ఎంఎ షరీఫ్, ఎమ్మెల్యే బడేటి బుజ్జి చెప్పారు. మకర సంక్రాంతి పండుగ తెలుగు ప్రజలకెంతో విశిష్టమైనదన్నారు. జిల్లా ప్రజలు సంక్రాంతిని పురస్కరించుకుని సుఖశాంతులు, భోగభాగ్యాలు, ఆయురారోగ్యాలతో అభివృద్ధిపథంలోకి రావాలని కోరుకుంటూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఏలూరు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

గెలిచిన పందెం కోడి : లింగంపాలెం మండలంలో కలరాయన్నగూడెం, సింగంగూడెంలో ఆదివారం కోడిపందాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ పందాలు రాత్రి వేళ కూడా జరగనున్నాయి. కోడి పందాలను వీక్షించడానికి గుంటూరు తదితర జిల్లాలనుండే కాక కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలనుండి కూడా హాజరై కోడిపందాలను వీక్షించారు. గుండాట, మద్యం జోరుకూడా సాగడం, పందాలకు లక్షలాది రూపాయలు చేతులు మారడం జరిగింది.

మృత్యువు అంచులను చూశారు

అంకారా (టర్కీ) : టర్కీకి చెందిన పెగాసస్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానానికి ఆదివారం పెను ప్రమాదం తప్పింది. విమానం ల్యాండింగ్ సమయంలో అదుపు తప్పి రన్ వేపై నుంచి పక్కకు వెళ్లినట్లు టర్కీ మీడియా పేర్కొంది. టర్కీ రాజధాని అంకారా నుంచి ట్రబ్‌జాన్ పట్టణానికి 162 మంది ప్రయాణికులతో విమానం బయలుదేరినట్లు తెలిపింది. ల్యాండింగ్ సమయంలో అదుపు తప్పిన విమానం కొంచెం ఉంటే సముద్రంలోకి దూసుకువెళ్లేదని తెలిపింది. సముద్రానికి కొద్ది మీటర్ల దూరంలో విమానం ఆగినట్లు చెప్పింది. ఈ ఘటనలో ప్రయాణికులకు ఎలాంటి గాయాలూ కాలేదని వెల్లడించింది. అయితే, విమానం నుంచి పెద్ద ఎత్తున పొగలు వచ్చాయని చెప్పింది. దీంతో ఫైర్ ఇంజన్లు హుటాహుటిని అక్కడికి చేరుకుని పొగను అదుపులోకి తీసుకువచ్చాయని పేర్కొంది. కాగా, విమాన ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించినట్లు ట్రబ్‌జాన్ ప్రభుత్వం వెల్లడించింది.

విదేశీ పర్యటనకు వెళ్లిన కేటీఆర్

- నేటి నుంచి 22 వరకు కొరియా, జపాన్‌లో పర్యటన
- 23 నుంచి 26 వరకు దావోస్‌లో గ్లోబల్ ఎకనామిక్ ఫోరంకు హాజరు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : తెలంగాణాలో భారీ ఎత్తున పెట్టుబ డులను ఆకర్శింపచేసేందుకు రాష్ట్ర పరిశ్రమలు, ఐటి, మున్సిపల్‌శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు విదేశీ పర్యటనకు బయలు దేరారు. గతంలో పలు దేశాల్లో రోడ్‌షోలు చేసిన మంత్రి ఈ సారి జపాన్, ఉత్తరకొరియాతో పాటు స్విట్జర్లాండ్‌లో పారిశ్రామిక వేత్తలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరనున్నారు. ఇందుకోసం ఆదివారం ఉదయం మంత్రి కేటీఆర్ విదేశీ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సులో కేటీఆర్ పాల్గొంటారు. ఇతర అంతర్జాతీయ సమావేశాలకు హాజరవుతారు. బహుళజాతి విదేశీ సంస్థల నుంచి పెట్టుబడుల సమీకరణ లక్ష్యంగా పారిశ్రామిక పార్కులు సందర్శించనున్నారు. పర్యటనలో భాగంగా దక్షిణకొరియా, జపాన్, స్విట్జర్లాండ్‌లో ఆయన పర్యటిస్తారు. ఈ నెల 15 నుంచి 22 వరకు దక్షిణకొరియా, జపాన్‌ను సందర్శించి అక్కడి పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతారు. టెక్స్‌టైల్, ఎలక్ట్రానిక్స్, ఫార్మా రంగాల్లో పెట్టుబడుల గురించి చర్చిస్తారు. 23 నుంచి 26 వరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగే గ్లోబల్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు హాజరవుతారు.

వివిధ రోడ్డు ప్రమాదాల్లో పలువురి మృతి



ఏలూరు, సూర్యబ్యూరో : పెదపాడు మండలం, కొత్తూరు గ్రామానికి చెందిన గుడిపూడి బసవరాజు అనే వ్యక్తికి చిన్నప్పటి నుండి ఫిట్స్ ఉంది. ఇతను ఏలూరులోని మోటార్ కంపెనీ షోరూంలో పనిచేస్తుంటాడు. ఆదివారం తన భార్య చర్చికి వెళ్ళిన సమయంలో ఇతనికి ఒకసారిగా ఫిట్స్ రావడంతో తన దగ్గరలో ఉన్న మందు బిళ్ళలను ఎక్కువగా వేసుకోవడంతో ఒకసారిగా అపస్మారక స్థితిలో ఉండిపోయాడు. చర్చినుండి భార్య తిరిగి రావడంతో వెంటనే ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్య చికిత్స పొందుతున్నాడు.

మోటార్ సైకిల్ ప్రమాదంలో తీవ్ర గాయాలు : స్థానిక లకివారవుపేటకు చెందిన వీరమళ్ళ ధనుంజయ అతని స్నేహితుడు బీరపోగు గంగరాజును మోటార్ సైకిల్ ఎక్కించుకుని ఏలూరు నుండి పెదవేగి వెళ్తుండగా దిబ్బగూడెం గ్రామానికి వచ్చేసరికి ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ ఢీ కొనడంతో వెనుక కూర్చొన్న గంగరాజుకి తీవ్రగాయాలయ్యాయి. దీనితో వెంటనే ఆటోలో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్య చికిత్స పొందుతున్నాడు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి : కామవరవుకోట మండలం, వడ్లపల్లి గ్రామం సమీపంలో ఏలూరునుండి జంగారెడ్డిగూడెంకు మోటార్ సైకిల్‌పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను వెనుకనుండి కారు ఢీ కొనడంతో ఇద్దరు అక్కడికక్కడే కింద పడిపోయారు అందులో ఒకరు మరణించారు. పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం తొలుత గాయపడిన వారిద్దరిని అదే కారులో వారిని ఎక్కించుకుని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఒక వ్యక్తి మృతి చెందాడు. మరొక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. మృతి చెందిన వ్యక్తి సుమారు 22 సంవత్సరాలు ఉంటాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నాయి.

అమ్మపాలెంలో పేకాట రాయళ్ళు అరెస్ట్ : పెదవేగి మండలం అమ్మపాలెంలో పేకాట ఆడుతున్న 26 మందిని పెదవేగి ఎస్ఐ కాంతి ప్రియ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 31 వేల నగదు, 5 మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేశారు.

కార్పోరేట్ వైద్య సేవల స్థాయికి ఏలూరు ఆసుపత్రి

ఎమ్మెల్సీ ఆర్.సూర్యారావు: రోగులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ సూర్యారావు ప్రజలకు కార్పోరేట్ స్థాయి వైద్య సేవలు అందించే దిశగా ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో గత మూడు సంవత్సరాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడం జరిగిందని ఎమ్మెల్సీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ రాము సూర్యారావు అన్నారు. ఆదివారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏవిఆర్ మోహన్‌తో కలిసి సూర్యారావు రోగులను పరామర్శించారు. ఆసుపత్రిలో మాతాశిశు సంరక్షణా కేంద్రాన్ని సుమారు రూ.5 కోట్లుతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తద్వారా సుఖప్రసవాలు చేయడంతో పాటు, తల్లిబిడ్డ ఆరోగ్య సంరక్షణకు తొలిరోజు నుండే మెరుగైన వైద్యాన్ని అందిస్తూ వారికి పౌష్టికాహారాన్ని కూడా ఉచితంగా అందిస్తున్నామన్నారు.

మొదటి పేజీ తరువాయి

భోగి మంటల వెలుగులతో సంక్రాంతి సంబరాలు



బావమరిది, సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ కుటుంబసభ్యులు ఆదివారం నారావారిపల్లె నుంచి తిరుమలకు బయలు దేరారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని చంద్రబాబు కుటుంబం, బాలకష్ణ కుటుంబ సభ్యులు నిన్న సాయత్రమే నారావారిపల్లికి చేరుకున్నారు. అనంతరం ఆదివారం చంద్రబాబు నివాసం వద్ద జరిగిన భోగి వేడుకల్లో పాల్గొన్నారు. కలియుగదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు చంద్రబాబునాయుడు, బాలకష్ణ కుటుంబ సభ్యులు నారావారిపల్లి నుంచి తిరుమలకు బయలుదేరారు.

మొదటి పేజీ తరువాయి

అగ్రగామిగా ఏపీ



ముఖ్యమంత్రి చేరుకున్నారు. అక్కడ అల్పాహారం స్వీకరించి తిరుపతికి వెళ్లారు.

ముడుచుకునే పైకపను ముఖ్యమంత్రికి చూపిన టిటిడి ఇఓ శ్రీవారి ఆలయంలో ధ్వజస్తంభం నుంచి పడికావలి వరకు ఏర్పాటు చేసిన ముడుచుకునే పైకపను ముఖ్యమంత్రికి టిటిడి ఇఓ అనిల్‌కుమార్ సింఘాల్ చూపారు. ఎండకు, వర్షానికి భక్తులు ఇబ్బందులు పడకుండా ఈ మేరకు ఏర్పాట్లు చేపట్టినట్టు చెప్పారు. అదే విధంగా భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు, చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న, డిఐజి ప్రభాకరరావు, అర్బన్ ఎస్‌పి అభిషేక్ మహంతి, శ్రీవారి ఆలయ డెప్యూటి ఇఓ కోదండ రామారావు, విఎస్ఓ రవీంద్రారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనింపజేసేందుకు నిరంతరం కృషి చేస్తా :

చంద్రగిరి, మేజర్‌న్యూస్ : రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనింపజేసేందుకు నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఆదివారం చంద్రగిరి మండలంలోని కాశిపెంట్ల గ్రామం వద్ద గల హెరిటేజ్‌వద్ద సంక్రాంతి సంబరాలలో భాగంగా 2017 సంవత్సరానికి గాను హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్గకు నేషనల్ ఎనర్జీ కన్‌సర్వేషన్ అవార్డ్ వచ్చిన సందర్భంగా హెరిటేజ్ సిబ్బందితో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రి మాట్లాడుతూ హెరిటేజ్ ఫుడ్స లిమిటెడ్గకు నేషనల్ ఎనర్జీ కన్‌సర్వేషన్ అవార్డ్ వచ్చినందులకు హెరిటేజ్ కుటుంబ సభ్యులను మనస్ఫూర్తిగా అభినంది స్తున్నానన్నారు. గత 25 సంవత్సరాల కన్నా మునువు నేను ఆలోచించి కుటుంబానికి ఆదాయం తీసుకొనిరావలసి ఉద్దే శంతో ఈ హెరిటేజ్ ఫుడ్స ఇండియా లిమిటెడ్గ ప్రారంభించానన్నారు. హెరిటేజ్ ఫుడ్స రైతులకు ఉపయోగపడడమే కాకుండా కొన్ని వందల మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నదని వివరించారు. ఈ హెరిటేజ్ ఫుడ్స ఈ స్థాయికి రావడం కారణం హెరిటేజ్ ఫుడ్స చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరే అన్నారు. ఈ హెరిటేజ్ ఫుడ్స ఒక రోజుకు 14 లక్షల లీటర్లు పాలు హ్యాండిల్ చేస్తున్నదని తెలిపారు. రాబోయే రోజులలో ఈ హెరిటేజ్ అభివృద్ధి బాటలో పయనిస్తుందని ఆశిస్తున్నానన్నారు. అనంతరం హెరిటేజ్ లిమిటెడ్గ వైస్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి, జనరల్ మేనేజర్ వంశీధర్, హెడ్గ ఆపరేషన్ ప్రసాద్, ప్రసంగించారు. అనంతరం ముఖ్యమంత్రి హెరిటేస్ సిబ్బందికి చెక్‌లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖమాత్యులు నారా లోకేష్, హెరిటేజ్ ఇడి నారా బ్రాహ్మణి, హెడ్గ డైరీ డివిజన్ సాంబమూర్తి, హెరిటేజ్ సిబ్బంది కాశిపెంట్ల గ్రామ మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి శ్రీవారి ఆలయంలో సుప్రభాతసేవ వున: ప్రారంభం


తిరుమల, సూర్యప్రత్యేకప్రతినిధి : పవ్రి ధనుర్మాసం ఆదివారం ముగియడంతో నేటి సోమవారం నుంచి తిరుమల శ్రీవారి ఆలయంలో సుప్రభాత సేవ వున: ప్రారంభం కానుంది. గత ఏడాది డిసెంబరు 16వ తేది ఉదయం 11.13 గంటలకు ధనుర్మాసం ప్రారంభం కావడంతో శ్రీవారి ఆలయంలో డిసెంబరు 17వ తేది నుంచి సుప్రభాతం స్థానంలో గోదా తిరుప్పావై పారాయణం కొనసాగింది. అయితే ఈ నెల 14వ తేదిన ఆదివారం నాడు ధనుర్మాస ఘడియలు పూర్తి కావడంతో ఈ నెల 15వ తేది సోమవారం నుంచి యథాప్రకారం శ్రీవారి ఆలయంలో సుప్రభాతం వున:ప్రారంభం కానుంది. భక్తులు ఈ విషయాన్ని గమనించవలసిందిగా టిటిడి ప్రకటనలో తెలిపింది.

ప్రత్యేక మిత్రుడికి స్వాగతం



విదేశాంగ శాఖ కార్యదర్శి సుబ్రమణ్యం జైశంకర్‌లు స్వాగతం పలికారు. ఇజ్రాయెల్‌లోని హైఫా సిటీ పేరుతో తీన్ మూర్తి చౌక్ ను తీన్ మూర్తీ హైఫా చౌక్ గా పేరు మార్చారు. కాగా నెతన్యాహును మోడీ గాఢాలింగనం చేసుకోవడంపై కాంగ్రెస్ తన అఫీషియల్ ట్విట్టర్లో హగ్ డిప్లొమసీ అంటూ ఓ వీడియోను పోస్ట్ చేసింది. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు భారత్ రాకతో పీఎం మోడీ నుంచి మరిన్ని హగ్‌లు చూడబోతున్నాం అంటూ ట్వీట్ చేసింది. దీనిపై బీజేపీ మండిపడింది. ఒక విదేశీ ప్రముఖుడు ఇండియాలోకి అడుగుపెట్టిన వేళ ప్రధాని మోడీపై వ్యంగ్య వ్యాఖ్యలు చేయడం ఏమిటంటూ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగింది. ఆదివారం రాత్రి నెతన్యాహు దంపతులకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. సోమవారం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో నెతన్యాహు భేటీ కానున్నారు. కాగా ప్రధాని నరేంద్ర మోడీతో పాటు గుజరాత్‌లో పర్యటించేందుకు ఈ నెల 17న వస్తున్న ఇజ్రాయల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు ఘనంగా స్వాగతం పలికేందుకు అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. మోదీ సొంతగడ్డపై ఇజ్రాయల్ ప్రధాని పర్యటించనున్నందున ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ తెలిపారు. గత ఏడాది జూలైలో మోదీ ఇజ్రాయల్‌లో పర్యటించినవుడు భారత్‌ను సందర్శించాల్సిందిగా నెతన్యాహును ఆహ్వానించారు. ఉభయ దేశాల మధ్య దౌత్య సంబంధాలు బలపడిన అనంతరం, 1992 తర్వాత ఇజ్రాయల్‌లో పర్యటించిన భారత తొలి ప్రధానిగా మోడీ రికార్డు సృష్టించారు. గుజరాత్‌లో జాతిపిత మహాత్మా గాంధీ నెలకొల్పిన సబర్మతీ ఆశ్రమాన్ని ఇరు ప్రధానులు సందర్శిస్తారని రూపానీ తెలిపారు. అహమ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి సబర్మతీ ఆశ్రమం వరకూ దాదాపు 8 కిలోమీటర్ల మేరకు జరిగే రోడ్ షోలో మోడీ, నెతన్యాహు పాల్గొంటున్నందున స్థానిక అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

బడుగులకు సంక్రాంతి ఎక్కడ?



శాతం రిజర్వేషన్లు పెట్టాలని అసెంబ్లీ చేసిన తీర్మాణం పై ముఖ్యమంత్రి నాయకత్వంలో అఖిల పక్షాన్ని డిల్లీకి తీసుకవెళ్ళి ప్రధానమంత్రితో చర్చలు జరుపాలని డిమాండ్ చేస్తున్నారు. పంచాయతీరాజ్/స్థానిక సంస్థల రిజర్వేషన్లను 34 శాతం నుంచి జనాభా ప్రకారం పెంచాలి. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. బి.సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు జనాభా ప్రకారం 25శాతం నుంచి 59 శాతంకు పెంచాలి. బి.సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ ను తొలగించాలి. ఏ వర్గాలకు లేని క్రిమిలేయర్ బి.సి.లకెందుకు? తమిళనాడు రాష్ట్ర క్రిమిలేయర్ తొలగించిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. రూ.10 వేల కోట్లతో బి.సి. సబ్-ప్లాన్ ఏర్పాటు చేయాలని, పారిశ్రామిక పాలసీలో బి.సి లకు జనాభా ప్రకారం కోటా ఇచ్చి, బి.సి పారిశ్రామిక పాలసీ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. భూములు లేని బి.సి. రైతులకు మూడు ఎకరాల భూమి ప్రభుత్వం మంజూరు చేయాలని, నామినేటెడ్ పోస్టులలో చైర్మన్లు, డైరెక్టర్లు, -ఇతర, పోస్టులలో బి.సి.లకు 59 శాతం పోస్టులు ఇచ్చే విధంగా విధాన నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అన్ని కుల సంఘాలకు-ఒక్కొక్క కుల సంఘంకు 10 ఎకరాల భూమి- 10 కోట్ల బడ్జెట్ కేటాయించాలని కోరుతున్నారు. కులాంతర వివాహాలు చేసుకొనే దంపతులకు ఇచ్చే ప్రోత్సాహక పారితోషికం 10 వేల నుంచి రెండు లక్షలకు పెంచాలని, జూనియర్ అడ్వకేట్లకిచ్చే స్టైఫండును ఒక వెయ్యి నుంచి 10 వేలకు పెంచి, అర్హులందరికీ ఇవ్వాలని కోరుతున్నారు. డబుల్ బెడ్ రూమ్ స్కీం లో బి.సి.లకు జనాభా ప్రకారం 52 శాతం కోటా ఇవ్వాలని, కమీషనర్ గా , ప్రిన్సిపాల్ సెక్రటరీ గా బి.సి కులానికి చెందిన వారినే నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్ సొసైటీ సెక్రటరీ గా .. ని నియమించాలి. బి.సి. వర్గానికి చెందిన వారినే నియమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ యంత్రాల సబ్సిడి స్కీములలో బి.సి.లకు 50 శాతం కోటా ఇవ్వాలని, కల్లుగీతా వృత్తిని గీతా కార్పోరేషన్ పరిధిలోకి తీసుకరావాలని కోరుతున్నారు. బి.సి.కార్పోరేషన్ కు ఏటా 5 వేల కోట్లు కేటాయించాలి. పరిశ్రమలు-యంత్రాలు రావడంతో కులవృత్తులు దెబ్బతిన్నాయి. కులవృత్తులను కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నారు. కార్పోరేషన్ కేటాయించిన వెయ్యి కోట్ల బడ్జెట్ వెంటనే విడుదల చేసి రుణాలు ఇవ్వాలి. రజక ఫెడరేషన్ కు 250 కోట్లు, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ కు 250 కోట్లు కేటాయించిన బడ్జెటును వెంటనే విడుదల చేయాలి. బి.సి కులవృత్తుల ఫెడరేషన్లు దాదాపు 12 ఉన్నవి. ఈ కులాల జనాభా నిష్పత్తిలో బడ్జెటుల కేటాయింపులు చేయాలి. గీత కార్పోరేషన్ కు 2 వేల కోట్ల నిధులు కేటాయించాలి. వడ్డెర, విశ్వబ్రాహ్మణ, కుమ్మర/శాలివాహన, వాల్మీకి/బోయ, దర్జీ, సగర, మేదర కార్పోరేషన్, పూసల/క్రిష్ణబలిజ, బట్రాజు ఫెడరేషన్ లకు రూ.250 కోట్ల చొప్పున కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. సంచార జాతుల ఫెడరేషన్ కు 250 కోట్లు, తదితర ఫెడరేషన్ల కు జనాభా ప్రకారం నిధులు కేటాయించాలని కోరుతున్నారు. అలాగే అరెకటిక-కటిక కులానికి ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి అన్ని ఫెడరేషన్లకు చైర్మన్-పాలక మండళ్ళను నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. కార్పోరేషన్ ద్వారా స్కీమును బట్టి రుణాలు పరిమితి పెంచాలి. మిని పరిశ్రమలు ఏర్పాటు చేసుకొనే విధంగా ఒక కోటి రూ.ల వరకు రుణం ఇచ్చే విధంగా పెంచాలి. బి.సి. కార్పోరేషన్ ద్వారా, ఫెడరేషన్ల ద్వారా ఇచ్చే రుణాలకు బ్యాంకులతో సంబంధం లేకుండా 90 శాతం సబ్సిడితో లబ్దిదారులకు మంజూరు చేయాలని కోరుతున్నారు. బి.సి.స్టడీ సర్కిల్స్ కు పూర్తి వసతులతో ప్రతి జిల్లాలో స్వంత భవనాలు నిర్మించాలి. హాస్టళ్ళు ఏర్పాటు చేయాలి. బి.సి.స్టడీ సర్కిల్స్ అన్ని పోటీ పరీక్షలకు ప్రతి జిల్లాలో అభ్యర్థుల సంఖ్య పెంచి 10 బ్యాచ్ లుగా కోచింగ్ ఇవ్వాలి. ముఖ్యంగా సివిల్స్ తో పాటు గ్రూపు-1, గ్రూపు-2, గ్రూపు-3, టీచర్ పోస్టులు, పోలీసు, యస్.ఐ., బ్యాంకింగు, పంచాయతీరాజ్ సెక్రటరి, కేంద్ర సర్వీసు ఉద్యోగాలు తదితర అన్ని పోటీ పరీక్షలకు కోచింగు ఇవ్వాలని కోరుతున్నారు. రేసిడేన్షియల్ పాటశాలలకు హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో ఉన్న మూసివేసిన ఇంజనీరింగ్ కాలేజీ భవనాలను కొనుగోలు చేయాలి. కాలేజీ హాస్టళ్ళ నిర్మాణానికి హైదరాబాద్ లో ప్రభుత్వ/ఎయిడెడ్ కాలేజీలు/పాటశాలల ప్రాంగణంలో స్థలాలు తీసుకొని స్వంత భవనాలు నిర్మించాలని బీసీలు డిమాండ్ చేస్తున్నారు.

సూర్య
హైదరాబాద్ సోమవారం
15 జనవరి 2018
7

యువత ఆదర్శంగా నిలవాలి

పెద్దాపురం,సూర్యబ్యూరో: ప్రజా సమస్యలను పరిష్కరించడంలో యువత కృషి చేయాలని తద్వారా మిగిలిన వారందరికీ ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. మండలంలోని గోరింట గ్రామంలో జేడీవీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభివృద్ధి పనులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కార్తికేయమిశ్రా ముఖ్య అతిథిగా హాజరై యువతకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రూ.6లక్షల వ్యయంతో గ్రామానికి రెండు వైపుల ఏర్పాటు చేసిన మొక్కల ప్లాంటేషన్‌ను చినరాజప్ప ప్రారంభించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలను ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. సమాజం పట్ల యువత బాధ్యత కలిగి ఉండాలని పేర్కొన్నారు.



వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

నక్కపల్లి,సూర్యబ్యూరో: నక్కపల్లి మండలం ఉపమాకలోని వెంకన్న ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రస్తుతం ఇక్కడ టీటీడీ ఆధ్వర్యంలో ధనుర్మాస వేడుకలు జరుగుతున్నాయి. ఆ మేరకు శనివారం అందులో సెలవు రోజు కావడంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యులు స్వామి వారికి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారికి పుష్పతోటలో పూజలు చేసి స్వామి వారికి పాసురవిన్నపం జరిపారు. ఆదివారం భోగి కావడంతోగో దాదేవి కల్యాణాన్ని నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు

డోలాయమానంలో బీజేపీ

- రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చేందుకు అడ్డదారులు
- వలసలను ప్రోత్సహిస్తున్నారనే అపవాదు
- తెలుగు రాష్ట్రాల్లో ఉనికి కోసం ఆరాటం
- పొత్తుల ఎత్తులు ఫలిసొచ్చేనా ?
- దేశంతో పొత్తు కొనసాగేనా ?
- టిఆర్ఎస్‌తో కలిసి పోటీచేసే అవకాశం ఉందా ?
- అదే జరిగితే ఎంఐఎం దారి ఎటు ?

2014 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్రంలోనూ రాష్ట్రాలలో చక్రం తిప్పటం ద్వారా తమకు తిరుగులేదని భావించిన బీజేపీ పరిస్థితి ప్రస్తుతం డోలాయమానంగా ఉంది. దేశంలో వేగంగా మారుతున్న రాజకీయ పరిస్థితులు అందుకు అనుకూలంగాలేవనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. బీజేపీ కన్నా గుజరాత్‌ను విజయవంతంగా నడిపించిన మోదీ వస్తే బడుగు , బలహీన వర్గాలు , మధ్య తరగతి ప్రజల బతుకుల్లో మార్పు తీసుకొని వస్తారని బావించినప్పటికి అందుకు విరుద్ధంగా పాలన ఉందనే విమర్శలు ఉన్నాయి. విదేశాల్లో ఉన్న నల్లధనం 100 రోజుల్లో తెస్తానని చెప్పినప్పటికి అది జరగలేదు. పైగా నోట్లరద్దు ,జీఎస్టీ అమలుతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. వలసలను ప్రోత్సహించటం ద్వారా వివిధ రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చినప్పటికి రోజురోజుకూ గ్రాఫ్ పడిపోతుంది. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత ఢిల్లీ, కేరళ, బీహార్, పంజాబ్ లాంటి రాష్ట్రాలలో ప్రజలు తిరస్కరించగా , మోడీసొంతరాష్ట్రం గుజరాత్‌లో బొటాబొటి ఆధిక్యంతో అధికారాన్ని నిలబెట్టుకున్నారు. గోవా, మణిపూర్ లాంటి రాష్ట్రాలలో వలసలను ప్రోత్సహించటం ద్వారా అధికారంలోకి వచ్చారనే అపవాదును మూటగట్టుకున్నారు. బీహార్‌లో బీజేపీని తిరస్కరించినప్పటికి అడ్డదారుల్లో తిరిగి నితీష్ ప్రభుత్వంలో చేరటంపై కూడా విమర్శలు ఉన్నాయి. గతంలోలా పరిస్థితులు లేవని గ్రహించిన బీజెపి ఏలాగైనా తిరిగికేంద్రంలో అధికారంలోకి రావాలని గట్టి పట్టుదలతో ఉంది. ఈసారి ఉత్తరాదిని వేరే సీట్లను దక్షిణాది రాష్ట్రాలలో వచ్చే సీట్లద్వారా పుడ్చుకోవాలని వ్యూహంతో ముందుకు పోతున్నట్లు తెలుస్తుంది. కాని అదిసాధ్యమయ్యే సూచనలు కనిపించటంలేదు. అయినప్పటికి దక్షిణాది రాష్ట్రాలలో పట్టుకోసం తీవ్రప్రయత్నం చేస్తుంది. తమిళనాడులో తనకు అనుకూలమైన ప్రభుత్వ ఏర్పాటులో ఇతోధికంగా సహకరించిన బీజేపీ నాయకత్వం,తమిళసూపర్‌స్టార్ రజనీకాంత్‌తో పార్టీ పెట్టించటం ద్వారా తమిళరాజ్యంపై కాషాయంజెండా ఎగరవేసేందుకు ఎత్తులు వేస్తుంది. ఇది ఎంతవరకు వర్కౌవుట్ అవుతుంది అనేది ప్రశ్నార్థకంగా ఉంది. తెలుగురాష్ట్రాలలో తమకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నాలు బెడిసి కోడుతున్నాయి. రాష్ట్రాలు విడిపోయిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశంతో అధికారంలో కొనసాగుతున్న బీజేపీ రేపు జరిగే ఎన్నికల్లో ఏవిధంగా ముందుకు వెళుతుందోననే అభిప్రాయాలు ఉన్నాయి. ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలు దేశం , బీజేపి కూటమి సజావుగా కొనసాగేలా లేదనే అంటున్నారు రాజకీయపరిశీలకులు. ఇక తెలంగాణలో టిఆర్‌యస్ బీజేపీ మధ్య సయోధ్య లేదు. బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా



తెలంగాణలో పర్యటించి టిఆర్‌యస్ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తుండటంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన అనుయాయులు అమిత్‌షాను టార్గెట్ చేస్తు విమర్శలు గుప్పించటం, చివరకు కేసీఆర్ సైతం అమిత్‌షాపై ఆగ్రహ వ్యక్తం చేస్తు మోడీని పొగడ్తలతో ముంచెత్తడంలాంటి సంఘటనలు ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనంగా ఉన్నాయనే విమర్శలు ఉన్నాయి. ఎన్నికల నాటికి వారు కలిసిపోయిన ఆశ్చర్య పోవల్సిన పనిలేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో 2019 ఎన్నికల్లో అదే జోరు కొనసాగిస్తుందా? లేదా? అనే సందేహాలు కలుగుతున్నాయి. కర్నాటకలో గతంలో పోగుట్టుకున్న అధికారాన్ని తిరిగి రాబట్టుకోవాలని చూస్తుంది. తెలంగాణలో ఉన్న రాజకీయసమీకరణలను మార్చటం ద్వారా వివిధ పార్టీలలో ఉన్న అసంతృప్తి వాదులను మచ్చిక చేసుకోవాలని చేస్తున్న ప్రయత్నాలు నేరవేరక పోవటంతో బీజేపీ శ్రేణులు నిరాశతో ఉన్నాయి. బీజేపీ కేంద్రనాయకత్వం తొలుత తాము వెంటనే అధికారంలోకి వచ్చేందుకు తెలంగాణ అనుకూలంగా ఉంటుందని భావించి జిల్లాలో వారి ప్లాను అమలకోసం వేటప్రారంభించింది. పూర్తికాలం పనిచేసే కార్యకర్తలను రంగంలోకి దింపి రాజకీయపరిస్థితులు బీజేపీ వైపు చూస్తున్నవారి వివరాలు సేకరించింది. ఇప్పటికే రెండుమూడు నివేధికలను కేంద్రనాయకత్వానికి పంపినట్లు సమాచారం. బీజేపీ నియమించిన యంత్రాంగం జిల్లాలోని రాజకీయపరిస్థితులు, ప్రముఖులు, ప్రజలను ఆకర్షించకలిగే వ్యక్తులు , శకులు, సంఘాల లిస్టును తయారు చేసివారికోసం ప్రయత్నాలు ప్రారంభించింది. అందులో పనికి వచ్చేవారు ఎవరి ద్వారా తమకు అనుకూలంగా మారతారు. వారి వివరాలు గోప్యంగా కేంద్ర నాయకత్వానికి తెలియజేసే పనిలో నిమగ్నమైయ్యారు. దాని ఆధారంగా ఆయా రంగాల్లో ఉన్న వ్యక్తుల పలుకుబడి రానున్న ఎన్నికల్లో వారిని ఏ విధంగా వినియోగించుకోవాలనే వైపుగా దృష్టిసారించినప్పటికి తమకు ప్రతికూలంగానే ఉండటంతో దాన్ని కాస్త పక్కన పెట్టారు.. రాష్ట్రంలో అధికారంలో ఉన్న అసంతృప్తులను తమవైపుకు తిప్పుకునేందుకు బీజేపీ చేసిన ప్రయత్నాలు సఫలమౌతాయనుకున్న వేళ గుజరాత్ ఎన్నికల ఫలితాలు రావటంతో అంత ముందుకు సాగటంలేదని తెలుస్తుంది. అంతుకు ముందు బీజేపీలోకి వెళ్లటం ద్వారా తమ రాజకీయజీవితం బాగుంటుందని బావించినప్పటికి వేచిచూచే దోరణిలో ఉన్నారు. తెలంగాణలో బీజేపీ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండటంతో రెండు తెలుగురాష్ట్రాలలో అనుసరించాల్సి వ్యూహాలపై సమాలోచనలు జరుపుతున్నారు. ఇప్పటికే తెలంగాణలో మొదలు కొంత ఆశాజనకంగా ఉన్నప్పటికి ఇప్పుడు అపరిస్థితులు అనుకూలంగా లేవనే నిర్దారణకు వచ్చారు. ఆంధ్రలో తమ నాయకత్వం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉందా? అనుకూలంగా ఉందా? అనే దానిపై తర్జనభర్జనలు జరుగుతున్నాయి. తెలుగు రాష్ట్రాలలో బిజెపిని బలమైన శక్తిగా తీర్చిదిద్దేందుకు బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా పర్యటనలు జరిపారు. కేంద్రంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సమోద్యగా ఉంటున్నప్పటికి బీజేపీ నాయకత్వం ప్రధానంగా అమిత్‌షా విమర్శలు చేయటంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రానున్న కాలంలో తెలుగు రాష్ట్రాలలో బీజేపీ వ్యూహం ఎలా ఉంటోందోననే సందేహాలు కలుగుతున్నాయి. ఆంధ్రలో చంద్రబాబు నాయకత్వంలో ఉన్న తెలుగుదేశంతో తిరిగి సయోధ్య ఉంటుందా? లేదా? అనే మీమాంస ఉంది. తెలంగాణలో మాత్రం తెలంగాణ ఏర్పడిన తరువాత ఉద్యమపార్టీగా అధికారంలోకి వచ్చిన కేసీఆర్‌పై ప్రజల్లో ఉన్న భ్రమలు రోజురోజుకు తగ్గుతున్నాయనే అంచనాకు బీజేపీ నాయకత్వం వచ్చినప్పటికి తమ పార్టీ అధికారంలోకి వచ్చేంతగా ఎదగాల్సి ఉందనే వాస్తవాన్ని గ్రహించినట్లు తెలుస్తుంది. ఈ సారి ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించటం ద్వారా 2024 నాటికి తెలంగాణతో పాటు ఆంధ్రలో తిరిగులేని శక్తిగా అవతరించాలనే యోచనలో బీజేపీ ఉంది. ఇటు కేసీఆర్ కూడా ప్రధాని మోడీని పొగుడుతూ ఆ పార్టీ అధ్యక్షుడు అమిత్‌షాను తెగడటం ద్వారా తెలివిగా వ్యవహరిస్తున్నారు. బిజెపికి రాష్ట్రంలో ఏమాత్ర ఆవకాశం ఇవ్వకొడదనే వైఖరితో టిఆర్‌యస్ ముందకు పోతుంది. అందులో భాగంగానే జీఎస్టీ , నోట్ల రద్దులాంటి అంశలపై దేశంలో అందరికంటే ముందుగానే స్పందించి శాసనసభలో వాటికి అనుకూలంగా తీర్మానాలు కూడా చేయించారు. దీంతో బిజెపి , టిఆర్‌యస్ ద్వంద్వ నీతిపై పలుఅనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కేసీఆర్ బీజేపీ విమర్శలను లెక్కచేయకుండా ముందుకు కదలు తున్నారు. రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చేందుకు తన రాజకీయచతురతతో పావులు కదుపుతున్నాడు. ఇందుకు అనుగుణంగా ప్రజాకర్షక పథకాలను ప్రవేశపెట్టి వాటిద్వారా ఓట్లుపొందాలని చూస్తున్నాడు. అయితే కేసీఆర్ వాగ్దానాలకు చేసే పనులకు పొంతన లేదని ఫలితంగా ప్రజల్లో ఆయన గ్రాఫ్ పడిపోతుందనే అభిప్రాయం ఉంది. కేసీఆర్ బలహీపపడినప్పటికి తెలంగాణలో ప్రస్తుతం పరిస్థితుల్లో అధికారంలోకి రావటం అసంభవం అనే నిర్ధారణకు బిజెపి నాయకత్వం వచ్చినట్లు తెలుస్తుంది. ఇప్పటికే కాంగ్రెస్, టిఆర్‌యస్, టిడిపిలో అసంతృప్తితో ఉన్న ముఖ్యనేతలను కలిసినట్లు విశ్వసనీయసమాచారం. వారు కూడా బీజేపీలోకి రావటానికి ఆశక్తిచూపలేదని తెలుస్తుంది. బిజేపీలో కూడా అసంతృప్తులు పొడచూపటం ఆపార్టీకి మైనస్‌గా మారింది. తెలుగుదేశం నుంచి బయటకు వచ్చిన నాగం జనార్ధన్‌రెడ్డి కొంతకాలం దూరంగా ఉండి బిజెపిలో చేరారు. కాని ఆయన అందులో ఇమడలేక పోతున్నారనే వార్తలు వస్తున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయపరిణామాలను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్రనాయకత్వం బిజెపి శ్రేణులను అప్రమత్తం చేసినప్పటికి బీజేపీ రాష్ట్రంలో అధికారంలో రాదనే నిర్ధారణకు వచ్చిన కొందరు నేతలు సర్దుకుంటున్నట్లు సమాచారం. తెలుగురాష్ట్రాలతో పాటు , దక్షణాదినాదిన బీజేపీ డోలాయమాన పరిస్థితుల్లో ఉంది.

'యువత చదువుతో పాటు క్రీడలలో రాణించాలి'



సూర్యాపేట, మేజర్‌న్యూస్: నేటి యువత చదువుతో పాటు క్రీడలలో రాణించి, సూర్యాపేట పట్టణాన్ని దేశంలోనే ప్రథమంగా నిలుపాలని విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి జి. జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి తల్లిగారైన గుంటకండ్ల సావిత్రమ్మ మెమోరియల్ ట్రస్టు ఆద్వర్యంలో పట్టణంలోని 3, 8,14, 29 వార్డులలో యువకులకు క్రీడ సామాగ్రితో కూడిన కిట్‌లను అందజేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మాసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని, క్రీడ ద్వారా జ్ఞాపకశక్తి పెంపొంది చదువులో సైతం రాణిస్తారని అన్నారు. రాష్టం ఏర్పడిన మూడున్నర సంవత్సరాలలో క్రీడలకు ప్రభుత్వం అధిక నిధులు కేటాయించిందన్నారు. యస్ పౌండేషన్‌ద్వారా ఉమ్మడి జిల్లాలోని అన్ని గ్రామాలకు క్రీడ కిట్‌లు పంపిణి చేశామన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక, కౌన్సిలర్లు వెలుగు సంతోషివెంకన్న, రంగినేని ఉమాలక్ష్మన్‌రావు, గోగుల రమేష్, షాహిన్‌బేగంఅంజద్‌అలీ, నిమ్మల వెంకన్న, జ్యోతికరుణాకర్, కోఆప్షన్ సభ్యులు పెద్దపంగు స్వరూపారాణిశశికాంత్, ముస్లింమైనార్టీ నాయకులు జానిభాయ్, గోదాల రంగారెడ్డి, గండూరి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో కలిసి సంక్రాంతి సంబరాలలో సినీ నటి మంచులక్ష్మీ

హైదరాబాద్,సూర్యబ్యూరో: 'సినీ నటి మంచు లక్ష్మి పలు పాఠశాల విద్యార్థులతో కలిసి సంక్రాంతి సంబరాలను జరుపుకొన్నారు. విద్యార్థులను తన ఇంటికి ఆహ్వానించి, భోజనం పెట్టారు. అంతే కాదు వారి కోసం ప్రత్యేకంగా దుస్తులు కుట్టించి చేయించి ఇచ్చారు. ఈ విషయాన్ని మంచులక్ష్మి ఫేస్‌బుక్ వేదికగా తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. తనకు ఇష్టమైన వారితో పండుగను జరుపుకోవడం కంటే ఆనందం ఇంకేముందన్నారు.సంక్రాంతి సందర్భంగా టీచ్ ఫర్ ఛేంజ్ సహకారంతో 50 పాఠశాలల్లో చదువుపరంగా చక్కగా రాణిస్తున్న విద్యార్థుల్ని ఇంటికి ఆహ్వానించాను. వారందరికీ డిజైనర్ దుస్తులు పంపిణీ చేశాను. వారికి భోజనం వడ్డించడం, బంగారు భవిష్యత్తుకు విద్య ఎంత అవసరమో చెప్పడం చాలా ఆనందంగా అనిపించింది.



నా ఆపిల్ (మంచు లక్ష్మి కుమార్తె) కూడా వారికి చేయించిన రకం దుస్తులే ధరించి ఈ వేడుకలో పాల్గొంది. ఇతరులకు తోడ్పడటంలో ఉన్న ఆనందాన్ని మాటల్లో వర్ణించలేం అని ఆమె పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి దిగిన ఫొటోలను పంచుకున్నారు.

అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేస్తాం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్: వచ్చే సంక్రాంతి నాటికి టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తాండూర్‌లోని ఆయన నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సీఎం కేసీఆర్ ప్రతి ఇంటికి త్రాగునీటి అందించాలనే లక్ష్యంగా ప్రారంభించిన మిషన్ భగీరథ కార్యక్రమం ఈ ఏడాది లోపు పూర్తి అవుతుందన్నారు.అంతే కాకుండా తాండూర్ బై పాస్ రోడ్లు,వికారాబాద్ రోడ్డు పనులను 6 నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. తాండూర్ ప్రాంత అభివృద్ధి కోసం రూ.50 కోట్ల నిధులు తీసుకువస్తానన్నారు.వికారాబాద్ జిల్లా అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి అత్యధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని తెలిపారు.జిల్లా అభివృద్ధి కోసం అన్ని పార్టీల నాయకులు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు రవూఫ్,నాయకులు న ర్సింలు,అమిత్,తదితరులున్నారు.

వీరశైవ విద్యార్థుల అభ్యున్నతికి కృషి

రాష్ట్ర అధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డి

గుంతకల్లు,సూర్యప్రతినిధి: వీరశైవ విద్యార్థుల అభ్యున్నతికి వీరశైవ సంఘం అవసరమైన నిర్ణయాలు తీసుకొని తోడ్పాటు ఇస్తుందని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాపు రామచంద్రరెడ్డి పేర్కొన్నారు. శనివారం సూర్యప్రతినిధితో ఆయన మాట్లాడుతూ నిరుపేదలైన విద్యార్థులు ఉన్నత చదువులు చదవడానికి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వారికి సంఘం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తే చదువులు కుంటుపడకుండా ఉన్నత స్థానాల్లో స్థిరపడతారన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ఉన్న పదో తరగతి, ఇంటర్‌లో 90 శాతానికి మించి మార్కులను సాధించిన వారికి జనవరి 21న ప్రతిభా పుస్కారాలను అందజేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమమాన్ని గుంతకల్లులోని జగద్గురు మఠంలో నిర్వహిస్తామని చెప్పారు. అర్హత ఉన్నవారు దరఖాస్తులను అందజేయాలని ఆయన కోరారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు పాల్గొన్న బొగ్గు రమణమూర్తి

నర్సన్నపేట,సూర్యబ్యూరో: శ్రీకాకుళం జిల్లా నర్సన్నపేటలో సంక్రాంతి వేడుకలను ఎమ్మెల్యే బొగ్గు రమణమూర్తి ప్రారంభించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి భారీ ప్రదర్శన నిర్వహించారు. ఎడ్లబండిపై ఎమ్మెల్యే ఈ వూరేగింపులో పాల్గొనగా వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు అనుసరించాయి. సందడిగా సాగిన ఈ ర్యాలీ అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పలువురికి జన్మభూమి ప్రశంసాపత్రాలు, అవార్డులు అందజేశారు

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

ఏపీయూఎస్ రాష్ట్ర నాయకులడు బాలా నాయుడు

కడప ,సూర్యబ్యూరో: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా అన్ని విధాలా మరింత పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఏపీయూఎస్ రాష్ట్ర నాయకుడు బాలా నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యబ్యూరోతో మాట్లాడుతూ బాలా నాయుడు మాట్లాడుతూ..



1990–94 మధ్య కాలంలో పనిచేసిన స్పెషల్ టీచర్ల సర్వీసు కాలాన్ని ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీంకు, పింఛను లబ్ధికి వర్తింపజేయాలన్నారు. స్పెషల్ టీచర్ల సర్వీసు కాలానికి నోషనల్ ఇంక్రి మెంట్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హెల్త్‌కార్డులను పూర్తిస్థాయిలో అన్ని వైద్యశాలల్లో అమలయ్యేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. మెడికల్ రీఎంబర్స్‌మెంట్ సౌకర్యాన్ని పొడిగించాలన్నారు. రాష్ట్ర సహాధ్యక్షుడు రామమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. పది నెలల పీఆర్సీ బకాయిలను, రెండు విడతల డీఏలు మంజూరు చేయాలని తెలిపారు. రాష్ట్ర నాయకుడు వెంకట్రా మిరెడ్డి మాట్లాడుతూ.. నారదారెడ్డి కమిషన్, చక్రపాణి కమిషన్లు ఇచ్చిన సూచనలను పాటించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలన్నారు. విద్యా వ్యాపా రాన్ని అరికట్టి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఘనంగా శ్రీగోదా కల్యాణం



సూర్యాపేటటౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం శ్రీగోదా కళ్యాణాన్ని అంగరంగా వైభోపేతంగా ఘనంగా నిర్వహించారు. ఈకళ్యాణానికి రాష్ట్ర విద్యుత్, ఎస్సీఅభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్‌రెడ్డి సునీత దంపతులు కళ్యాణానికి ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించి కళ్యాణంలొ పాల్గొన్నారు. దేవాలయ అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యుల ఆద్వర్యంలో దేవాలయ పశ్చిమ భాగమున ప్రత్యేకంగా అలంకరించిన మండపం నందు స్వామివారి అమ్మవార్ల కళ్యాణాని మంగళ్యా ధారణ, ముత్యాల తలంబ్రాలతో నిర్వహించారు.

ఈకళ్యాణంలో సుమారు 600 మంది దంపతులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాని తిలకించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగుకుండ కమిటి వారు ప్రత్యేక ఏర్పాటు చేశారు. పట్టణానికి చెందిన సూర్య సిస్టర్స్ ఆలపించిన భక్తి గీతాలు భక్తులను మంత్రముగ్దులను చేశాయి. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వ హించారు. ఈకార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణ అధికారి సిహెచ్ వెంకట్ నారాయణ, చైర్మన్ గవ్వ వనజ, ధర్మకర్తలు గజ్జల రవీందర్, ఎల్గూరి రాంబాబు గౌడ్, తప్పెట్ల వసంతశ్రీరాములు, రంగినేని మాదవరావు, గునగంటి వెంకటే శ్వర్లుగౌడ్, మిర్యాల రమేష్, కౌన్సిలర్లు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భోగభాగ్యాల భోగి పండగ

సూర్యాపేటటౌన్,మేజర్‌న్యూస్: సంక్రాంతి పండగలో మొదటి రోజైన భోగి పండగను జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని పలు వార్డులో తెల్లవారుజామున భోగిమంటలతో యువత ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. మహిళలు తమ ఇంటిముందు కళ్లాపు చల్లి రంగురంగుల ముగ్గులు వేసి ఆవు పేడతో బొమ్మేమ్మలు తయారుచేసి ఇంటిముందు ముగ్గులలో ఆలకరించారు. నూతన వస్త్రాలు ధరించి కొత్తకుండలో పులగం వండి ఆరగించారు. చిన్నారులకు భోగిపండ్లుపోచారు. బోమ్మల కొలువులు, అయ్యగారికి, అమ్మవారికి దండంపెట్టే దూడూబసవన్నల విన్యాసాలు కొత్త అల్లుళ్ళు, కొంటే మరదళ్లు, పిండి వంటల గుమగుమలు పిల్లల కేరింతల మధ్య రెపరెపలాడే గాలి పటాలతో సరదాలు సందడి సంచరించుకుంది.

2వ వార్డు, జీషాపింగ్ మాల్ ఆద్వర్యంలో... స్థానిక విద్యానగర్ చౌరస్తా వద్ద గండూరి పావనికృపాకర్, ఆద్వర్యంలో భోగిమంటలు నిర్వహించి, వార్డులో వున్న చిన్నారులకు పతంగిలు ఉచితంగా పంపిణి చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భోగి మంటలలో పాటలు పాడుతూ నృత్యాలు చేశారు.

భానుపురి భాగ్యలక్ష్మి డైమండ్ స్టార్‌క్లబ్ ఆద్వర్యలో... స్థానిక యంజిరోడ్డులో భోగి మంటలు వేసి మహిళలు, యువకులు కేరింతలతో డ్యాన్సులు చే స్తు సంబరాలు నిర్వహించారు. స్థానిక సద్దుల చెరువు వద్ద వివిధ రంగుల పతంగులు ఎగురవేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ జిల్లా నాయ



కులు గండూరి ప్రకాష్ పాల్గొని పతంగుల ఆటలో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు యువకులకు పతంగులు పంపిణి చేశారు.

ఈకార్యక్రమంలో శింగిరికొండ రవీందర్, తోట శ్యాంప్రసాద్, గుండా శ్రీదేవి, రాచర్ల కమలాకర్, చల్లా లక్ష్మికాంత్, పబ్బతి వేణుమాదవ్, మనసాని నాగేశ్వర్‌రావు, మొరిశెట్టి కోటేశ్వర్‌రావు, నరేంద్రుణి శ్రీధర్, పోతుగంటి మల్లీకార్జున్ తదితరులు పాల్గొన్నారు.

రైతులతో ముఖాముఖి

రాష్ట్ర జెఏసీ చైర్మన్ కోదండరామ్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్:రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి,కౌలు దారులను ఆదుకోవాలని రాష్ట్ర జెఏసీ చైర్మెన్ కోదండరామ్ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.ఆదివారం వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలోని గోక ఫసల్వాద్ గ్రామంలో టిజెఏసీ ఆధ్వర్యంలో రైతు అధ్యయన యాత్రలో భాగంగా కోదండరామ్ పాల్గొని,రైతులతో ముఖాముఖీ నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... .రైతాంగాన్ని కాపాడుకోవడంతోనే వారికి భరోసా కల్పించిన వారం అవుతామన్నారు.ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి వారిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అదే విధంగా కౌలు రైతులను కూడా ఆదుకోవాలన్నారు.అదే విధంగా వికారాబాద్ జిల్లాలోని తాండూర్,కొడంగల్ ప్రాంతాల్లో



రైతులు కంది పంటను ఎక్కువగా సాగు చేస్తారని వారి కోసం కంది బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అదే విధంగా రైతులకు బ్యాంకర్లు సకాలంలో రుణాలు అందించాలన్నారు. రైతుల సమస్యల పై జెఏసీ తరుపున పోరాటం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టిజెఏసి నియోజకవర్గ అధ్యక్షులు కిష్టప్ప, రెడ్డి శ్రీనివాస్,కన్వీనర్ గోపాల్,కో–ఆర్డినే టర్ ప్రవీన్,బీప్రవాజ్,విజయ్ుకువార్, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ, ఉద్యాన వర్సిటీల విలీనం దిశగా అడుగులు?

- విలీనాన్ని వ్యతిరేకిస్తున్న ఉద్యాన వర్సిటీ అధికారులు
- గవర్నర్‌ను కలసి విన్నవించుకోవాలని యోచన
- సుముఖంగా ఉన్న వ్యవసాయ వర్సిటీ అధికారులు
- విలీనానికి ఓకేనంటున్న ఐకార్ డైరెక్టర్ జనరల్

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయాన్ని విలీనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈమేరకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని ఉద్యాన వర్సిటీ వర్గాలంటున్నాయి. రెండింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చే అంశంపై ముఖ్యమంత్రి కేసీఆర్‌తో చర్చిస్తానని ఇటీవల గవర్నర్ నరసింహన్ వ్యాఖ్యానించిన నేపథ్యంలో, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయాల విలీనం తప్పదన్న భావన వ్యక్తమవుతోంది. వాటి విలీనంతో రైతులకు మరింత మేలు జరుగుతుందని ఇటీవల హైదరాబాద్‌లో భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐకార్) డైరెక్టర్ జనరల్ త్రిలోచనా మహాపాత్ర పేర్కొనడం విలీనానికి మరింత బలాన్ని చేకూర్చినట్లయింది. అయితే విలీనాన్ని ఉద్యాన వర్సిటీ వర్గాలు తీవ్రంగా వ్యతిరేకిస్తుండగా, వ్యవసాయ వర్సిటీ వర్గాలు ఆహ్వానిస్తున్నాయి. రెండింటినీ కలిపితే ఉద్యాన పరిశోధనలకు బ్రేక్ పడుతుందని ఉద్యానవర్సిటీ వర్గాలు చెబుతున్నాయి. విలీనం ఆలోచనను విరమించుకోవాలని కోరుతూ ఉద్యాన వర్సిటీ



అధికారులు, వర్సిటీ వైస్‌చాన్స్‌లర్‌గా ఉన్న వ్యవసాయ కార్యదర్శి సి.పార్థ సారథి నేతృత్వంలో గవర్నర్‌ను కలవాలని నిర్ణయించినట్లు ఉద్యాన వర్సిటీ అధికారులు నిర్ణయించారు. ఉద్యాన వర్సిటీని విలీనం చేశాక వ్యవసాయ శాఖ లో ఉద్యాన శాఖను కూడా కలిపే అవకాశాలున్నాయన్న ఆందోళనలు ఉద్యోగు ల్లో వ్యక్తమవుతున్నాయి.

ఆ రెండు శాఖలను విలీనం చేయాలని గతేడాదే ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నించినా ఉద్యోగుల నుంచి వ్యతిరేకత రావడంతో వెనక్కు తగ్గింది. రైతులు వ్యవసాయ పంటలతో పాటు ఉద్యాన పంటలు సాగు చేస్తారన్నది జగమెరిగిన సత్యమే. అనుబంధంగా పశు పోషణ కూడా చేపడుతుంటారు. అయితే రైతులు మూడు అవసరాలకు మూడు వర్సిటీలకు వెళ్లడం కష్టమన్న చర్చ సర్వత్రా కొనసాగుతోంది. దీంతో వ్యవసాయ, ఉద్యాన, పశు విశ్వవిద్యాలయాలు వేర్వేరుగా ఉండటం కన్నా ఒకే గొడుగు కిందకు తీసుకువస్తే మంచిదన్న అన్న వాదనలు వినిపిస్తున్నాయి. అయితే వ్యవసాయ, ఉద్యాన వర్సిటీలు ఐకార్ పరిధిలోకి వస్తాయని, పశు విశ్వవిద్యాలయం మాత్రం వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (వీసీఐ) పరిధిలో ఉంటుందని అధికారులు చెబుతున్నారు.ఈ మూడింటినీ కలపడం కష్టమైన పనని, ఐకార్ పరిధిలో ఉన్న వ్యవసాయ, ఉద్యాన వర్సిటీలను విలీనం చేయాలన్న నిర్ణయానికి ప్రభుత్వం వచ్చినట్లు తెలుస్తోంది. వ్యవసాయ, ఉద్యానవర్సిటీలను విలీనం చేయకపోతే నిధులు విడుదల చేయబోమని కూడా ఓ సందర్భంలో ఐకార్ హెచ్చరించినట్లు ఉద్యాన వర్సిటీ వర్గాలు చెబుతున్నాయి.

ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయ విశ్వవిద్యాల యంలో భాగంగానే ఉద్యాన విభాగం ఉండేదని, అయితే వ్యవసాయ, ఉద్యాన రంగాలు ప్రత్యేకంగా ఉంటే పరిశోధనలు మరింత ఊపందుకుంటాయని ఎనిమిది ఏళ్ల కింద అప్పటి ప్రభుత్వం రెండు వర్సిటీలను వేరు చేసిందని అధికా రులు చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా రెండు వర్సిటీలను వేర్వేరుగా ఏర్పాటు చేశారని కానీ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి వైస్‌చాన్స్‌లర్‌ను నియమించిన ప్రభుత్వం ఉద్యాన వర్సిటీని మాత్రం పట్టించుకోలేదంటున్నారు. వ్యవసాయశాఖ కార్యదర్శినే ఉద్యాన వర్సిటీ వీసీగా కొనసాగిస్తోందన్నారు.

సూర్య
హైదరాబాద్
సోమవారం
15 జనవరి 2018
8

డోకిపర్రులో సోలార్‌తో నడిచే మంచినీటి పథకం ప్రారంభం

విజయవాడ, సూర్య బ్యూరో : గ్రామస్తులు సంపూర్ణ సహకారం అందిస్తే డోకిపర్రు గ్రామాన్ని దేశంలోనే నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతామని మేఘా ఇంజనీరింగ్ అండ్గ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్గ (ఎంఈఐఎల్) అధిపతులు పీపీ రెడ్డి, పీవీ కృష్ణారెడ్డి ప్రకటించారు. ఆదివారం కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు గ్రామంలో పామిరెడ్డి కృష్ణారెడ్డి, భద్రమ్మల స్మారకార్థం ఎంఈఐఎల్ నాలుగు కోట్లు వెచ్చించి నిర్మించిన తెలుగు రాష్ట్రాల్లో సౌర విద్యుత్‌తో నడిచే తొలి సురక్షిత మంచినీటి పథకాన్ని సంస్థ ఛైర్మన్, ఎండీ పీపీ రెడ్డి, పీవీ కృష్ణారెడ్డి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో వీరిద్దరూ మాట్లాడుతూ పుట్టిన ఊరిపై ఉన్న మమకారంతో తాము ఇవన్నీ చేస్తున్నామని అన్నారు. పెద్ద పెద్ద పట్టణాలు, నగరాలకు మాత్రమే పరిమితమైన ర్యాపిడ్గ ఫిల్టర్ బెడ్ సౌకర్యాన్ని డోకిపర్రులో ఏర్పాటు చేశామన్నారు.

గ్రామంలో తాము చదువుకున్న పాఠశాలలను అభివృద్ధి చేస్తామని, స్థానికంగా ఉన్న సన్న, చిన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించేందుకు అనువుగా జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామస్తులు వీరిరువురితో పాటు గ్రామ మాజీ సర్పంచ్ పి.వీరారెడ్డిని ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో రమారెడ్డి, సుధారాణి, నాగేశ్వరరెడ్డి, క్షీరసాగరరెడ్డి, గ్రామ సర్పంచ్ జోగి వెంకటేశ్వరరావు, ఎమ్మార్వో స్వర్ణకుమారి, పంచాయితీ కార్యదర్శి రమణ, రామిరెడ్డి, శివప్రసాద్, పూర్ణ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.







ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదివారం తిరుపతేశుని దర్శించుకున్నప్పటి చిత్రావళి

పాదయాత్రపై వైసీపీ నేతల ఆశలు

- 2004 నాటి పరిస్థితులు పునరావృతమవుతాయన్న ధీమా
- సీమలో పాదయాత్ర విజయంతో పార్టీ శ్రేణుల్లో ఆనందం
- జనాఆదరణ రోజురోజుకు పెరుగుతోందన్న భావన
- జగన్ పాదయాత్ర చేస్తే ఇక అధికారం ఖాయమన్న ధీమా
- వచ్చే ఎన్నికల్లో దివంగత నేత వై.ఎస్.లా జగన్‌ను ప్రజలు ఆదరిస్తారన్న యోచన
- జగన్‌కు పాదయాత్రను విజయవంతం చేసే పనిలో పార్టీ నేతల నిమగ్నం
- జన ఆదరణయే తమ పార్టీకి శ్రీరామ రక్ష అన్న భావన



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఓదార్పుయాత్రలతో అంకురించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు జగన్ పాదయాత్రతో అధికారంలోకి రావడం ఖాయమన్న భావనను ఆ పార్టీ శ్రేణులు వ్యక్తంచేస్తున్నారు. జగన్ పాదయాత్ర చేస్తే మాత్రం 2004 నాటి పరిస్థితులు పునరావృతమవుతాయని, వైసీపీ అధికారంలోకి రావడం ఖాయమన్న ధీమాతో ఆ పార్టీ నేతలు ఉన్నారు. రాయలసీమలో సాగుతున్న ప్రజా సంకల్పయాత్రకు భారీగా జనం తరలిరావడం, జనం నుంచి పెద్ద ఎత్తున్న స్పందన రావడంతో ఆ పార్టీ నేతల్లో నూతనోత్సాహం నెలకొంటోంది. 2014 సాధరణ ఎన్నికల్లో రాయలసీమలో వైసీపీ ప్రభంజనం కొనసాగినా అనంతపురంజిల్లాలో మాత్రం టీడీపీ మెజార్టీ సీట్లు సాధించుకొంది. అక్కడ కేవలం రెండు ఎమ్మెల్యే సీట్లతో వైసీపీ ఆ జిల్లాలో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అంతేకాకుండా ఆ గెలిచిన సీట్లు కూడా కదిరి, ఉరవకొండ మాత్రమే. ధర్మవరం ప్రస్తుతం టీడీపీ సీటుగా ఉంది. టీడీపీ చేతిలో ఉన్న ధర్మవరం నియోజకవర్గంలో జరిగిన చేనేత సభకు ప్రజలు తండోపతండాలుగా కదిలొచ్చారు. జగన్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారంటే పరిస్థితి ఏమిటో అర్థమవుతుందని, అదే విధంగా చిత్తూరుజిల్లాలో పర్యటిస్తున్న జగన్‌కు అంతే ఆదరణ లభిస్తోందని, వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వైసీపీ నేతలు ధీమాను వ్యక్తంచేస్తున్నారు. 2004 ఎన్నికలకు ముందు వై.ఎస్.రాజశేఖరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుధీర్ఘపాదయాత్ర చేశారు. దీంతో 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సీట్లను హస్తగతం చేసుకొంది. ఇప్పుడు విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 13జిల్లాలులో మూడు వేల కిలోమీటర్ల వై.ఎస్.జగన్ పాదయాత్ర చేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 23 జిల్లాలలో మొత్తంగా నాడు వై.ఎస్.రాజశేఖరరెడ్డి చేసిన పాదయాత్ర మూడు వేల కిలోమీటర్ల లోపే ఉంది. కానీ జగన్ కేవలం 13 జిల్లాలలో మూడువేల కిలోమీటర్ల పాదయాత్ర చేయనున్నారు. ఇదే తమ పార్టీకి ప్లస్ అవుతుందని, దివంగత వై.ఎస్.కంటే మరింత ఎక్కువగా ప్రజల్లోకి జగన్ వెళ్లే అవకాశం వచ్చిందని ఆ పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి.

జనంలోకి విస్తృతంగా పార్టీ నేతలు...?

వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా జగన్ పాదయాత్రకు శ్రీకారం చుడుతున్న విషయం తెలిసిందే. కడపజిల్లా ఇడుపులపాయ నుంచి వై.ఎస్.జగన్ పాదయాత్రను ప్రారంభించనున్నారు. ఆ జిల్లా పాదయాత్ర పూర్తయ్యాక ఇతర జిల్లాలకు ఇలా పదమూడు జిల్లాలలో ఆయన పర్యటించనున్నారు. జగన్ పాదయాత్ర తమ తమ జిల్లాలకు వచ్చేలోపు వైసీపీ శ్రేణులు జనంలోకి విస్తృతంగా వెళ్లేలా పలు కార్యక్రమాలను ఆ పార్టీ నాయకత్వం రూపొందించింది. టీడీపీ ప్రభుత్వ వైఫల్యాలు, ఎన్నికల మ్యానిఫెస్టో అమలు కాని అంశాలు, మంత్రులు, ఎంపీల అవినీతి, వైసీపీ ప్రకటించిన నవరత్నాల పథకాలు వంటి వాటిపై విస్తృతంగా జనంలోకి వైసీపీ శ్రేణులు తీసుకెళ్లనున్నారు. ఈ కార్యక్రమాలన్నీ జగన్ తమ జిల్లాలకు పాదయాత్ర ద్వారా రాకముందే పూర్తిచేయాలని తమ నేతలకు వైసీపీ నాయకత్వం ఆదేశాలు జారీచేసింది. ఇలా జగన్ పాదయాత్రకు ప్రజల బ్రహ్మరథం పట్టేలా పార్టీ శ్రేణులకు కార్యక్రమాలను అప్పగించింది.

సీమలో పాదయాత్రకు స్పందన అమోఘం...?

నంద్యాల ఉప ఎన్నికల్లో తన ఓటమికి వందకారణాలున్నాయని వైసీపీ నాయకత్వం భావిస్తోంది. స్థానిక కారణాలు, ప్రభుత్వ అభివృద్ధి పథకాలపై హామీలు, భూమా మరణం సానుభూతి ఇలా అని పనిచేశాయని ఆ పార్టీ భావన. నిజంగా వైసీపీకి ప్రజల్లో ఆదరణ తగ్గిపోతే ధర్మవరంసభకు అంతగా జన వచ్చేవారు కాదని రాజకీయ వర్గాలు సైతం పేర్కొంటున్నాయి. అది కూడా టీడీపీకి పరిటాల హయాంనుంచి కంచుకోటగా ఉన్న అనంతపురంజిల్లాలో వై.ఎస్.జగన్‌కు ప్రజలు ఈ తరహా బ్రహ్మరథం పట్టడం కొంత ఆలోచించాల్సిన విషయమేనని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇదే విషయాన్ని వైసీపీ సీనియర్ నేతలు సైతం ప్రస్తావిస్తున్నారు. తమ పార్టీకి గతంలోకంటే జనం ఆదరణ పెరుగుతోంది అని చెప్పడానికి టీడీపీ కంచుకోట అయిన అనంతపురంజిల్లాలోని ధర్మవరంలో తమ నేతకు అక్కడి ప్రజలు బ్రహ్మరథం పట్టడమే నిదర్శనంగా చెప్పవచ్చని పేర్కొంటున్నారు. అంతేకాకుండా చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరులోనూ జగన్ పాదయాత్రకు అంతే స్పందన వస్తుందని ఆ పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

భోగి సంబరాల్లో పాల్గొన్న మంత్రి శిద్ధా కుటుంభ సభ్యులు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలో భోగి సంబరాలు అంబరాన్ని అంటాయి. పండుగ విశిష్టతను గుర్తు చేస్తూ ఆదివారం వేకువ జామునుంచే భోగి పంటలు వేశారు. రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు కుటుంబం భోగి సంబరాల్లో పాల్గొన్నారు. భోగి పంటలు వేసి సంబరాలు చేసుకున్నారు.

మంత్రి శిద్ధా రాఘవరావుతో పాటు ఆయన సతీమణి లక్ష్మీ పద్మావతి, ఆయన తనయుడు శిద్ధా సుధీర్ కుమార్, లక్ష్మీ సృతి, కుమార్తె వెంటక సునీత, అల్లుడు ఫణి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శిద్ధా మాట్లాడుతూ భోగి పండుగ అందరి జీవితాల్లో భోగ భాగ్యాలు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

తాడిపత్రిలో పందుల పందేలు

పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి



తాడి పత్రి, సూర్యబ్యూరో: సంక్రాంతి అంటే మనకు ముందుగా గుర్తకొచ్చేది కోడిపందాలే. గోదావరి జిల్లాలో జోరుగా సాగే ఈ పందేలను చూసేందుకు ఇతర ప్రాంతాల నుంచి పెద్దయెత్తున ప్రజలు తరలివస్తుంటారు. రూ.లక్షలో బెట్టింగ్ సాగుతుంది. అయితే అనంతపురం జిల్లా తాడిపత్రిలో వినూత్నంగా పందుల పోటీలు నిర్వహించారు. మహబూబ్ నగర్, గద్వాల్, హిందూపురం, కళ్యాణదుర్గం, కడప, బేతంచెర్ల, తదితర ప్రాంతాల నుంచి దాదావు 40 మంది పందెం కోసం వరాహాలను తీసుకుని వచ్చారు. ఈ పోటీల్లో రెండు వరాహాలు దాదాపు అరగంటకు పైగా హోరాహోరీగా తలపడతాయి.

ఇలా అన్ని పందుల మధ్య పోటీ అయిపోయాక విజేతగా నిలిచిన పంది యజమానికి నగదు బహుమతి అందజేస్తారు. ఈ పోటీలను చూడటానికి పట్టణ ప్రజలతో పాటు దూర ప్రాంతాల నుండి కూడా ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.జేసీ ఫ్యామిలీ ఆధ్వర్యంలో తాడిపత్రి పట్టణంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలో ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు.

ఫోటోగ్రాఫర్లకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి

ఆంధ్రప్రదేశ్ ఫొటో ట్రేడ్ యూనియన్ నేతలు



విజయవాడ, సూర్య బ్యూరో : ఒక రాష్ట్రానికి ప్రాతినిథ్యం వహిస్తున్న మంత్రి అని కూడా చూడకుండా మంత్రి మాణిక్యాలరావును 'అఫ్టాల్ ఫొటోగ్రాఫర్లు' అని సంబోధిస్తూ ఫొటోగ్రాఫర్ల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేసిన తాడేపల్లిగూడెం మున్సిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు ఫొటోగ్రాఫర్ లకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆంధ్రప్రదేశ్ ఫొటో ట్రేడ్గ యూని యన్ నేతలు డిమాండ్గ చేశారు. ఆదివారం నగరంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ట్రేడ్గ యూనియన్ అధ్యక్షులు మాదల రమేష్ మాట్లాడుతూ ఇద్దరు రాజకీయ నాయకుల మధ్య వచ్చిన వాగ్వాదంలో ఫొటోగ్రాఫర్లను తీసుకొచ్చి వారిని అవమానించేలా మాట్లాడటం ఎంతవరకు సమంజసమని వారు వాఖ్యానించారు.

ఎంతో కష్టనష్టాలకు ఓర్చి నేడు సమాజంలో ఒక బాధ్యతగా వ్యవహరి స్తున్న ఫొటోగ్రాఫర్లను తూలనాడటం తగదన్నారు. బొలిశెట్టి శ్రీనివాసరావు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని ఫొటోగ్రాఫర్లకు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేసేందుకు కూడా వెనకాడమని వారు హెచ్చరించారు. ఈ విష యంలో రెండు రాష్ట్రాల నుండి స్పందించి సహకరించిన ఫొటోగ్రాఫర్ల మిత్రులకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూని యన్ నాయకులు చొక్కర శ్రీనివాసరావు, క్యూమాక్స్ రవి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంయూ ఆధ్వర్యంలో ధర్నా

(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : ఆర్టీసీలో కార్మికుల సమస్యలు పరిష్కారానికి నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ) రాష్ట్ర కమిటీ పిలువు మేరకు కష్ణా రీజనల్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 18, 19 తేదీల్లో అన్ని డిపోల వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు యూనియన్ సెక్రటరీ రావి సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. 2017 ఏప్రిల్ 1 నుంచి అమలు చేయవలసిన పే-స్కేల్స్, సర్వీసు కండి షన్స్ అమలు చేయాలని, 60 రోజుల సమైక్యాంధ్ర సమ్మె కాలాన్ని ప్రత్యేక సెలవుగా పరిగణించాలని డిమాండ్గ చేశారు. గవర్నరుపేట-2 డిపో అప్పగింత ప్రయత్నాన్ని విరమించుకోవాలని రావి సుబ్బారావు డిమాండ్గ చేశారు.

'విలక్షణ నటుడు శోభన్‌బాబు'



విజయవాడ, సూర్య బ్యూరో : తెలుగు చలనచిత్ర పరిశ్రమలో వృత్తిపరంగా, వ్యక్తిగతంగా తనకంటూ కొన్ని ప్రత్యేక లక్షణాలతో నిలదొక్కుకున్న నటభూషణ్ శోభన్‌బాబు జీవితం భావితకం నటీన టులకు ఆదర్శనీయమని స్టేట్ వైడ్గ శోభన్‌బాబు సిండికేట్ రాష్ట్ర అధ్యక్షుడు కళ్ళేపల్లి మధుసూధనరాజు, పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ అన్నారు. దివంగత సినీనటుడు శోభన్‌బాబు 82వ జయంతి సందర్భంగా నగరంలో శోభన్‌బాబు విగ్రహం వద్ద నివాళులర్పించి ఈ సందర్భంగా మాట్లాడుతూ వృత్తిపట్ల నిబద్ధత, హుందాతనం కలిగిన ప్రవర్తన, నిండైన నటనతో తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఎంతో మంది మహామహులు మధ్య తన ప్రత్యేకతను చాటుకున్నారని వారు కొనియాడారు. వృత్తే దైవంగా భావించి తన నటనతో తెలుగు ప్రేక్షకుల హృదయాలలో శోభన్‌బాబు ఎప్పటికీ అజరామంగా నిలిచి వుంటారన్నారు. కార్యక్రమం ప్రారంభం అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అభిమానులతోపాటు శోభన్ సిండికేట్ కార్యదర్శి దారా సత్యనారాయణ శర్మ, ఓం శ్రీనివాస్ యాదవ్, దారా కరుణశ్రీ, బి.ఆంజనేయరాజు, పైడిపాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రెల్లి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



విజయవాడ, సూర్య బ్యూరో : పశ్చిమ నియోజకవర్గంలోని జోడి బొమ్మల సెంటర్, దినేష్ యూత్ ఆధ్వర్యంలో గొల్లపాలెంగట్టు, శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయం వద్ద టైలర్‌పేటలో రెల్లియూత్ అసోసియేషన్, జోడి బొమ్మల సెంటర్ దినేష్ యూత్ సంయుక్త ఆధ్వర్యంలో భోగి, సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలను రెల్లి యూత్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి తుమ్మి రాజు, తుమ్మి ఈశ్వర్ యూత్ ఆధ్వర్యంలో తుమ్మి ఈశ్వర్ రెల్లి పర్యవేక్షించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ పారిశ్రామికవేత్త, నగర ప్రముఖులు, రాజకీయవేత్త కోగంటి సత్యనారాయణ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి ఆశీర్వచనంతోపాటు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సకల శుభాలు కలగాలని, దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో వుండేలా అమ్మవారు ఆశీర్వదించాలని సమృద్ధిగా వర్షాలు కులిసేలా చల్లగా చూడాలని కోరారు. నిర్వాహకులు అభినందించారు. ఈ సందర్భంగా యూత్ యువ నాయకులు తుమ్మి ఈశ్వర్ రెల్లి మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని కోరుతున్నామని, తమ యూత్ ఆర్గనైజేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, ఇలాంటి సంప్రదాయ కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని భవిష్యత్ కార్యాచరణను తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు సూరిబాబు, బి.నాగు, కె.సాయిజీవన్, కె.స్వామి, ఎం.కనకరావు, లక్ష్మణగంగ తదితరులు పాల్గొన్నారు.

రైతులు అధైర్యపడవద్దు

ఇన్‌చార్జి కలెక్టర్ విజయ్‌కృష్ణన్



విజయవాడ, సూర్య బ్యూరో : ఖరీఫ్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజయ్‌కృష్ణన్ అన్నారు. ధాన్యం కొనుగోలుపై రైతులు అధైర్యపడవద్దని, రైతుల చెంతనే ప్రభుత్వం ఉందని, నూరు శాతం కొనుగోలు చేసేలా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని ఇంచార్జీ కలెక్టర్ అన్నారు. ఈ ఏడాది ఖరిప్‌లో 279 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 31,488 మంది రైతుల నుండి 3,58,334 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ఇందుకు గాను 548 కోట్ల రూపాయలు వారి ఖాతాలకు జమచేయడం జరిగిందన్నారు. 30,072 మందికి పైగా రైతులకు 97 శాతం చెల్లింవులు జరిపినట్లు ఆమె అన్నారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా సంక్రాంతి పండుగ రోజులలో కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలు పనిచేస్తాయని ఆమె అన్నారు. రైతులకు ధాన్యం కోనుగోలుకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఎదురైతే 7702003571 టోల్‌ఫ్రీ నెంబర్ కు తెలపవచ్చునని ఆమె అన్నారు.

గత మూడు రోజులుగా జిల్లాలో 8,900 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాలలోనే అమ్మకాలు నిర్వహించుకోవాలన్నారు. 24 గంటలలోనే రైతుల ఖాతాలకు జమ అవుతుందన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం అందిస్తున్న కొనుగోలు కేంద్రాల సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జీ కలెక్టర్ విజయ్‌కృష్ణన్ రైతులకు విజ్ఞప్తి చేశారు.

గత ఏడాది జనవరి 13వ తేదీ నాటికి 2,50,569 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఈ ఏడాది అదే తేది నాటికి 3,58,334 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, అనగా 1,08,000 మెట్రిక్ టన్నులు ఆదనంగా కొనుగోలు చేసినట్లు ఇంచార్జీ కలెక్టర్ వివరించారు.

కత్తి మహేష్, పవన్‌కల్యాణ్ వ్యవహారంలో చిరంజీవి జోక్యం అవసరం

దర్శకుడు, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి వినతి



(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : కత్తి మహేష్, అభిమానుల వివాదంలో ఒక మంచి వారుగా, ఆత్మీయ వక్తి గా ప్రజల గుండెల్లో ఉన్న చిరంజీవి జోక్యం చేసుకొని ఈ వివాదం నాకు తెరదించాలని సినీ నిర్మాత. దర్శకుడు. తమిళనాడు తెలుగు యువశక్తి అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి చిరంజీవిని అర్థించారు. ఆయన ఒక ప్రకటనలో గతంలో మీపట్ల సినీ నటుడు రాజశేఖర్ మీ పై వాక్యాలు చేస్తే అందుకు నిరసనగా మీ అభిమానులు ఆయన పై దాడి చేయగా, మీరు స్వయంగా రాజశేఖర్ ఇంటికి వెళ్ళి ఆయనను పరామర్శించి ఒక మంచి సాంస్క తికి నిదర్శనమై ఆ వివాదంను మీరు పరిష్కరించారు. కానీ పవన్ కల్యాణ్ ఆయనకున్న గుణగణాలను బట్టి ఆయన ఎవరికి తలవంచడు ఇది జగమేరిగిన సత్యం. గతంలో కూడా ప్రజారాజ్యం పార్టీ యువనేత కాంగ్రెస్ వారిని పంచలు ఇప్పాలి అని కూడా వారు ఒక సమావేశంలో మాట్లాడారు. ఇది ఆయన జనసేన పార్టీ భవిష్యత్తు. రాజకీయాలలో శాశ్విత శ్రుృవులు ఉండరు. ఇది మొదటిగా పవన్‌కళ్యాణ్ అభిమానులు గ్రహించాలి. రాజకీయం వేరు సినిమా అభిమానం వేరు. ఉదాహరణకు ప్రజారాజ్యం పార్టీని పెట్టినవ్పుడు కాంగ్రెస్ పార్టీ పై నాయకులందరూ విమర్శలు చేసారు. అదే కాంగ్రెస్ పార్టీలో ప్రజారాజ్యం పార్టీని విలీనం చేశారు. అవకాశం లేనవ్పుడు, అవసరంను వాడుకోవటమ్మె రాజకీయసిద్దాతం. ఇది పవన్ కల్యాణ్ అభిమానులు తెలుసుకొని సమన్వయం పాటించి మీ నాయకుడుకు మంచి పేరును తీసుకువచ్చి, సమాజసేవలో నిమగ్నంకండి. మిమ్మల్ని అభిమానించే మా అందరిని ఈ వ్యవహారం ఆందోళనకు గురి చేస్తుంది. బైట అందరూ మీ కుటుంబం అంటే గిట్టని వారు ఈ వివాదంను పైంచి పొషించుచూ నవ్వుకొంటున్నారు. చిరంజీవి కొంతమంది సోషల్ మీడియాలో మీ కుటుంబంను పొగుడుతూ, వ్యతిరేకులు తిడుతూ మీ కుటుంబ గౌరవంను రోడ్లుకు ఈడ్చటం, సొంత దూషణలు చేయటం, ఈ సాంస్క తి ఇరువర్గాలకు మంచిది కాదు. ఎవ్వరి మధ్యో జరుగుతున్న దానికి మనం ఎందుకు సమ్మతించాలి అనీ మనం కొంటె పోయేది మన పరువు కాబట్టి మీరు వెంటనే సహద భావంతో భావించి, ఆలోచించి కత్తి మహేష్‌ని పిలిచి మాట్లాడి ప్రజలలో మీ పట్ల గౌరవం పెంచుకొని ఈ సంక్రాంతితో ఈ వ్యవహారానికి ముగింవు పలికి చిరంజీవి, చిరంజీవిగా మా గుండెల్లో ఉండాలని, ఒక సామాన్య పరిస్థితి నుంచి వచ్చిన చిరంజీవి ఇంత పెద్ద చిరంజీవి కుటుంబ సభ్యుల యొక్క కోరికను మన్నించుతారని మా కోరిక అని కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి ఆ ప్రకటనలో చిరంజీవిని కోరారు.

బ్రేక్ ఫెయిల్ అయ్యి షోరూంలోకి దుసుకుపోయిన ఆర్టీసీ బస్సు



చింతలపూడి, మేజర్‌న్యూస్ : బ్రేక్ ఫెయిల్ అయ్యి ఎపీఎస్ ఆర్టీసీ బస్సు బజాజ్ టూవీలర్ షోరూంలోకి దూసుకు పోయింది. బస్సులో ప్రయాణిస్తున్న నలుగురు ప్రయాణికులకు తీవ్రమైన గాయాలు కాగా, వారికి చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. ఎపీఎస్ఆర్టీసీ బస్సు కండక్టర్ , స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు డీపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఆదివారం ఉదయం 11 గంటలకు తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో బయలుదేరి చింతలపూడి బస్‌స్టాండ్గకు చేరుకుంది. అక్కడి నుంచి ఏలూరుకు వెళ్తుండగా చింతలపూడి ఆంనేయస్వామి ఆలయం సమీపంలో ఉన్న జాజ్ టూవీలర్ షోరూంలోకి దూసుకుపోయింది. బస్సులో 16మంది ప్రయాణికులు ఉన్నారు. వారిలో చింతలపూడికి చెందిన కె. శేఖర్, యామరెడ్డి శ్రీను, తేజ మరో వ్యక్తికి తీవ్రమైన గాయాలు అయ్యాయి. ఆర్టీసీ డ్రైవర్ ఎయంఎస్ రావు పోలీసు స్టేషన్‌లో లొంగిపోయాడు. బస్సు ప్రమాదంలో గాయపడిన వారినిచింతలపూడికి చెందిన టిడిపి నాయకులు చిన్నంశెట్టి సీతారామయ్య (చినబాబు), టిడిపి పట్టణ కార్యదర్శి బందెల ఆశీర్వాదం, మోరం ఈశ్వర్ కుమార్, సొసైటీ అధ్యక్షులు నలమాటి రామకృష్ణ, డైరెక్టర్లు బోడా నాగభూషణం, కొత్తపూడి శేషగిరిరావు పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

పశ్చిమంలో నగరాభివృద్ధిపై త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం

ఏపీజేఎఫ్ నగర కమిటీ తీర్మానం



విజయవాడ, సూర్య బ్యూరో : నవ్యాంధ్రప్రదేశ్ రాజధానిగా విజయవాడ నగరం మార్పు చెందిన క్రమంలో పశ్చిమ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై చర్చించేందుకు త్వరలో రౌండ్గ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ ఫోరం రాష్ట్ర నాయకులు అన్నవరవు బ్రహ్మయ్య తెలిపారు. ఆదివారం నగరంలో ఏపీజేఎఫ్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బ్రహ్మయ్య మాట్లాడుతూ ఆధార్ వ్యవస్థలోని లొసుగులను బయటపెట్టిన ది ట్రిబ్యూన్ పత్రికా విలేకరి రచనా ఖైరాపై తప్పుడు కేసులను బనాయించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో అర్బన్ కమిటీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా పశ్చిమ నియోజకవర్గంలో అన్ని రాజకీయపార్టీలు, ప్రజల భాగస్వామ్యంతో రౌండ్గ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. అలాగే జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టుల సంక్షేమం కోసం మెగా మెడికల్ క్యాంవు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ ఫోరం నాయకులు నగర తాతినేని వాసు, యేమినేని వెంకట రమణ, కొండూరి శ్రీనివాసరావులు మాట్లాడుతూ నగర కమిటీ అధ్వర్యంలో ఈ రెండు కార్యక్రమాలే కాకుండా విజయవాడ ప్రాశస్థ్యంపై ప్రముఖ రచయితల భాగస్వామ్యంతో ఒక వుస్తకాన్ని తీసుకురానున్నట్లు యూనియన్ కార్యాచరణలో భాగంగా తెలిపారు. జర్నలిస్టు మిత్రులకు, యూనియన్ నాయకులకు, నగర ప్రజలకు వారు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పశువుల కోసం ప్రత్యేకం

కనుమ, ముక్కనుమ



సంక్రాంతి ఒక్కరోజులో ముగిసిపోయే పండుగ కాదు. నాలుగు కాలాలు గుర్తుండిపోయేలా, నాలుగురోజులపాటు జరుపుకొనే పం డుగ. సంక్రాంతి తొలి రెండు రోజులూ మనకోసం నిర్వహించుకునే పండుగ లా సాగితే, కనుమనాడు మాత్రం మన చుట్టూ ఉన్న పశుపక్ష్యాదులనీ, పిటచీదేవతలనీ స్మరించుకుంటారు.

వ్యవసాయ ఆధారితమైన మన దేశంలో అన్నదాతలకు తోడుగా నిలిచే ఎడ్లను ఎంతగా తల్చుకున్నా తక్కవే! అందుకే తమ్మ కృజ్ఞతను తెలువుకునేందుకు కనుమ రోజు ప్రయత్నిస్తారు. సంక్రాంతి నాటికి పొలం పనులన్నీ పూర్తయి పోయి ఉంటాయి కనుక, పశువులు కూడా అలసిపోయి ఉంటాయి. ఇలా నిస్త్రాణంగా ఉన్న పశువులకు కాస్త బలాన్ని చేకూర్చేందుకు ఉప్పుచెక్క పేరుతో వాటికి ఔషధులతో కూడిన పొట్టుని తినిపిస్తారు. మరోవైపు పశువులనీ, వాటి కొట్టాలనీ శుభ్రపరుస్తారు. కొట్టాలను గోమయంతోనూ, పూలదండలతోనూ అలంకరిస్తారు. తమకు జీవనాధారంగా ఉన్న పశువులను రైతులు భక్తిశ్రద్ధ లతో పూజిస్తారు. ఆశ్రమాల్లో, గో మందిరాల్లో ఉదయాన్నే గోమాతలకు స్నానాలు చేయిస్తారు. కొమ్ములకు కొత్త రంగులు వేస్తారు. వివిధ రంగులు, బెలూన్లు, గజ్జెలతో అలంకరించారు. పండ్లు నైవేద్యంగా సమర్పిస్తారు. అదే తమిళనాడులో అయితే కనుమనాడు పశుల పండుగగా రైతుల అత్యుత్సా హంతో జరుపుకుంటారు. చెన్నై మెరీనా తీరంలోకి తమ పశువుల్ని పెంపక దారులు తోలుకు వచ్చి వాటికి సముద్ర స్నానం చేయించిన అనంతరం పూజ లు నిర్వహించారు. ఎడ్ల బండ్లతో పురవీధుల్లో చక్కర్లు కొడతారు.

కనుమనాడు పశువులను అలంకరించే తీరు గురించైతే చెప్పనే అక్కర్లేదు. కొమ్ములకు ఇత్తడి తొడుగులు, మూపురాల మీద పట్టుబట్టలు, కాళ్లకి చిరుగం టల గజ్జలు, మెడలో దండలు.. ఇలా తమ తనివితీరా పశువులని అలంకరిం చుకుంటారు. కేవలం ఎడ్లనే కాదు, తమ ఇళ్లలో పెంచుకునే కోళ్లూ, గొర్రెలు, మేకల వంటి జీవులను కూడా ఇదే తీరున శ్రద్ధగా గమనించుకుంటారు. అసలు ఎడ్లపందాలు, కోళ్లపందాలు, పొట్టేలు పందాలు వంటి సంబరాలన్నీ కూడా వీటికి ఆటవిడుపుగా మొదలపెట్టి ఉంటారన్న వాదనా ఉంది. కాకపోతే క్రమేపీ ఇవి హింసాత్మకధోరణికి మారడం దురదృాఎష్టకరం. ఇంట్లో జీవులనే కాదు... ఇంటినిండా ధాన్యపురాశులు నిండిన ఈ శుభవేళ, చిన్నచిన్న పక్షు లను కూడా గమనించుకోవాలన్న ఆచారం కనిపిస్తుంది. అందుకే ధాన్యపు కంకులను ఇంటి చూర్లకు వేడాలడదీస్తారు. వాటితో చిన్నచిన్న పిట్టలు తమ కడుపుని నింపుకోవడం కనిపిస్తుంది.

పితృదేవతల పండుగ

కనుకమనాడు తమ చుట్టూ ఉన్న జీవుల పట్ల సామరస్యంగా మెలగడం ఒక అంశమైతే, తమని విడిచిపోయిన పితృదేవతలని కూడా స్మరించుకోవడం కనిపిస్తుంది. ఇందుకోసం తర్పణాలు విడిచే అలవాటు అందరికీ ఉండదు కాబట్టి అన్నంముద్దలుగా చేసిఆరుబయట ఉంచడమో, పితృదేవతలను తల్చు కుంటూ గారెలను వండుకోవడమో చేస్తుంటారు. ఊళ్లో ఎటు చూసినా తనకు సఛచీఎద్ధిగా తిండి లభిస్తోంది కాబట్టి కాకి ఇక ఎటూ కదలాల్సిన అవసరం ఉండదు. అందుకే కాబోసు కనుమరోజు కాకి కూడా కదలదు అన్న సామెత వచ్చి ఉంటుంది. భోగి, సంక్రాంతి సమయాలలో ఇంటికి వచ్చిన కూతురూ, అల్లుడూ మరొక్కరోజు ఉంటే బాగుంటుంది అన్న అభిప్రాయంతో ఈ సామెత ను మనుషులకు కూడా వర్తింపచేస్తారు. అలా ఇంటికి వచ్చిన బంధువులు కను మనాడు పొలిమేర దాటకూడదు అని వారిస్తుంటారు.కనుమరోజు మినుములు తినాలి అన్న సామెత వెనుక కూడా అనేక అంతర్థాలు కనిపిస్తాయి. పితృ దేవతలను తల్చుకుంటూ గారెలు వండుకోవాలన్న సూచన ఇందులో కనిపిస్తుం ది. అలాగే సూర్యుడు ఉత్తరాయణంలోకి మారే ఈ సమయంలో క్రమేపీ వాతా వరణంలోని ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉంటాయి కాబట్టి, మినుములు అందుకు అనుగుణంగా శరీరాన్ని సంసిద్ధం చేస్తాయి. మినుములు తింటే ఒంట్లో వేడి వుడుతుంది. రాబోయే పనులకు తగిన సత్తువ లభిస్తుంది. మాఘమాసంలో జరగబోయే శుభకార్యాలకు అంతా కళకళలాడుతూ ఉంటారు.

కనుమతో పాటుగా ఇన్ని విశేషాలు ఉన్నాయి కాబట్టే, చాలా ప్రాంతాలలో అసలు కనుమనే పెద్ద పండుగా భావించడమూ కనిపిస్తుంది.

ఉత్తరాయణం రాబోతున్న రోజున గాలి వేగం ఎంతతో ఉందో, గాలి ఏ దిశగా వీస్తోందో, దానిలో తేమ ఎంత శాతముందో, దాన్ని బట్టి రాబోయే కాలంలో పంట దిగుబడిక్కావలసిన వర్షపాతాన్ని లెక్కించగలరు రైతులు. ఆ కారణంగా వాళ్లకి రాబోయే పంట సమాచారాన్ని తెలుసుకోగలిగామనే ఆనందానుభవం భోగి. భోగము అంటే పండుగ. అది కలిగినది భోగి అంటే పాము. ఆ కుండలిని శరీరానికి ఉత్తరంగా ఉండే శిరస్సులోనికి ప్రయాణం చేస్తూ మెల్లమెల్లగా సహస్రారంలో ఉండే దైవాన్ని దర్శించి ఆనందానుభవాన్ని పొందడం భోగి. ఇది యథార్థం కాబట్టే కార్తీక త్రయోదశి, చతుర్దశి, అమావాస్యలు కలిసిన అవమ తిథినాడు కురుక్షేత్రయుద్ధంలో పాల్గొన్న భీష్ముడు... మార్గశీర్ష శుద్ధ దశమినాడు అంపశయ్యని చేరే ఆనందానుభవం లభించే భోగిని దాటి, అష్టమీ తిథి రోహిణీ నక్షత్రంలో కృష్ణునిలో లీనమయ్యాడు. కేవలం యోగమార్గంలో ఆనందానుభవాన్ని పొందడమే ఆయన లక్ష్యమైనా అష్టమి, రోహిణి అనే రెంటికోసమే మరికొన్ని రోజులు తన శరీరాన్ని త్యజించకుండా ఆపాడు.తెలుగు జాతి పౌరుషాలకు ప్రతీకలుగా ఎర్రఎర్రని మిరపపళ్లు కోతకు వస్తాయి. పంటచేను దిబ్బల మీద వంగలు, బెండలు, చిక్కుళ్లు, సొరపాదులు విరగకాసి బరువెక్కేది ఇప్పుడే. కవిసమ్రాట్ విశ్వనాథ తన తెలుగు రుతువులు కావ్యంలో మంచి గుమ్మడి వువ్వులో నిలిచిన మంచు బిందువు, తట్టలో కూర్చున్న పెళ్ళి కూతురులా ఉందని వర్ణించారు. గుమ్మడి పచ్చపచ్చగా వూలు వూసేది... మంచుకురిసేది ఈ ధనుర్మాసంలోనే.



ముక్కనుమ

సంక్రాంతి అంటే నాలుగురోజుల పండుగ అని అందరికీ తెలిసిందే! ఇందులో తొలి మూడు రోజులకీ ఏదో ఒక పరమార్థం ఉంది. కానీ నాలుగోరోజున ఫలానా విధులు నిర్వహించాలి అంటూ ఎక్కడా కనిపించదు. కాబట్టి ముక్కనుమ ఓ పండుగలా కాకుండా సంక్రాంతి సంబరాలకు ముగింపులా తో స్తుంది. సంక్రాంతిలో నాలుగో రోజున గ్రామదేవతలను తల్చుకుంటూ మాంసా హారాన్ని వండుకునే సంప్రదాయం కనిపిస్తుంది. అందుకనే ముక్కనుమను ముక్కల పండుగగా కూడా పిల్చుకోవడం రివాజు. మూడోరోజైన కనుమనాడు పొలిమేర దాటకూడదన్న నియమం ఉంది. కాబట్టి ఇంటికి వచ్చిన ఆడపడు చులని సత్కరించుకుని, మనసారా బహుమతులు ఇచ్చుకుని ముక్కనుమనాడు వీడ్కోలు పలుకుతారు. కొంతమంది ముక్కనుమను కూడా పండుగగా భావిం చి, ముక్కనుమనాడు కూడా బయల్దేరకూడదని చెబుతుంటారు. కానీ ఈ విషయమై శాస్త్రపరంగా ఎలాంటి నియమమూ లేదు.

ముక్కనుమ రోజున కొత్త వధువుల సావిత్రి గౌరీవ్రతం అనే వ్రతాన్ని పట్టడం కూడా కనిపిస్తుంది. ఇందుకోసం మట్టి ప్రతిమలను ప్రతిష్ఠించుకుని, వాటికి తొమ్మిది రోజుల పాటు తొమ్మదిరకాల పిండివంటలు నివేదనం చేస్తా రు. చివరికి ఆ బొమ్మలను నీటిలో నిమజ్జనం చేస్తారు. బోమ్మ లతో చేసే వ్రతం కాబట్టి, దీనికి బొమ్మల నోము అని కూడా పిలు చుకోవ డం కద్దు. కనుమనాడు రథం ముగ్గు వేయడం మనకి తెలిసిందే! కొందరు ముక్కనుమ రోజున కూడా రథం ముగ్గు వేస్తుంటారు. సంకురుమయ్య ఉత్తరాయణం వైపుగా మరలే ఈ సందర్భాన్ని వుర స్కరించుకుని ఆయనను సాగనంపేందుకు అన్నట్లుగా ఇలా రథం ముగ్గుని వేయడం ఆచారం. ఈ ముగ్గుకి ఉన్న కొసను మాత్రం ఇంటి బయటకు వెళ్లేలా దిద్దుతారు.

సంక్రాంతి నాలుగో రోజున తమిళనాట కరినాళ్ అని పిలచుకుంటారు. ఈ రోజు చుట్టాలను కలుసుకుంటే మంచిదని చెబుతారు. ఒకరకంగా బంధుత్వాలను కలువుకు నేందుకు, సంబంధీకుల మంచిచెడు ల ను పరామర్శించేందుకు ఈ రోజున ప్రాముఖ్యతని ఇస్తార న్న మాట. అంతేకాదు, ఈ రోజున కుటుంబసమే తంగా వనభోజనాల కు వెళ్లే ఆనవాయి తీా ఉంది.



బొమ్మల కొలువులు

చక్కగా ముస్తాబై బొమ్మల కొలువు పేరంటానికి వెళ్లడమంటే అమ్మాయిలకు ఎనలేని ఆనందం. నిజానికి బొమ్మల కొలువు అంటే చిన్నా పెద్దా అందరికీ ఇష్టమే. రంగురంగుల బొమ్మల్ని చూడడం పిల్లలకి ఎనలేని ఆనందాన్నిస్తుంది. కొలువులో బొమ్మలను ఉంచేందుకు మెట్లను ఏర్పాటు చేస్తారు. కళాదష్టి, ఆర్థిక స్థోమత, సౌకర్యాలను బట్టి ఈ మెట్లపై రకరకాల బొమ్మలను అమరుస్తారు. బొమ్మల కొలువు కేవలం భక్తిప్రధానమే కాకుండా విజ్ఞానదాయకం, వినోదా త్మకం, సంస్కతీ సంప్రదాయ పరిరక్షణాత్మకం కూడా. కొన్ని ప్రాంతాల్లో ఆడ పిల్లలకు సారెతో పాటు బొమ్మలనూ ఆనవాయితీగా ఇచ్చే సంప్రదాయం ఉంది. బొమ్మల కొలువు పెట్టేందుకు బొమ్మల పెట్టె తెరవడం ఒక సంబురం. పెట్టెకు పెద్దవాళ్ళు, పూజ చేసి, హారతి ఇచ్చి, ధూపం వేస్తుంటే, పిల్లలు పద్యాలు పాడు తూ, ఆనందంతో కేరింతలు కొట్టడం... అదో అపురూపమైన వేడుక.

కొన్ని ప్రాంతాల్లో కుటుంబంలో అమ్మాయి వుట్టిన దగ్గర్నుంచి బొమ్మల కొలువు ఏర్పాటు చేయడం మొదలవుతుంది. అలా అమ్మాయికి సంవత్సరాలు పెరుగుతున్న కొద్దీ మెట్ల సంఖ్య కూడా పెంచుకుం టూ పోతారు. మరికొన్ని ప్రాంతాల్లో ఈ మెట్లను బేసి సంఖ్యలో అంటే... మూడు, ఐదు, ఏడు, తొమ్మిది... ఇలా బొమ్మలను బట్టి మెట్లు ఏర్పాటు చేస్తారు. కొందరు మామూలు రోజుల్లో ఆ బల్ల మీద పుస్తకాలు తప్ప ఏమీ పెట్టనివ్వరు. మరికొం దరు ఆ బల్లను గుడ్డ కప్పి పదిలంగా ఉంచుతారు.

బొమ్మలు పెట్టే గది, బొమ్మల బల్లలు కడిగి ముగ్గు పెట్టి, పసుపు, కుంకుమ బొట్లు పెడతారు. పడమర లేదా ఉత్తరముఖంగా ఈ బల్లను అమం ్స్తారు. బల్లలు లేనివాళ్ళు, అట్టపెట్టెలు, పుస్తకాలు, సీనారేకు డబ్బాల వంటి వాటిని మెట్లుగా అమర్చి, తెల్లటి గుడ్డ పరచి బొమ్మల కొలువు పెట్టడానికి ఆసనాలు ఏర్పాటు చేస్తారు. చిన్న పళ్ళెంలో బియ్యం పోసి, వాటిపై తమలపాకు, దాని మీద దీపం పెట్టి పూజ చేస్తారు. ఆ పూజ అయ్యాక అసలు కొలువు పెట్టడం ఆరంభిస్తారు. ఇంటి ఆచా రాన్ని బట్టి పార్వతీ పరమేశ్వరులను, సీతా రాము లను, రాధాకష్ణులను, లక్ష్మీ సరస్వతులను ఆడపిల్ల చేత పెట్టిస్తారు. అమ్మాయి మొదటి దేవతామూర్తిని పెట్టాక, ఆ యేడు కొన్న కొత్త బొమ్మలను పెడతారు. బొమ్మల కొలువు పెట్టేవా ళ్లు ప్రతి ఏడు ఒక కొత్త బొమ్మ కొనడం తప్పనిసరి. ఈ బొమ్మల కొలువు మరో చిన్ని విశ్వాన్ని తలపిస్తుంది. బొమ్మల ఆకారా న్ని బట్టి ఏ మెట్టు మీద ఏ బొమ్మ పెట్టాలి అనేది నిర్ణ యించుకుని, కింద నుండి పైకి పెట్టుకుంటూ వెళ్తారు. ముందుగా ప్రతి మెట్టు మీద కింద నుండి పైదాకా ఒక్కొక్క బొమ్మ పెట్టి, తర్వాత తక్కిన బొమ్మ లను అన్ని మెట్లమీద పేర్చుకుంటూ వస్తారు. మొదటి మెట్టుపై ప్రాణముండీ కదల్లేని, గడ్డి, చెట్ల వంటివి, రెండవ మెట్టుపై నత్త, శంఖు వంటి మెల్లని కదిలే ప్రాణుల బొమ్మలు, మూడవమెట్టుపై చీమలవంటి చిరు ప్రాణుల బొమ్మలు, నాలుగవ మెట్టుపై ఎంద్రకాయవంటి పాకుడు చలనమున్న బొమ్మలు, ఐదవమెట్టుపై జంతువులు, పక్షులు వంటి వాటిని, ఆరవమెట్టుపై వత్తులు తెలిపే బొమ్మలు, కుటుంబం, పాఠశాల ఇంకా వివిధ రకాల మానవుల బొమ్మలు. ఏడవ మెట్టుపై తపస్సుచేసే రుషులు, పద్మవ్యూహం, యజ్ఞ వాటిక వంటి బొమ్మలు, ఎనిమిదవ మెట్టుపై దశావతారాలు, నవగ్రహాలు, పంచభూతముల రూపాలు అష్టదిక్పాలకుల బొమ్మలు పెడతారు. తొమ్మిదవ మెట్టుపై త్రిమూర్తులు, దుర్గాదేవి వివిధ రూపాలు, అష్ట లక్ష్ములు, వినాయకుడి బొమ్మలు కొలువుదీరతాయి. దేవుళ్ళ బొమ్మలతో పాటు గుళ్ళూగోపురాలు, వురోహిత బ్రాహ్మణుడు, పెద్ద ముత్తదువ, పచారీ కొట్టు కోమటి దంపతులు, తల్లీపిల్ల, ఆవూదూడ, బొమ్మల పెళ్ళి వంటివి. ఇవి కాక వివిధ జంతువుల బొమ్మలు, పక్షుల బొమ్మలు, పండ్లు, చెట్ల బొమ్మలు, దేశనాయకుల బొమ్మలు, ప్రయాణ సాధనాలు, వివిధ కట్టడాలు, తల ఆడిస్తూ నాట్యం చేసే బుట్ట బొమ్మలు, పిట్టలు, పొలానికి వెళ్ళే రైతు, అతని భార్య, తిరగలి తిప్పే స్త్రీ, వేలితో గోవర్ధనగిరి ఎత్తిన కష్ణుడు, దశావతారాలు, కౌరవ పాండవ యుద్ధ సన్నివేశం, సీతారాముల కల్యాణం, పట్టాభిషేకం బొమ్మలు, కష్ణ లీలలకు సంబంధించి బొమ్మలు ముఖ్య భూమిక షోషిస్తాయి. ఇవే కాకుండా తాత. బామ్మ, అమ్మమ్మ వంటి కుటుంబ సభ్యుల బొమ్మలు,

ఉపాధ్యాయుడు... ఇలా ఎన్ని రకాల బొమ్మలో..! ఎక్కడెక్కక్కడివో, ఎప్పట్నుంచో సేకరించిన బొమ్మలన్నీ ఇందులో కొలువుదీరతాయి. మన పల్లె ప్రజల తీరుతెన్నులు – వారి రోజువారీ పనులు, చాకలి, దర్జీ, వైద్యుడు, వడ్రంగి, కంసాలి లాంటి వివిధ రకాల వత్తుల బొమ్మలు పేర్చి... ఒకరి అవసరం ఒకరు తీర్చుకుంటూ, సహకారజీవనం ఎలా చేయాలో తెలియజేస్తారు. పరిసర పరిశుభ్రత, పొదువు జీవనం, సహజవనరుల పరిరక్షణ లాంటి వన్నీకూడా ఇందులో చోటు చేసుకుంటాయి. ఇవన్నీ మన నిర్మల్, కొండపల్లి, ఏటికొప్పాక, తంజావూర్ వంటి దేశీ కళాకారుల చేతిలో రూపుదిద్దుకున్న బొమ్మలే.

పేరంటం

అందంగా, కళాత్మకంగా అమర్చిన బొమ్మల కొలువు పేరంటానికి బంధు మిత్రులను పిలిచి తొమ్మిది రోజులూ పేరంటం చేస్తారు. పేరంటానికి పిల్లలూ పెద్దలూ కూడా వస్తారు. బొమ్మలకు హారతి ఇచ్చి ప్రసాదం పంచిపెడతారు. అరటి పండ్లు, కొబ్బరి ఉండలు, పప్పు బెల్లాలు, అటుకులూ బెల్లం, నానబెట్టిన శనగలు... ఇలా రోజుకో ప్రసాదం పెడతారు. పిల్లల చేత పాటలు, పద్యాలు, శ్లోకాలు పాడిస్తారు. పేరంటం అంతా అయిపోయాక హారతి ఇచ్చి ఏదో ఒక బొమ్మను పడుకోబెట్టి నిద్ర పొమ్మని తలుపులు వేసేస్తారు. మరునాడు పొద్దుటే ఆ బొమ్మకు మేలుకొలువు పాడి నిద్ర లేపే పూజ చేస్తారు.

బొమ్మల కొలువు ఎందుకు ప్రారంభమయిందంటానికి రకరకాల సమాధా నాలు కనిపిస్తాయి. ఎప్పుడో దేవతలకూ రాక్షసులకూ పెద్ద యుద్ధం జరిగింది. ఆ యుద్ధంలో క్రమంగా దేవతలు ఓడిపోయారు. అలా ఓడిపోయిన వారు రాక్ష సుల ధాటికి తట్టుకోలేక, యుద్ధభూమి నుండి దూరంగా పారిపోయి అరణ్యాల్లో ఆశ్రమాలు నిర్మించుకుని జీవించసాగారు. తమను అపజయ పరాభవం నుండి గట్టెక్కించమనీ, ఈ ఆపద నుండి కాపాడమనీ తమ ఇష్టదైవాలను ప్రార్థించారు. అలా నిష్టతో ఆ పూజలు కొన్ని సంవత్సరాలు సాగాయి. ఒక విజయదశమి నాడు జగన్మాత ప్రసన్నురాలై వురుషులకు విల్లంబులు, వివిధ రకాల ఆయుధాలూ ఇచ్చింది. వారి వారి స్త్రీలకు రంగులతో అలంకరించిన దేవతా విగ్రహాలను ఇచ్చింది. తమ ఇష్టదేవత ప్రత్యక్షమై ఆయుధాలు ఇవ్వడంతో ఉత్సాహంతో వురుషులు ధైర్యసాహసాలతో రాక్షసుల మీదకి యుద్ధానికి వెళ్ళారు. స్త్రీలు తమకిచ్చిన విగ్రహాలన్నింటినీ కొలువుగా పెట్టి పూజించారు. ఆ



సూర్య సినిమా

నేనూ దేవుడినే అంటున్న మోహన్‌బాబు



రామాయణంలో రాముడికి, రావణాసురుడికి గొడవ. మహాభారతంలో పాండవులకు, కౌరవులకు మాత్రమే గొడవ. వాళ్ళు వాళ్ళు కొట్టుకుని ఎవరో ఒకరు చనిపోయుంటే బాగుండేది. కానీ వాళ్ళ మూలంగా జరిగిన యుద్ధంలో అటు ఇటు కొన్ని లక్షల మంది సైనికులు చనిపోయారు. పురాణాల్లో వాళ్ళు చేసింది తప్పయితే, ఇక్కడ నేను చేసింది కూడా తప్పే.. అక్కడ వాళ్ళు దేవుళ్లయితే ఇక్కడ నేను దేవుడినే. అర్థం చేసుకుంటారో అపార్థం చేసుకుంటారో..ఛాయస్ ఇస్ యువర్స్." అని 'గాయత్రి' చిత్రం కోసం మోహన్ బాబు పలికిన డైలాగ్ చిత్రంపై ఆసక్తిని మరింత పెంచుతోంది.


ఫిబ్రవరి 9 న విడుదల కానున్న గాయత్రి చిత్రంలో విష్ణుమంచు ఓ పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. శ్రీయ ఆయన సరసన నటిస్తోంది. బ్రహ్మానందం, తనికెళ్ళ భరణి, నిఖిల విమల్, అనసూయ భరద్వాజ్ ఇతర పాత్రలలో కనిపించనున్నారు. మదన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని డా.యమ్.మోహన్ బాబు తన ప్రతిష్టాత్మక బ్యానర్ అయిన శ్రీ లక్ష్మి ప్రసన్న పిక్చర్స్‌పై నిర్మించగా అరియానా, వివియానా, విద్యా నిర్వాణ సమర్పిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం ఎస్.ఎస్. తమన్!

సైరా సెకండ్ షెడ్యూల్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న చిత్రం 'సైరా.. నరసింహారెడ్డి'. మెగాస్టార్ చిరంజీవి టైటిల్ పాత్ర పోషిస్తున్న ఈ చిత్రంలో నయనతార మెయిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. సురేందర్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఇటీవల మొదటి షెడ్యూల్ పూర్తి చేసుకోవడం తెలిసిందే. తాజా షెడ్యూల్ ఫిబ్రవరిలో మొదలు కానుందని చిరంజీవి స్వయంగా వెల్లడించి.. ఈ చిత్రంపై షికారు చేస్తున్న పలు పుకార్లకు, ఊహాగానాలకు తెరదించారు!



పట్టాలెక్కనున్న ఎన్టీఆర్-త్రివిక్రమ్ మూవీ



ఎన్టీఆర్-త్రివిక్రమ్ సినిమాను సెట్ మీదకు తీసుకెళ్లడానికి సన్నాహాలు మొదలయ్యాయి. ప్రస్తుతం ఎన్టీఆర్ పూర్తి ఎక్సర్‌సైజ్‌లపై వున్నారు. మరో పది హేను రోజుల్లో ఆ వర్క్ పూర్తవుతుంది. ఎన్టీఆర్ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్‌ను త్రివిక్రమ్ ఎప్పుడో పూర్తి చేసారు. అందువల్ల ఇక ఇప్పుడు షెడ్యూళ్లు ఇతరత్రా వ్యవహారాలపై దృష్టి పెట్టారు. ఫిబ్రవరి 14 తరువాత మంచి ముహూర్తం కోసం చూస్తున్నారు. ఒకటి రెండు రోజుల్లో అది ఫైనల్ అవుతుంది. ఆ తర్వాత మిగిలిన వ్యవహారాలకు శ్రీకారం చుడతారు. ఇప్పటికే సాంకేతిక వర్గం అంతా దాదావు ఫైనల్ అయిపోయింది.

నారా వారి ఆశీస్సులతో.. నందమూరి సరసన!



జైసింహా సినిమాలో మంగగా నటించిన హరిప్రియ తన గురించి అనేక విషయాలను బయట పెట్టింది. తాను పెద్దగా చదువుకోలేదని కుండ బద్దలుకొట్టినట్లు చెప్పింది. చదువుకుంటున్న టైమ్‌లోనే గ్లామర్ ఇండస్ట్రీలో అవకాశం రావడంతో చదువు పక్కన పెట్టి సినిమాల్లోకి వచ్చా అని తెలిపింది. చదువు కన్నా సినిమాలపైనే ఆసక్తి ఎక్కువ, అందుకే చదువు పూర్తి చేయలేదని తెలిపింది. బాలయ్య సినిమాలో ఆమెకి విచిత్రంగా అవకాశం దక్కింది. తెలుగులో శ్రీ మంజునాథ, ఆది శంకరా చార్య చిత్రాలు నిర్మించిన నారా జయశ్రీదేవి నిర్మిస్తున్న 'కురుక్షేత్ర' అనే కన్నడ చిత్రంలో నటిస్తుండగా జయశ్రీదేవి గారు అడిగారు బాలయ్య సినిమాలో నటిస్తావా అని. 'జైసింహా' నిర్మాత కల్యాణ్ గారు జయశ్రీదేవికి క్లోజ్. రెండో హీరోయిన్ కోసం వెతుకుతున్నారని తెలుసుకున్న జయశ్రీదేవి నా పేరు సజెస్ట్ అని చెప్పింది హరిప్రియ. ఈ సినిమా షూటింగ్ టైమ్‌లో బాలయ్య ద్వారా చాలా నేర్చుకున్నానని అంటోంది హరిప్రియ.

అడివి శేష్ గూఢచారి ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల



నటుడు - రచయిత అడివి శేష్ కొత్త చిత్రం 'గూఢచారి' ఫస్ట్ లుక్ సంక్రాంతి పండుగ సందర్భంగా విడుదలైనది. 'క్షణం, అమీ తుమీ' వంటి విభిన్న చిత్రాలతో విజయం అందుకున్న అడివి శేష్ ఈసారి స్పై థ్రిల్లర్‌తో ముందుకు రానుండటం విశేషం. శశికిరణ్ తిక్క ఈ చిత్రానికి దర్శకుడు. తుపాకులు, బులెట్‌లతో వినూత్నంగా డిజైన్ చేయబడిన 'గూఢచారి' ఫస్ట్‌లుక్ పోస్టర్ చిత్రంపై ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఓ మంచి కాన్సెప్ట్ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో అడివి శేష్ గూఢచారిగా కనిపిస్తారు. అడివి శేష్ సరసన శోభిత ధూళిపాళ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అభిషేక్ పిక్చర్స్, విస్టా డ్రీం మర్చంట్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని వేసవికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

ఖాన్ త్రయాన్ని కొంగుకు కట్టేసుకున్న కత్రినా

టాప్ హీరోలతో సత్సంబంధాలు మెయింటైన్ చేసినన్నాళ్లే ఏ హీరోయిన్ అయినా మనగలిగేది. హీరోల అభీష్టానికి వ్యతిరేకంగా హీరోయిన్స్‌ను ఎంపిక చేసే సాహసం ఏ దర్శకుడు, నిర్మాత చేయడు. ఈ విషయం కత్రినాకు బాగానే తెలుసు. అందుకే ఈ అమ్మడు బాలీవుడ్‌లోని టాప్ హీరోలందరితో సత్సంబంధాలు కొనసాగిస్తోంది. ముఖ్యంగా ఖాన్ త్రయాన్ని (సల్మాన్ ఖాన్, షారుక్ ఖాన్, అమీర్ ఖాన్) కత్రినా తన కొంగుకు కట్టేసుకుంది. సల్మాన్ ఖాన్ అయితే కత్రినాకు గాడ్‌ఫాదర్ లాంటోడు. ఈ అమ్మడిని అడుగడుగునా ప్రోత్సహించింది కండలవీరుడు సల్మాన్ ఖాన్. అయితే సల్మాన్‌కి బద్ధ విరోధి అయిన షారుక్‌తో కత్రినా మంచి రిలేషన్ మెయింటైన్ చేసి అతనితో ఇంతకుముందు 'జబ తక్ హై జాన్' చిత్రంలో నటించిన కత్రినా తాజాగా షారుక్‌తో 'జీరో' అనే సినిమా చేస్తోంది. అమీర్‌తో గతంలో 'ధూమ్-3' చిత్రం నటించి ధూమ్ ధామ్ చేసిన కత్రినా ప్రస్తుతం 'థగ్స్ ఆఫ్ హిందుస్థాన్' చిత్రం చేస్తోంది. ఇక సల్మాన్ ఖాన్ సరసన కైఫ్ నటించిన సినిమాలు అందరికీ తెలిసినవే. బాడీగార్డ్, ఏక్ థా టైగర్' చిత్రాల్లో సల్మాన్‌తో సరగాలాడిన కత్రినా 'టైగర్ జిందా హై' చిత్రంలోనూ నటించి ఘన విజయం సొంతం చేసుకోంది. సల్మాన్‌తో అనే కాదు అమీర్ తో కత్రినా నటించిన 'ధూమ్-3, షారుక్‌తో నటించిన 'జబ్ తక్ హై జాన్' చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. సల్మాన్‌తో కత్రినా నటించిన 'బాడీగార్డ్, ఏక్ థా టైగర్, టైగర్ జిందా హై' చిత్రాలు సూపర్ హిట్ అవ్వడం విశేషం. అందుకే ఇప్పుడు బాలీవుడ్‌లో నంబర్ వన్ హీరోయిన్ ఎవరంటే అందరూ టక్కున కత్రినా పేరు చెబుతున్నారు!





సోనీ చరిష్టా సందడే సందడి



సోషల్ మీడియాలో తరచుగా సందడి చేసే హీరోయిన్స్‌లో సోనీ చరిష్టా ఒకరు. తెలుగులో టాప్ ర్యాంకర్స్ అనే చిత్రంలో నటించిన సోనీ తెలుగుతోపాటు, తమిళ, కన్నడ భాషా చిత్రాలు కూడా చేస్తూ సౌత్ ఇండియా అంతా పాపులర్ అయ్యేందుకు జాగ్రత్తగా పావులు కదుపుతోంది. ప్రస్తుతం తెలుగులో ఇంకా పేరు పెట్టని హీరోయిన్ ఓరియంటెడ్ చిత్రం చేస్తున్న సోనీ త్వరలోనే ఓ హిందీ సినిమా కూడా చేయబోతోందని సమాచారం!

సూర్య
హైదరాబాద్ సోమవారం 15 జనవరి 2018



2024 నాటికి 'హిందూ దేశం'గా ఇండియా

లక్నో : ఉత్తర ప్రదేశ్‌లోని బల్లియా జిల్లా బైరియా ఎమ్మెల్యే సురేంద్ర సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇండియా హిందూ దేశంగా మారిన తరువాత హిందూ సంస్కృతితో మమేకం కాగలిగిన ముస్లింలే ఇండియాలో ఉంటారని అన్నారు. శనివారం రాత్రి ఆయన మీడియాతో మాట్లాడుతూ, ముస్లింలలో కూడా కొద్ది మంది దేశభక్తులు ఉన్నారని అన్నారు. అయితే ఒకసారి ఇండియా హిందూ దేశంగా మారిన తరువాత దేశ సంస్కృతితో మమేకమైన ముస్లింలే ఇండియాలో ఉంటారని, అందుకు ఇష్టం లేని వారు స్వేచ్ఛగా ఏ దేశానికైనా వెళ్లిపోవచ్చని అన్నారు. ఇక ప్రధాని నరేంద్ర మోడీని 'అవతార పురుషుడు'గా ఆయన అభివర్ణించారు. 2024 నాటికి ఇండియా పూర్తిగా హిందూ దేశమవుతుందని జోస్యం చెప్పారు. '2025 నాటికి ఆర్ఎస్ఎస్‌కు వందేళ్లు పూర్తవుతాయి. 2024 కల్లా ఇండియా హిందూ దేశంగా అవతరిస్తుంది. భగవంతుని అనుగ్రహంతో మోడీ, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలో భారత్ గ్లోబల్ సూపర్ పవర్‌గా మారుతుంది' అని సింగ్ అన్నారు. రాహుల్ నాయకత్వంపైనా సింగ్ విమర్శలు గుప్పించారు. భారతదేశ ఆలోచనలకు ఆయన ఎప్పటికీ మార్గదర్శకం చేయలేరని, ఇటాలియన్, ఇండియన్ మిశ్రమ సంస్కృతి ఆయనలో ఉందని అన్నారు. భారతదేశాన్ని పటిష్ఠ దేశంగా మార్చే బలం, విలువలు ఆయనలో లేవని సింగ్ పేర్కొన్నారు.

ప్లీజ్! మమ్మల్ని వదిలేయండి

జస్టిస్ లోయా తనయుడి వేడికోలు



ముంబయి : 'దయచేసి మా తండ్రి మృతిని రాజకీయం చేయకండి. మమ్మల్ని రాజకీయ బాధితులు చేయవద్దు. స్వప్రయోజనాల కోసం దీనిని రాజకీయం చేయకుండా సంయమనం పాటించాలని రాజకీయ పార్టీలకు మనవి చేస్తున్నా' అని సీబీఐ జడ్జి బిహెచ్ లోయా తనయుడు అంజూ లోయా అభ్యర్థించారు. ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా ప్రత్యేక సమావేశంలో అంజూ లోయా మాట్లాడుతూ, 'గత కొద్ది రోజులుగా జరుగుతున్న వరుస సంఘటనలతో మా కుటుంబం తీవ్ర ఆవేదనకు గురైంది. దయచేసి మమ్మల్ని వేధించవద్దు' అని కోరారు. తమ తండ్రి మృతిపై తమకు ఎటువంటి అనుమానాలూ లేవని, మొదట్లో తాను అనుమానపడినా ఇప్పుడు అనుమానాలేవీ లేవనీ ఆయన పేర్కొన్నారు. జస్టిస్ లోయా 2014 డిసెంబర్ 1న తన సహోద్యోగి కుమార్తె పెళ్లికి వెళ్లినప్పుడు గుండెపోటుతో మరణించారు. ఆ సమయంలో సొహ్రాబుద్దీన్ షేక్ నకిలీ ఎన్‌కౌంటర్ కేసును కూడా లోయా విచారణ జరుపుతున్నారు. ఇటీవల నలుగురు సుప్రీం కోర్టు సీనియర్ న్యాయమూర్తులు సీజేఐ దీపక్ మిశ్రాపై అసంతృప్తి వ్యక్తం చేసిన సమయంలో మరోసారి జస్టిస్ లోయా మృతి అంశం తెరపైకి వచ్చింది. లోయా అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడంటూ సుప్రీం కోర్టు ముందుకు పిటిషన్ రావడం కూడా న్యాయమూర్తుల మధ్య అభిప్రాయభేదాలు తలెత్తడానికి ఒక కారణమనే ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో దీనిపై అంజూ లోయా తన తండ్రి మృతి చుట్టూ రాజకీయాలు చోటు చేసుకోవడం తమ కుటుంబ సభ్యులెవరికీ ఇష్టం లేదని, తమకు ఎలాంటి అనుమానాలూ లేవని మీడియా సమావేశంలో తేల్చిచెప్పారు.

వలసదారులపై బీజేపీ వివక్ష : రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : బీజేపీ వివక్షాపూరితంగా ఆలోచిస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇండియన్ మైగ్రెంట్ వర్కర్లను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూస్తోందని మండిపడ్డారు. ఇండియన్ పాస్‌పోర్టులలో మార్పులు చేయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్ణయించడంపై రాహుల్ స్పందిస్తూ ఓ ట్వీట్ చేశారు. 'భారతదేశ మైగ్రెంట్ వర్కర్లను ద్వితీయ శ్రేణి పౌరులుగా పరిగణించడం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదయోగ్యం కాదు. ఈ చర్య బీజేపీకి ఉన్న వివక్షాపూరిత ఆలోచనా విధానాన్ని వెల్లడిస్తోంది' అని రాహుల్ పేర్కొన్నారు. ప్రభుత్వం శుక్రవారం వెల్లడించిన వివరాల ప్రకారం ఎమిగ్రేషన్ చెక్ రిక్వైర్డ్ స్టేటస్ కోసం జారీ చేసే పాస్‌పోర్టుల రంగు నారింజ వర్ణంలోకి మార్చుతున్నారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రవీష్ కుమార్ మాట్లాడుతూ, ఇకపై పాస్‌పోర్టులోని చివరి పేజీ ఖాళీగా ఉంటుందని చెప్పారు. ఈసీఆర్ స్టేటస్ ఉన్న పాస్‌పోర్టు హోల్డర్లకు నారింజ రంగు పాస్‌పోర్టు జాకెట్ జారీ చేస్తామన్నారు. నాన్ ఈసీఆర్ స్టేటస్ ఉన్నవారికి గతంలో మాదిరిగానే నీలి రంగు పాస్‌పోర్టులు కొనసాగుతాయని తెలిపారు.

భారత అధికారి ట్విటర్ హ్యాక్: కలకలం



ఐక్యరాజ్య సమితి : భారత్‌కు చెందిన ఉన్నతాధికారి ట్విటర్ అకౌంట్ హ్యాక్‌కి గురికావడం కలకలం రేపింది. ఐక్యరాజ్య సమితిలో భారత శాశ్వత ప్రతినిధి సయ్యద్ అక్బరుద్దీన్ అకౌంట్‌ను పాక్ ఉగ్ర సంస్థలు హ్యాక్ చేశాయి. సయ్యద్ ట్విటర్‌లో పాక్ జెండాను, దేశ అధ్యక్షుడు మమ్నూన్ హుస్సేన్ ఫోటోను పోస్టు చేశాయి. ఆదివారం ఉదయం సయ్యద్ ట్విటర్‌ను తమ ఆధీనంలోకి తీసుకున్న హ్యాకర్లు రెండు పాకిస్థాన్ జెండా ఫోటోలను ఉంచారు. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, అధికారిక ట్విటర్‌కు ఉండాల్సిన బ్లూ టిక్ మార్క్ కూడా కనిపించకుండా పోయింది. అప్రమత్తమైన ఆయన ఫిర్యాదు చేయడంతో ఆయా పోస్టులను తొలగించి అకౌంట్‌ను ట్విటర్ పునరుద్ధరించింది. పాక్‌కు చెందిన హ్యాకర్లే ఈ పనికి పాల్పడినట్లు అధికారులు ధ్రువీకరించారు. భారత అధికారిక సైట్లను పాక్ ఉగ్ర సంస్థలు హ్యాక్ చేయడం కొత్తేమీ కాదు. 2013-2016 కాలంలో 700 సైట్లను హ్యాక్ చేయగా వాటిలో 199 ప్రభుత్వ వెబ్ సైట్లు ఉన్నాయి. గత ఏడాది జనవరిలో జాతీయ భద్రతా దళం (ఎన్ఎస్‌జీ)ని హ్యాక్‌కు గురి కావడం పెను కలకలమే రేపింది.

ఇలాంటి ఆర్మీ చీఫ్‌ను ఎన్నడూ చూడలేదు



పాట్నా : భారత ఆర్మీ చీఫ్ బిపిన్ రావత్‌పై ఆర్జేడీ నేత మనోజ్ ఝా తీవ్ర విమర్శలు చేశారు. ఆర్మీ చీఫ్ ఎప్పుడు చూసినా మీడియాలోనే ఉంటున్నారని అన్నారు. వారాంతం 24 గంటల పాటు ఆయన మీడియాలోనే నానుతున్నారని, ఇలాంటి ఆర్మీ చీఫ్‌ను తాను ఇంత వరకు చూడలేదని విమర్శించారు. గతంలో వచ్చిన ఆర్మీ చీఫ్‌లు ఎంతో చక్కగా పని చేసేవారని, చాలా అరుదుగా మాత్రమే మీడియా ముందుకు వచ్చే వారని తెలిపారు. ఇప్పటి ఆర్మీ చీఫ్ కంటే కూడా బాగా పని చేశారని చెప్పారు. జమ్ము కాశ్మీర్ పాఠశాలల తీరుపైన, విద్యార్థులు, కాలేజీ యువకులపైన బిపిన్ రావత్ ఆరోపణలు చేసిన నేపథ్యంలో మనోజ్ ఝా స్పందించారు. రావత్ మాటలు వింటే జనాలు కంగారు పడతారని, అభద్రతా భావంలోకి వెళతారని అంటూ, ఆయన అలా మాట్లాడకూడదని ఝా హితవు పలికారు. జమ్ము కాశ్మీర్‌లో మొత్తం యువత తప్పుదారి పడుతోందని, అక్కడి మదర్సాలు కూడా అశాంతికి పరోక్షంగా కారణం అవుతున్నాయని, వాటిపై కొంత నియంత్రణ అవసరం అని అన్నారు. దీనిపై పలువురు విమర్శలు చేశారు.

జైలులోనే లాలూకు 'దహీ చుడా' అందించిన ఫ్యాన్స్



రాంచీ : ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, బీహార్ సీఎం నితీష్ కుమార్ గత ఏడాది మకర సంక్రాంతికి ఒకే వేదికపై 'దహీ చుడా' తీసుకుంటూ హల్‌చల్ చేశారు. ఈ ఏడాది లాలూ జైలులో ఉన్నా ప్రత్యేక వంటకాన్ని మాత్రం మిస్ కాలేదు. మకర సంక్రాంతికి సంప్రదాయబద్ధమైన వంటకంగా 'దహీ చుడా'ను అంతా కలసి తీసుకుని సంబరాలు జరుపుకొంటారు. ఈ ఏడాది లాలూ జైలులో ఉన్నా ఆయన అభిమానులు మాత్రం నిరాశ పరచలేదు. ఆదివారం మకర సంక్రాంతి సందర్భంగా లాలూ అభిమానులు బిర్సా ముండా జైలుకు వెళ్లి 'దహీ చుడా'ను చక్కగా ప్యాక్ చేసి మరీ ఆయనకు అందజేశారు. ఆయనకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పశుగ్రాసం కుంభకోణంలో సీబీఐ ప్రత్యేక కోర్టు ఇటీవల లాలూకు మూడున్నరేళ్ల జైలు శిక్ష విధించడంతో అప్పటి నుంచీ ఆయన బిర్సా ముండా జైలులో ఉంటున్నారు. జైలులో లాలూకు తోటమాలి పని అప్పగించిన అధికారులు జైలు నిబంధనల ప్రకారం ఆయనకు రోజుకు రూ. 93 కూలీ నిర్ణయించారు. కాగా, సీబీఐ కోర్టు తీర్పును హైకోర్టులో ఆర్జేడీ త్వరలోనే సవాలు చేయనుంది.

2018లో తొలిసారి భూమికి ఏలియన్స్

మెక్సికోలో కనిపించిన యూఎఫ్ఓ వీడియో



మెక్సికో సిటీ : ఏలియన్స్ మరోసారి భూమి మీదకు వచ్చాయా? ఎక్కడో గ్రహాంతరాళం నుంచి భూమిపైకి వచ్చి వెళ్లాయా? మెక్సికో వాసులు మాత్రం అవుననే అంటున్నారు. ఈ సంవత్సరంలో తొలిసారిగా ఏలియన్స్ వచ్చి వెళ్లాయని చెబుతూ సోషల్ మీడియాలో ఓ వీడియో తెగ వైరల్ అవుతోంది. ఇప్పటి వరకూ ఎగిరే పళ్లెం మాదిరిగా కనిపించే నౌకల్లోనే ఏలియన్స్ ప్రయాణాలు సాగిస్తుంటాయని భావిస్తుండగా, తొలిసారిగా హ్యూమనాయిడ్ రూపంలో ఉన్న గుర్తు తెలియని వస్తువు మెక్సికోలోని బాజా రాష్ట్రంలో కనిపించింది. దీన్ని చాలా మంది వీడియో తీశారు. ఇక దీనిపై కాన్స్పిరసీ థియరిస్టు రమీరెజ్ మాట్లాడుతూ, గ్రహాంతరవాసులు మన చర్యలను నిత్యమూ పరిశీలిస్తుంటారని, మనం చేస్తున్న ఉపగ్రహ ప్రయోగాలను వారు యుద్ధ సన్నాహకాలుగా భావిస్తుంటారని తెలపడం గమనార్హం.

తన అందంతో ఎరవేసే తమిళ నటి శ్రుతి తక్కువదేమీ కాదట!

- వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు
- సోషల్ మీడియా ద్వారా యువకులకు పరిచయమయ్యే శ్రుతి
- ప్రేమ, పెళ్లి పేరిట లక్షలు దండుకుని మోసం
- సెల్ ఫోన్ కాంటాక్టుల ఆధారంగా విచారణ
- ఒక్కొక్కరుగా బయటకు వస్తున్న బాధితులు



చెన్నై : తమిళనాట తన అందంతో ధనవంతుల బిడ్డలకు సామాజిక మాధ్యమాల ద్వారా ఎరవేసి, వారి నుంచి లక్షల రూపాయలు గుంజుతూ పోలీసులకు పట్టుబడిన హీరోయిన్ శ్రుతిపై ఇప్పుడు మరిన్ని ఆరోపణలు వస్తున్నాయి. ఇండియాలోని వారితో పాటు విదేశాల్లో ఉంటున్న తమిళుల నుంచి కూడా శ్రుతిపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. తమను ప్రేమ, పెళ్లి పేరుతో మోసం చేసిందని పలువురు పోలీసులను ఆశ్రయిస్తున్నారు. తమ పరువు పోతుందన్న ఉద్దేశంతో ఫిర్యాదు చేసేందుకు ముందుకు రాని చాలా మంది ఇప్పుడు పోలీసుల ముందుకు వస్తున్నారు. శ్రుతి సెల్ ఫోన్‌లోని కాంటాక్టుల ఆధారంగా విచారణ ప్రారంభించిన అధికారులు ఒక్కొక్కరి నుంచి ఆమె మోసాలకు సంబంధించిన వివరాలు లాగుతున్నారు. తాను వివాహం కోసం వెబ్‌సైట్‌లో వివరాలు పెడితే, శ్రుతి స్వయంగా ఫోన్ చేసి పరిచయం చేసుకుందని, ఆపై ప్రేమ పేరిట మోసం చేసి, తన కుటుంబీకుల వైద్య ఖర్చులంటూ ఎన్నో మార్లు లక్షల్లో డబ్బు తీసుకుందని ఓ యువకుడు ఫిర్యాదు చేశాడు. కోవైకి చెందిన ఓ ఇంజనీర్ యుఎస్‌లో ఉండగా, అతనికి పెళ్లి ఆశ పెట్టి రూ. 15 లక్షలకు పైగా డబ్బు గుంజిందని పోలీసులు తమ విచారణలో తెలుసుకున్నారు. ఆమె వల్ల మోసగింపబడిన వారి జాబితా చాలా పెద్దదని పోలీసు వర్గాలు అంటున్నాయి. ప్రస్తుతం శ్రుతి జైలులో ఉందన్న సంగతి తెలిసిందే.

పాక్ గుండెల్లో వణుకు పుట్టిస్తున్న భారత్

- పరీక్షలకు సిద్ధమైన అగ్ని-5
- మరి నాలుగైదు రోజుల్లో అగ్ని-5 పరీక్ష
- 5 వేల కిలో మీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం
- పాక్ మొత్తం ఈ క్షిపణి పరిధిలోకి
- ఆస్ట్రేలియా, ఇండోనేషియాను అప్రమత్తం చేసిన భారత్




న్యూఢిల్లీ : భారత్ తన రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసుకుంటోంది. శత్రు దుర్భేద్యంగా మార్చుకుంటోంది. అగ్ని సిరీస్‌లో భాగంగా అభివృద్ధి చేసిన అత్యాధునిక క్షిపణి అగ్ని-5ను పరీక్షించేందుకు రెడీ అవుతోంది. ఈ నెల 18, 19 తేదీల్లో ఒక రోజున దీనిని పరీక్షించేందుకు వ్యూహాత్మక దళాల కమాండ్ సన్నాహాలు చేస్తోంది. పరీక్షకు అవసరమైన అన్నింటిని దాదాపు సిద్ధం చేశారు. 17 మీటర్ల పొడవు ఉండే అగ్ని-5 క్షిపణి 5 వేల కిలో మీటర్ల దూరంలోని లక్ష్యాలను అవలీలగా తుత్తునియలు చేయగలదు. 1.5 టన్నుల వార్‌హెడ్‌లను మోసుకువెళ్లే సామర్థ్యం ఉన్న ఇది ఏక కాలంలో పలు లక్ష్యాలపై దాడి చేయగలదు. శత్రు దేశ రాడార్లకు చిక్కకుండా పని కానిచ్చేయగలదు. అగ్ని-5కు ఐదు వేల కిలో మీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించే సత్తా ఉండడంతో పరీక్షల నిమిత్తం ఇండోనేషియా, ఆస్ట్రేలియాలను అప్రమత్తం చేయనున్నట్టు సమాచారం. మరో వైపు ఈ అగ్ని-5 పరీక్షతో పాక్ గుండెల్లో గుబులు పుట్టడం ఖాయమని చెబుతున్నారు. పాక్ మొత్తం ఈ క్షిపణి పరిధిలోకి వస్తుండడంతో దాని గుండెల్లో అప్పుడే గుబులు మొదలైంది.

సొరంగం ధ్వంసం పాలస్తీనాకు ఇజ్రాయెల్ షాక్



జెరూసలెం : పాలస్తీనాకు చెందిన ఓ సొరంగాన్ని ఇజ్రాయెల్ ధ్వంసం చేసింది. వైమానిక దాడులతో తాము దానిని నాశనం చేసినట్లు ఇజ్రాయెల్ అధికారులు చెప్పారు. ఇజ్రాయెల్ సైనిక వ్యవహారాల అధికారిక ప్రతినిధి జోనాథన్ కాంక్రియస్ దీనికి సంబంధించిన వివరాలు వెల్లడిస్తూ హమాస్‌లో పాలస్తీనియన్ ఇస్లామిస్ట్ ఉద్యమ సమయంలో ఆ సొరంగాన్ని ఏర్పాటు చేశారని, దాని సాయంతోనే స్మగ్లింగ్‌ను వ్యతిరేకిస్తున్న ఇజ్రాయెల్‌పై దాడులు చేసేందుకు కుట్రలు చేసేవారని అన్నారు. గతంలో ఇలాంటి సొరంగ మార్గాలన్నింటినీ కూడా దాడులు చేసేందుకే ఉపయోగించేవారని చెప్పారు. ఈ సొరంగం గాజా స్ట్రిప్ నుంచి తమ దేశం మీదుగా ఈజిప్ట్ వరకు ఉందని తెలిపారు. తాము నిర్వహించిన ఈ దాడిలో ఎలాంటి ప్రాణ నష్టమూ జరగలేదని, అయితే, ఈ సొరంగం ఇప్పటికీ కొనసాగుతున్నదని వెల్లడించారు. గ్యాస్ పైప్ లైన్ మాదిరిగా ఈ సొరంగ నిర్మాణం భారీ గోడలతో జరిగినట్లు వివరించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు భారత పర్యటనకు వస్తున్న విషయం తెలిసిందే. అంతకు ముందే వారు వైమానిక దాడులు జరపడం గమనార్హం.

భారీ భూకంపం : సునామీ హెచ్చరిక



క్విటో : దక్షిణ అమెరికా ఖండంలోని పెరూ దేశంలో ఆదివారం భారీ భూకంపం సంభవించింది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 7.3 నమోదైనట్లు అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడించింది. పుక్వికో పట్టణానికి ఈశాన్యంలో 124 కిలో మీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు తెలిపింది. భూకంప కేంద్రానికి 300 కిలో మీటర్ల పరిధిలో సునామీ సంభవించే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. ఈ మేరకు సునామీ హెచ్చరికను జారీ చేసింది.

అట్టుడుకుతున్న పాకిస్తాన్



ఇస్లామాబాద్ : ఏడేళ్ల బాలికపై పైశాచికత్వంగా దాడి చేసి, హత్య చేసి, చెత్త బుట్టలో పడేసిన సంఘటనతో పాకిస్తాన్‌లో ప్రజాగ్రహం పెల్లుబికింది. చిన్నారులను కూడా కాపాడలేని ఈ పోలీసు వ్యవస్థ ఎందుకంటూ ప్రశ్నిస్తూ ప్రజలు రోడ్లపైకెక్కారు. పంజాబ్ ప్రావిన్స్‌లోని కసూర్ పట్టణంలో ఈ దారుణం చోటు చేసుకుంది. జైనాబ్ (7) తల్లిదండ్రులు ఉమ్రా యాత్రకు సౌదీ అరేబియా వెళ్లారు. దీంతో జైనాబ్‌ను వాళ్ల ఆంటీ వద్ద వదిలేశారు. గత మంగళవారం ఖురాన్ చదువుకునేందుకు బయటకు వెళ్లిన జైనాబ్ ఇంటికి తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన జైనాబ్ ఆంటీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. ఐదు రోజుల తరువాత బాలిక ఇంటికి ఒక మైలు దూరంలో ఉన్న చెత్తకుప్పలో జైనాబ్ మృతదేహాన్ని గుర్తించారు. జైనాబ్‌పై నాలుగు రోజుల పాటు పలు మార్లు అత్యాచారం జరిగినట్లు పోస్టుమార్టం రిపోర్టులో తేలిందని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన పాకిస్తాన్ ప్రజలను షాక్‌కు గురి చేసింది. అన్నెం పున్నెం ఎరుగని పసిగుడ్డులపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న రాక్షసుడిని అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కసూర్ పట్టణంలో బాలికలపై అత్యాచారాలు గత రెండేళ్లుగా పెరిగిపోతున్నాయి. ఇప్పటి వరకూ తొమ్మిది మంది బాలికలు కామాంధుడి క్రూరత్వానికి తనువు చాలించారు. ఈ దాడులన్నింటికి పాల్పడిన వ్యక్తి ఒకరే అని పోలీసులు వెల్లడించారు. కాగా, జైనాబ్ మృతికి నిరసనగా పాకిస్తాన్ జాతీయ చానెల్‌కు చెందిన న్యూస్ రీడర్ ఒకరు కూతురితో లైవ్‌లో వార్తలు చదివిన విషయం తెలిసిందే.

ఇల్లు కాలిపోతే సెల్ఫీలు దిగుతూ పోస్టులు పెట్టిన జంట

- ముఖంలో చిరునవ్వును పోనీయని చైనా జంట
- అదే సానుకుల స్వభావానికి నిదర్శనమని క్యాప్షన్
- వీడియో తీసి మరీ వివరణ



బీజింగ్ : ఓ వైపు ఇల్లు తగలబడి సామాన్లు కాలిపోయిన వేళ, ఏ మాత్రం ముఖంలో నవ్వును పోనీయకుండా, వీడియోలు తీస్తూ, సెల్ఫీలు దిగుతూ, ఆ వెంటనే వాటిని సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ, తాము సానుకూల స్వభావానికి నిదర్శనమని క్యాప్షన్లు పెట్టిందో జంట. ఈ ఘటన చైనాలోని నానింగ్ ప్రాంతంలో జరిగింది. 'నేను ఆ సమయంలో బాత్ రూములో ఉన్నాను. ఏదో కాలుతున్న వాసన వచ్చింది. డోర్ తీసి చూస్తే మంటలు కనిపించాయి. వస్తువులన్నీ కాలిపోతున్నాయని తెలిసింది. వెంటనే వెళ్లి నా గర్ల్ ఫ్రెండ్‌ను నిద్ర లేపా. ఇద్దరమూ కలసి మంటలు ఆర్పేందుకు ప్రయత్నించాం. ఇరుగు, పొరుగు వచ్చి సాయం చేశారు' అంటూ జాంగ్ చెంగ్ అనే వ్యక్తి తీసుకున్న సెల్ఫీ వీడియో ఇప్పుడు వైరల్. ఇక్కడ ఇంకో విషయం ఏమిటంటే, ఆ రోజే వారు ఇంటిలో బర్త్‌డే వేడుకలు జరుపుకున్నారట. మంటలు ఆరిపోయిన తరువాత, ఇల్లు శుభ్రం చేసే పనిని కూడా పక్కన పెట్టిన ఆ జంట సెల్ఫీలు దిగుతూ, నష్టాన్ని చూసి తాము కుంగిపోవడం లేదని క్యాప్షన్లు పెడుతూ వాటిని సోషల్ మీడియాలో పోస్టు చేస్తుండడం గమనార్హం.

ప్రధాన న్యాయమూర్తికి బహిరంగ లేఖ



న్యూఢిల్లీ : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రాకు నలుగురు మాజీ న్యాయమూర్తులు బహిరంగ లేఖ రాశారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తులు లేవనెత్తిన అంశాలతో తాము ఏకీభవిస్తున్నామని ఈ లేఖలో వారు పేర్కొన్నారు. కేసుల కేటాయింపులో సుప్రీం జడ్జీల అభ్యంతరాలు సరైనవేనని, న్యాయవ్యవస్థలో సంక్షోభాన్ని జ్యుడీషియరీ పరిధిలోనే పరిష్కరించుకోవాలని లేఖలో సూచించారు. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి పీబీ సావంత్, ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఏపీ షా, మద్రాస్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి కే చంద్రు, బొంబాయి హైకోర్టు మాజీ న్యాయమూర్తి హెచ్ సురేష్ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి రాసిన లేఖను మీడియాకు అందచేశారు. ఈ లేఖ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మాజీ న్యాయమూర్తులతో కలసి భారత ప్రధాన న్యాయమూర్తికి బహిరంగ లేఖ రాశామని జస్టిస్ షా ధ్రువీకరించారు. లేఖలో తాము పేర్కొన్న అంశాలు సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ అభిప్రాయాలకు అనుగుణంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఈ సంక్షోభం సమసిపోయేంత వరకూ కీలక కేసులను సీనియర్ జడ్జీలతో కూడిన అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాలని కోరామన్నారు. ఇక నలుగురు సీనియర్ న్యాయమూర్తులు సుప్రీం కోర్టు పని తీరు సవ్యంగా లేదంటూ ముందుకు తెచ్చిన అంశాలను ఈ లేఖలో ప్రస్తావించారు. 'కేసుల కేటాయింపు ముఖ్యంగా సున్నితమైన కేసులను వివిధ సుప్రీం బెంచ్‌లకు కేటాయించడంలో సరైన ప్రామాణికాలు పాటించలేదనే అంశం తీవ్రమైంది. పద్ధతి ప్రకారం ఆయా బెంచ్‌లకు కేసుల కేటాయింపు జరగడం లేదని, జూనియర్ న్యాయమూర్తులు ఉన్న బెంచ్‌లకూ కీలక కేసుల కేటాయింపు పట్ల నలుగురు న్యాయమూర్తులు ఆందోళన చెందడం సమంజసమే. కేసుల కేటాయింపు సరిగ్గా లేకపోవడం న్యాయ నిర్వహణ, చట్ట నిబంధనలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది' అని లేఖలో రిటైర్డ్ న్యాయమూర్తులు ఆవేదన వ్యక్తం చేశారు. బెంచ్‌ల మధ్య కేసుల కేటాయింపు, కేసుల పంపిణీ వంటి అంశాల్లో విస్పష్ట నియమ నిబంధలను రూపొందించడం ద్వారా ఈ సమస్యను అధిగమించాల్సి ఉందని ప్రధాన న్యాయమూర్తికి రాసిన లేఖలో వారు సూచించారు. ఇప్పటి వరకూ ఏమి జరిగినా ఇక నుంచీ అన్ని కీలక, సున్నితమైన కేసులను అయిదుగురు సీనియర్ జడ్జీలతో కూడిన రాజ్యాంగ ధర్మాసనమే పర్యవేక్షించాలని సూచించింది. ఇలాంటి చర్యలు తీసుకుంటేనే సుప్రీం కోర్టు స్వేచ్ఛగా, సజావుగా పని చేస్తోందని, కీలక కేసుల్లో ప్రధాన న్యాయమూర్తి తన అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా వ్యవహరిస్తున్నారని ప్రజలకు భరోసా ఉండగలదని స్పష్టం చేసింది. ఈ దిశగా తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని నలుగురు రిటైర్డ్ జడ్జీలు సీజేఐకి రాసిన లేఖలో పేర్కొన్నారు.

ఫోటో పిచ్చితో పరువు పోగొట్టుకున్న బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే



లక్నో : ఓ బీజేపీ ఎంపీ, మరో బీజేపీ ఎమ్మెల్యే... పత్రికల్లో తమ ఫోటోలు కనిపించాలన్న 'ప్రచార పిచ్చి' వారి పరువు తీసింది. ప్రజా ప్రతినిధులై ఉండి వారు వ్యవహరించిన తీరుపై ఇప్పుడు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరిన్ని వివరాల్లోకి వెళితే, ఉత్తర ప్రదేశ్‌లో మహిళా ఎంపీ రేఖా వర్మ, మరో మహిళా ఎమ్మెల్యే కలిసి తమ తమ మద్దతుదారులతో పేదలకు దుప్పట్లు పంచేందుకు సీతాపూర్ ప్రాంతానికి వెళ్లారు. పేదలకు దుప్పట్లు అందించే వేళ, తాను ఫోటోలు దిగుతానంటే, తాను ఫోటోలు దిగాలంటూ ఇద్దరూ గొడవపడ్డారు. చుట్టూ ప్రజలు ఉన్నారన్న సంగతిని మరచిపోయారు. మీడియా ఉందన్న విషయమూ వారికి గుర్తుకు రాలేదు. ఒకరిపై ఒకరు తీవ్ర ఆగ్రహాన్ని ప్రదర్శిస్తూ ఊగిపోయారు. ఒకరిని ఒకరు తోసుకున్నారు. ఎమ్మెల్యే మద్దతుదారుడిని ఎంపీ కొట్టగా, ఎంపీ మద్దతుదారుడిపై ఎమ్మెల్యే చేయి చేసుకున్నారు. వీరి గొడవ గురించి తెలుసుకున్న కలెక్టర్, పోలీసు అధికారులు అక్కడికి వెళ్లి సర్ది చెప్పి అందరినీ పంపించారు. వీరు గొడవ పడ్డ వీడియో ఇప్పుడు వైరల్.

పద్మావత్‌పై మళ్లీ వివాదం మొదలు



ముంబయి : వివాదాలకు కేంద్ర బిందువైన బాలీవుడ్ సినిమా 'పద్మావతి' పేరు 'పద్మావత్'గా మారినప్పటికీ వదిలిపెట్టేది లేదని కేంద్ర మంత్రి రామ్‌దాస్ అథవాలే హెచ్చరించారు. పేరు మార్చుకున్నంత మాత్రాన సినిమా విడుదలకు అంగీకరిస్తామనుకుంటే పొరపాటేనని, రాజ్‌పుత్‌లను కించపరిచేలా ఉన్న సీన్లను తొలగించేంత వరకు సినిమాను విడుదల కానివ్వబోమని హెచ్చరించారు. ఈ విషయమై త్వరలోనే సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) చీఫ్ ప్రసూన్ జోషీని కలుస్తానని తెలిపారు. 'సినిమా పేరు మారిస్తే సరిపోదు. రాజ్‌పుత్ సామాజిక వర్గం నుంచి ఇంకా ఆ సినిమాపై అభ్యంతరాలు ఉన్నాయి. వారు సూచించిన సీన్లను తొలగించే వరకు సినిమాను విడుదల కానివ్వం' అని అథవాలే స్పష్టం చేశారు. సినిమా పేరును మాత్రమే మార్చారని, అయితే, ఇప్పటికీ అవే సీన్లు, అదే సినిమా అని మంత్రి పేర్కొన్నారు. సినిమా విడుదలకు ముందే వివాదాస్పద సన్నివేశాలను తొలగించాలని డిమాండ్ చేశారు. సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో తెరకెక్కిన 'పద్మావత్'కు సెన్సార్ బోర్డు క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇవ్వడాన్ని నిరసిస్తూ కర్ణి సేన శుక్రవారం సీబీఎఫ్‌సీ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించింది.

టాటా స్టీల్ మాస్టర్స్ టోర్నీలో ఆనంద్ శుభారంభం



ఆమ్‌స్టర్‌డామ్ : ప్రతిష్టాత్మక టాటా స్టీల్ మాస్టర్స్ చెస్ టోర్నమెంట్‌లో భారత దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ శుభారంభం చేశాడు. నెదర్లాండ్స్‌లోని విక్ ఆన్ జీ పట్టణంలో మొదలైన ఈ టోర్నీ తొలి రౌండ్‌లో ఆనంద్ 53 ఎత్తుల్లో మాక్సిమ్ మత్లాకోవ్ (రష్యా)ను ఓడించాడు. పీటర్ స్విద్లెర్ (రష్యా)తో జరిగిన మరో గేమ్‌లో భారత్‌కే చెందిన ఆదిబన్ 33 ఎత్తుల్లో డ్రా చేసుకున్నాడు. ఇదే టోర్నీ చాలెంజర్స్ విభాగంలో పోటీపడుతున్న ఆంధ్రప్రదేశ్ గ్రాండ్‌మాస్టర్ ద్రోణవల్లి హారిక తొలి గేమ్‌ను డ్రాగా ముగించింది. అమీన్ బాసిమ్ (ఈజిప్ట్)తో జరిగిన గేమ్‌ను హారిక 30 ఎత్తుల్లో డ్రా చేసుకుంది.

సర్టిఫికేట్ కోసం మరోసారి




ముంబై : బాలీవుడ్ నటి అనుష్క శర్మ, టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి డిసెంబర్ 11న ఇటలీలోని టస్కనీలో వివాహ బంధంతో ఒకటైన సంగతి తెలిసిందే. ఆ తరువాత ఢిల్లీ, ముంబయిలో ఘనంగా వివాహ విందు కూడా ఇచ్చారు. అయితే వీరిద్దరూ మరోసారి భారత్‌లో వివాహం చేసుకోబోతున్నట్లు బాలీవుడ్ వర్గాల సమాచారం. వీరి వివాహం ఇటలీలో జరగడంతో ఇంకా పెళ్లి సర్టిఫికేట్ రాలేదని దాంతో భారత్‌లోనూ వివాహం చేసుకోబోతున్నారని తెలుస్తోంది. ఇటలీలో వీరిద్దరూ వివాహం చేసుకున్నారు. ఆ తరువాత సామాజిక మాధ్యమాల ద్వారా తమ పెళ్లి విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. ఆ తరువాత దిల్లీ, ముంబయిలో వివాహ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం న్యూఇయర్, దక్షిణాఫ్రికా టెస్ట్ మ్యాచ్ నిమిత్తం ఇద్దరూ కేప్‌టౌన్ వెళ్లారు. వేడుకలు పూర్తయ్యాక అనుష్క ముంబయి తిరిగి వచ్చేసింది. మరి భారత్‌లో మరోసారి వివాహం గురించి విరుష్క జోడీ ఏమంటారో వేచి చూడాల్సిందే..!

పుజారా రనౌట్‌పై సెహ్వాగ్ పంచ్



సెంచూరియన్ : దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో చతేశ్వర పుజారా గోల్డెన్ డక్‌గా పెవిలియన్ చేరిన సంగతి తెలిసిందే. తాను ఎదుర్కొన్న తొలి బంతికే అనవసర పరుగుకోసం యత్నించిన పుజారా రనౌట్‌గా నిష్క్రమించాడు. భారత్ ఇన్నింగ్స్‌లో భాగంగా మోర్నీమోర్కెల్ వేసిన తొమ్మిదో ఓవర్ నాల్గో బంతిని ఎదుర్కొన్న పుజారా మిడాన్ మీదుగా ఆడాడు. అయితే అదే క్రమంలో రాని పరుగు కోసం ప్రయత్నించాడు. అవతలి ఎండ్ నుంచి మురళీ విజయ్ వద్దని వారిస్తున్నా పరుగు కోసం వెళ్లాడు. పరుగు కోసం నాన్ స్ట్రైకింగ్ వైపు పరుగు పూర్తి చేసే క్రమంలో ఎంగిడి నేరుగా విసిరిన త్రో వికెట్లను పడగొట్టడంతో పుజారా భారంగా పెవిలియన్ చేరాడు.అయితే పుజారా రనౌట్ తర్వాత ట్విట్టర్ కింగ్‌గా పిలుచుకునే భారత మాజీ ఆటగాడు వీరేంద్ర సెహ్వాగ్ పంచ్ వేశాడు. ఆ రనౌట్ చేసిన లుంగి ఎంగిడిని టార్గెట్ చేస్తూ మన వీరూ సెటైర్ వేశాడు. అద్భుతమైన త్రో విసిరిన లుంగి ఎంగిడి.. తను లుంగీ డ్యాన్స్ చేస్తాడా..? లేక మన బ్యాట్స్‌మెన్ తో లుంగీ డ్యాన్స్ చేయిస్తాడా అంటూ ట్వీట్ చేశాడు.

అర్జున్‌పై ఆసీస్ మీడియా ప్రశంసలు



సిడ్నీ : మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ గురించి ఆసీస్ మీడియా ప్రశంసల వర్షం కురిపించింది. అర్జున్ ఆల్‌రౌండ్ ప్రదర్శనను ప్రస్తావిస్తూ... అక్కడి మీడియా పొగడ్తలతో ముంచెత్తింది. ప్రస్తుతం అర్జున్ ఆస్ట్రేలియాలోని సిడ్నీ క్రికెట్ మైదానం ఆధ్వర్యంలో జరుగుతోన్న గ్లోబల్ టీ20 లీగ్‌లో ఆడుతున్నాడు. లీగ్‌లో భాగంగా బ్రాడ్‌మన్ ఓవల్ గ్రౌండ్‌లో జరిగిన మ్యాచులో అర్జున్ తన ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టాడు. 4 ఓవర్లలో నాలుగు వికెట్లు తీయడంతోపాటు 27 బంతుల్లో 48 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. దీంతో ఆస్ట్రేలియా మీడియా అర్జున్ ఆటతీరును మెచ్చుకుంది. తాజాగా అర్జున్ ఓ మీడియాకు ఇంటర్వ్యూ కూడా ఇచ్చాడు. దిగ్గజ ఆటగాడు బ్రాడ్‌మన్ పేరిట ఉన్న ఓవల్ మైదానంలో ఆడటం చాలా ఆనందంగా ఉంది. నమ్మలేకపోతున్నాను. చిన్నప్పటి నుంచి నాకు ఫాస్ట్ బౌలింగ్ అంటే ఇష్టం. మిచెల్ స్టార్క్ (ఆస్ట్రేలియా), బెన్ స్టోక్స్ (ఇంగ్లాండ్) నా అభిమాన ఆటగాళ్లు. మరింత దృఢంగా వీలైనంత త్వరగా గొప్ప ఫాస్ట్ బౌలర్‌గా ఎదగాలి. భయం లేకుండా ఆడు. నీ జట్టు కోసం ఆడు. ఆటగాడిగా నువ్వు జట్టుకు ఎంత సాయం చేయగలవో అంతవరకు చెయ్యి అని నా తండ్రి ఎప్పుడూ చెప్తుంటారు. దీనివల్ల నేను ఎలాంటి ఒత్తిడికి గురవ్వను. బౌలింగ్ చేస్తున్నంత సేపు.. బ్యాట్స్‌మెన్ పరుగులు సాధించకుండా బంతులేయాలి అని, బ్యాటింగ్ చేస్తున్న సమయంలో వీలైనన్ని ఎక్కువ పరుగులు చేయాలి. వీటి గురించే ఆలోచిస్తా అని అర్జున్ తెలిపాడు.

క్రీజ్‌లో కోహ్లి

- ఆరంభంలో అండగా నిలిచిన విజయ్
- రసవత్తరంగా రెండో టెస్టు మ్యాచ్
- భారత్ తొలి ఇన్నింగ్స్ స్కోరు183/5
- దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ 335 ఆలౌట్

సౌతాఫ్రికాతో వారి సొంతగడ్డపై జరుగుతున్న టెస్టు సిరీస్‌లో భాగంగా శనివారం ప్రారంభమైన రెండో టెస్టులో భారత్ నిలదొక్కుకుంది. ఆదివారం రెండోరోజు ఆటలో 335 పరుగుల వద్ద ప్రత్యర్థిని ఆలౌట్ చేసిన భారత్ బ్యాటింగ్‌లో కొంత తడబాటుకు లోనయింది. విజయ్‌తో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించిన లోకేష్‌రాహుల్ కేవలం 10 పరుగులకే పరిమితం కాగా... టెస్టు స్పెషలిస్ట్ పుజారా (0) డకౌట్ అయ్యాడు. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన కోహ్లికి అండగా నిలిచిన విజయ్ సహాయంతో కోహ్లి (85) రెండో ఆట ముగిసే వరకు క్రీజ్‌లో నిలిచి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు.





సెంచూరియన్ : దక్షిణాఫ్రికా–భారత్ రెండో టెస్టు మరింత రసవత్తరంగా మారింది! రెండు రోజుల ఆట ముగిసే సరికి రెండు జట్లు సమాన ఆధిపత్యంతో ఉన్నాయి. ఇక మూడో రోజు, సోమవారం కళ్లన్నీ భారత సారథి విరాట్ కోహ్లి (85 బ్యాటింగ్; 130 బంతుల్లో 8 ఫోర్లు), యువ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య (11 బ్యాటింగ్; 29 బంతుల్లో 2ఫోర్లు) పైనే ఉండనున్నాయి! మ్యాచ్‌ను పూర్తిగా మలుపు తిప్పగల సత్తా ఉన్న ఈ ద్వయం చెలరేగితే భారత్ ఆధిక్యం సాధించగలదు. పిచ్ విభిన్నంగా స్పందిస్తున్న నేపథ్యంలో సోమవారం అనుకోని పరిస్థితుల్లో త్వరగా ఔటైతే మాత్రం కష్టాలు తప్పవు!

ఊహించని రీతిలో పుజార ఔట్

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ 335 పరుగులకు ముగిసింది. అనూహ్యంగా సఫారీ జట్టు స్పిన్నర్ కేశవ్ మహరాజ్‌తో ఇన్నింగ్స్ ప్రారంభ ఓవర్ వేయించింది. 1912 తర్వాత ఆ దేశంలో స్పిన్నర్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించడం ఇదే తొలిసారి. ఈ మ్యాచ్‌లోనూ భారత్‌కు ఆశించిన శుభారంభం దక్కలేదు. ఓపెనర్లు మురళీ విజయ్ (46; 126 బంతుల్లో 6 ఫోర్లు), లోకేశ్ రాహుల్ (10; 21 బంతుల్లో 2ఫోర్లు) నిలదొక్కుకున్నారని అనుకునే లోపే జట్టు స్కోరు 28వ వద్ద స్ట్రోక్ ప్లేయర్ రాహుల్‌ను మోర్కెల్ కాట్ అంట్ బౌల్డ్ చేశాడు. ఆ వెంటనే బ్యాటింగ్‌కు వచ్చిన నయావాల్ ఛతేశ్వర్ పుజారా (0) అత్యంత ఘోరంగా రనౌట్ అయ్యాడు. అవతలి వైపు నుంచి విజయ్ సరైన సమయంలో స్పందించకపోవడంతో లేని పరుగుకు ప్రయత్నించి పెవిలియన్ చేరాడు. అరంగేట్రం చేసిన స్థానిక కుర్రాడు లుంగి ఎంగిడి అద్భుత రనౌట్ చేశాడు.

నిలకడగా కోహ్లి...

విపత్కర పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన సారథి కోహ్లి (85) ఆది నుంచి దూకుడుగా ఆడాడు. తనదైన శైలిలో సొగసైన కవర్‌డ్రైవ్‌లతో చెలరేగాడు. కళాత్మకత ఉట్టిపడే బౌండరీలు బాదాడు. విజయ్ కన్నా ముందే అర్ధశతకం బాదేశాడు. మూడో వికెట్‌కు ఈ జోడీ 79 పరుగుల భాగస్వామ్యం సాధించింది. ఈ క్రమంలోనే అర్ధశతకానికి చేరువైన విజయ్‌ని జట్టు స్కోరు 107 వద్ద మహరాజ్ పెవిలియన్ పంపించాడు. రోహిత్ (10) మరోసారి విఫలమయ్యాడు. అద్భుతమైన ఇన్‌స్వింగర్‌తో రబాడ అతడిని వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. పార్థివ్ పటేల్ (19; 32 బంతుల్లో 3ఫోర్లు) కాసేపు నిలిచాడు. జట్టు స్కోరు 164 వద్ద అతడిని ఎంగిడి ఔట్ చేశాడు. ఈ క్రమంలో కోహ్లి ఒంటరిగా పోరాడాడు. ఆచితూచి ఆడుతూనే అందివచ్చిన బంతుల్ని నేరుగా బౌండరీకి తరలించాడు. పాండ్య (29) సాయంతో వికెట్ కాపాడుకున్నాడు. మహరాజ్, మోర్కెల్, రబాడ, ఎంగిడి తలో వికెట్ తీశారు.

డుప్లెసిస్ అర్ధశతకంఅంతకు ముందు ఓవర్‌నైట్ స్కోరు 269/6తో రెండోరోజు ఆట ప్రారంభించిన దక్షిణాఫ్రికా 335 పరుగులకు ఆలౌటైంది. టెయిలెండర్లు పెవిలియన్‌కు వరుస కడుతున్నా సారథి డుప్లెసిస్ (63; 142 బంతుల్లో 9ఫోర్లు) అర్ధశతకం సాధించాడు. డుప్లెసిస్, రబాడ (11)ను ఇషాంత్ ఔట్ చేయగా కేశవ్ మహరాజ్ (18)ను షమి, మోర్కెల్(6)ను అశ్విన్ పెవిలియన్‌కు పంపించారు.

అండర్-19లో భారత్ శుభారంభం

తొలి మ్యాచ్‌లో ఆసీస్‌పై 100 పరుగుల తేడాతో విజయం



మౌంట్ మాంగన్యూ : అండర్–19 ప్రపంచకప్‌లో యువ భారత్ శుభారంభం చేసింది. గ్రూప్–బిలో భాగంగా ఆడిన తొలి మ్యాచ్‌లోనే ఆస్ట్రేలియాపై వంద పరుగుల తేడాతో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. మూడుసార్లు ప్రపంచకప్ విజేతగా నిలిచిన భారత్.. పటిష్ట ఆసీస్‌పై గెలుపుతో ఈ టోర్నీలో తన ఆగమనాన్ని ఘనంగా చాటింది.

భారత్ నిర్దేశించిన 329 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఆసీస్ చతికిలబడింది. 42.5 ఓవర్లలోనే 228 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్ ఎడ్వర్డ్ 73, హోల్ట్ 39, జొనాథన్ 38, మ్యాక్స్ బ్రాంట్ 29 పరుగులతో రాణించగా.. మిగతా బ్యాట్స్‌మన్ నామమాత్రపు స్కోరుకే పరిమితమయ్యారు. భారత బౌలర్లలో శివమ్ మావి, నగర్‌కోటి చెరో మూడు వికెట్లు తీయగా.. అభిషేక్ శర్మ, సుధాకర్ రాయ్ తలో వికెట్ తీసుకున్నారు.

అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న యువ భారత్.. సారథి పృథ్వీషా, మన్‌జోత్, శుభ్‌మన్ గిల్ చెలరేగి ఆడటంతో నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 328 పరుగుల భారీ స్కోరును సాధించింది. ఓపెనర్లుగా బరిలోకి దిగిన పృథ్వీ షా(94), మన్‌జోత్(86) చెలరేగి ఆడి ఆసీస్ బౌలర్లకు చుక్కలు చూపించారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 180 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించారు. శతకానికి చేరువైన షా 30వ ఓవర్‌లో సుదర్‌లాండ్ బౌలింగ్‌లో హోల్ట్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన శుభ్‌మన్ గిల్(63) కూడా దూకుడుగా ఆడాడు. భారత బ్యాట్స్‌మెన్లలో అభిషేక్ శర్మ 23, రాణా 14, నగర్‌కోటి 11, శివసింగ్ 10, జుయల్ 8, రాయ్ 6 పరుగులు చేశారు. ఆసీస్ బౌలర్లలో ఎడ్వర్డ్ 4 వికెట్లు తీయగా.. సుదర్‌లాండ్, ఉప్పల్, వా తలో వికెట్ తీశారు.

సచిన్‌ను గుర్తుకుతెచ్చిన పృథ్వీ

అండర్–19 ప్రపంచకప్ తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై యువ భారత్ ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. సారథి పృథ్వీషా (94) మరో ఓపెనర్ మన్‌జోత్‌తో కలిసి చెలరేగి ఆడటంతో 328 పరుగుల భారీ స్కోరుకు బాటలు వేసింది. కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి.. వంద బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లతో తృటిలో శతకం చేజార్చుకున్న పృథ్వీషా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. అద్భుతమైన ఆటతీరుతో.. చూడచక్కటి షాట్లతో ఆసీస్ బౌలర్లను చీల్చి చెండాడి అభిమానుల మనసులనూ గెలుచుకున్నాడు. ఈ మ్యాచ్‌లో భారత్ ఆసీస్‌పై వంద పరుగుల తేడాతో విజయం సాధించింది.

షా ఆడిన కొన్ని షాట్లు అయితే క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌ను గుర్తు చేశాయి. అతను కొట్టిన ఓ షాట్‌ను వర్ణిస్తూ కామెంటరీ బాక్స్ నుంచి..దట్ ఈజ్ టెండూల్కర్ అంటూ ఇయాన్ బిషప్ పేర్కొన్నాడు. పృథ్వీ ఆటతీరును చూసిన అభిమానులు కూడా అతని ఆటతీరును సచిన్‌తో పోల్చుతూ ట్విటర్‌లో కామెంట్లు పెడుతున్నారు. వాటిలో కొన్ని..

మనకు ఒకప్పుడు సునీల్ గావస్కర్ ఉండేవారు.. ఆ తర్వాత సచిన్ లభించారు.. ఇప్పుడేమో విరాట్ కోహ్లి ఉన్నాడు. భవిష్యత్ మనకు పృథ్వీషాను అందిస్తుంది. ఒక్కో తరానికి ఒక్కో లెజెండరీ బ్యాట్స్‌మెన్ సెంచరీకి చేరువలో ఔట్ అయిన పృథ్వీ.. మనకు ఈ మ్యాచ్‌లో సచిన్‌ను గుర్తుచేస్తున్నాడు. కామెంటేటర్ సచిన్‌తో పోల్చడం.. పృథ్వీకి దక్కిన అరుదైన గౌరవం. ఆ కవర్ డ్రైవ్‌లు, స్ట్రేట్ డ్రైవ్‌లు.. చూస్తుంటే అచ్చం సచిన్‌ను చూస్తున్నట్లే ఉంది. అంటూ పలువురు ప్రశంసలతో ముంచెత్తారు



ప్రియుడితో ఆనందించేందుకు దొంగగా మారిన ప్రేయసి

- కర్నాటకలో ఘటన
- హాస్టల్స్‌కు వెళ్లి ల్యాప్ టాప్‌లను దొంగిలిస్తున్న శోభ
- విస్తృతంగా శోధించి నిందితురాలిని పట్టుకున్న పోలీసులు

బెంగళూరు : మనసుకు నచ్చిన యువకుడితో ఆనందంగా గడిపేందుకు దొంగతనాలను అలవాటు చేసుకున్న ఓ విద్యావంతురాలు పోలీసులకు అడ్డంగా దొరికి ఊచలు లెక్కిస్తోంది. మరిన్ని వివరాల్లోకి వెళితే, బెంగళూరులోని మైకో లేఅవుట్‌లో ఉన్న పీజీ హాస్టల్స్‌లో తరచూ ల్యాప్ టాప్‌లు పోతున్నాయి. ఫిర్యాదు అందుకున్న పోలీసులు రంగంలోకి దిగితే, డిప్లమో పూర్తి చేసిన శోభ (23) దీనికి కారణమని తేలింది. సదరు యువతి, పీజీ హాస్టల్స్‌కు వెళ్లి, అక్కడ తనకు వసతి కావాలని కోరేది. గదులను చూడాలన్న నెపంతో లోపలికి వెళ్లి ల్యాప్ టాప్‌లను మాయం చేస్తుండేది. తరచూ ల్యాప్ టాప్‌లు పోతుండడంతో పోలీసులు విస్తృతంగా గాలింపు చేపట్టి, ఎన్నో సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించి శోభను నిందితురాలిగా తేల్చారు. ఆమెను అరెస్ట్ చేసి లక్షలాది రూపాయలు విలువ చేసే ల్యాప్ టాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. అయితే, ఆమె దొంగతనాలు చేస్తున్నదన్న విషయం ఆమె ప్రియుడికి తెలియకపోవడం గమనార్హం.

సుప్రీం విశ్వసనీయతకు విఘాతం

న్యూఢిల్లీ : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి వ్యతిరేకంగా నలుగురు సీనియర్ న్యాయమూర్తుల బహిరంగ విమర్శలతో సర్వోన్నత న్యాయస్థానం విశ్వసనీయత దెబ్బ తిన్నదని మాజీ న్యాయమూర్తి ఆర్ఎస్ సోధి ఆందోళన వ్యక్తం చేశారు. 'సీనియర్ న్యాయమూర్తుల వ్యాఖ్యలతో సుప్రీం కోర్టు విశ్వసనీయత కోల్పోయింది. అది ఎంత వరకూ అన్నది అందరికీ తెలుసు. న్యాయవ్యావస్థ పట్ల ప్రజల్లో తిరిగి విశ్వాసాన్ని పాదుకొల్పాల్సిన అవసరం ఉంది' అని సోధి అన్నారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రాను ప్రజల్లో చులకన చేసేలా నలుగురు న్యాయమూర్తుల వ్యాఖ్యలు ఉన్నాయని చెప్పారు. మరో వైపు ఆదివారం ఉదయం బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ మనన్ మిశ్రా జస్టిస్ జాస్తి చలమేశ్వర్‌ను ఆయన నివాసంలో కలుసుకున్నారు. బార్ కౌన్సిల్ బృందం మరో ముగ్గురు జడ్జీలు రంజన్ గగోయ్, మదన్ బీ లోకూర్, కురియన్ జోసెఫ్‌లతో పాటు భారత ప్రధాన న్యాయమూర్తితోనూ భేటీ అయి న్యాయవ్యవస్థలో నెలకొన్న సంక్షోభంపై చర్చించనున్నారు.

భారత సంతతి నటుడిపై బ్రూక్లిన్ ఫోటోగ్రాఫర్ ఆరోపణ

లాస్ ఏంజెలిస్ : భారత సంతతి నటుడు, కమెడియన్ అజీజ్ అన్సారీ చిక్కుల్లో పడ్డాడు. 23 ఏళ్ల యువతిపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. అన్సారీతో తనకు ఎదురైన భయంకరమైన అనుభవాన్ని బ్రూక్లిన్‌కు చెందిన ఫోటోగ్రాఫర్ గ్రేస్ (ఇది అసలు పేరు కాదు) మీడియాకు వెల్లడించింది. అతడితో జరిగిన చాటింగ్‌ను కూడా ఆమె బయటపెట్టింది. అన్సారీ తన పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని, తన జీవితంలో భయంకరమైన రాత్రి గడిపానని బేబ్.నెట్ వెబ్‌సైట్‌తో చెప్పింది. '2017 ఎమ్మీ అవార్డుల ప్రదానోత్సవంలో మొదటిసారి అతడితో పరిచయమైంది. తరువాత ఫోన్ నంబర్లు ఇచ్చిపుచ్చుకున్నాం. సెలబ్రిటీ కావడంతో ఒకసారి అతడితో డేట్‌కు వెళ్లాను. ఆ రాత్రి నాకు పీడకలను మిగిల్చింది. డిన్నర్ అయిన తరువాత ఫ్రాంక్లిన్ స్ట్రీట్‌లోని తన అపార్ట్‌మెంట్‌కు తీసుకువెళ్లాడు. అక్కడి వెళ్లిన తరువాత నా పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. బూతులు మాట్లాడుతూ అసహజ శృంగారానికి ఒత్తిడి తెచ్చాడు' అని వెల్లడించింది. గ్రేస్ చేసిన ఆరోపణలపై అన్సారీ ఇంకా స్పందించలేదు. 34 ఏళ్ల అజీజ్ అన్సారీ ఇటీవల గోల్డెన్ గ్లోబ్ అవార్డు దక్కించుకున్నాడు. టీవీ సిరీస్‌లో ఉత్తమ నటుడి అవార్డు గెలుచుకున్నాడు. నెట్‌ఫ్లిక్స్‌లో ప్రసారమయ్యే 'ద మాస్టర్ ఆఫ్ నన్' కామెడీ సిరీస్‌లో నటనగానూ అతడికి ఈ అవార్డు వచ్చింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·